ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**బుధవారము, నవంబరు 7, 2007**

**1వ శా. ప. III స. వాల్యూం -- IV నంబరు -- 2**

**శక సంవత్సరము - 1929, కార్తీకం - 16**

**WEDNESDAY, THE 7th NOVEMBER, 2007**

**1 L.C. III S. VOL-- IV No. - 2**

16 - Karthik, 1929 - S.E.

#


శాసన పరిషత్తు సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటి ఛైర్మన్ | : | శ్రీ మహమ్మద్ జానీ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి వరద రామారావు |
| | | శ్రీ బి.కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా.(శ్రీమతి)మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి. రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె.బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగేరామ్ |
| | | శ్రీమతి పి.సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి.వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి.సుశీల |

------

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు చర్చలు

అధికార నివేదిక

(మొదటి శాసన పరిషత్తు )

(మూడవ సమావేశము : రెండవ రోజు )

**బుధవారము, నవంబరు 7, 2007**

సభ ఉ. గం. **10.00** లకు ప్రారంభమైనది

( గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానములో వున్నారు )

&&&&&&&&&&

## విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**2.** ప్రత్యేక ప్రస్తావన

ఎస్‌సి., ఎస్‌టిలకు నోడల్ ఏజన్సీల ఏర్పాటు గురించి

**3.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

&&&&&&&&

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### కాంట్రాక్టు క్యారియర్ల స్వాధీనం

ప్రశ్న నెం.11(354)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, చెన్నాడి సుధాకర్ రావు, పల్లె రఘునాథ రెడ్డి – గౌరవనీయులైన రవాణాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) నియమావళికి విరుద్ధంగా కొన్ని కాంట్రాక్టు క్యారేజీలను స్టేజి క్యారేజీలుగా నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, పర్మిట్లతో చట్ట ప్రకారంగా నడుస్తున్న వాహనాల వివరాలతో పాటుగా, అట్టి వాహనాల వివరాలు ఏమిటి?

(ఇ) చట్ట వ్యతిరేకంగా నడుపుతున్నందుకు స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలు, వాటి నుండి వసూలు చేసిన జరిమానా, పన్ను మొత్తం ఎంత?

(ఈ) చట్ట వ్యతిరేక నిర్వహణలను నివారించడంలో ప్రభుత్వం విఫలం కావడానికి గల కారణాలు ఏమిటి?

**రవాణా శాఖ మంత్రి ( శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ):**

(అ) అవునండీ.

ప్రస్తుత 2007-08 సంవత్సరంలో (అక్టోబరు చివరి వరకు) చట్ట వ్యతిరేకంగా నడుపుతున్న కాంట్రాక్ట్ క్యారేజీ వాహనాలకు సంబంధించి 41,391 కేసులను బుక్ చేయడమయింది.

(ఆ) రాష్ట్రంలో కాంట్రాక్టు క్యారేజీ సంఖ్య ఈ విధంగా వుంది. 49,721 మాక్సీక్యాబ్స్, 2713 కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులు, 1,72,932 ట్యాక్సీ క్యాబ్‌లు, 4,08,054 ఆటో రిక్షాలు.

(ఇ) ప్రస్తుత 2007-08 సంవత్సరంలో (అక్టోబరు చివరి వరకు) చట్ట వ్యతిరేకంగా నడుపుతున్నందుకు 25,080 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. చట్ట వ్యతిరేకంగా నడుపుతున్నట్టుగా కనుగొన్న వాహనాల నుండి రూ.8.49 కోట్లను అపరాధ రుసుంగాను, రూ.12.70 కోట్లను పన్ను, జరిమానాలుగా వసూలు చేయడమయింది.

(ఈ) ఎం.వి. చట్టం ప్రకారం చట్ట వ్యతిరేకంగా నడుస్తున్న వాహనాలకు సంబంధించి నిరంతర తనిఖీని చేయడమవుతున్నది. 2007, అక్టోబరులో అట్టి వాహనాలకు సంబంధించి స్పెషల్ డ్రైవ్‌ను కూడా నిర్వహించడమయింది. చట్ట వ్యతిరేక నిర్వహణలను నివారించడంలో ప్రభుత్వం విఫలం కాలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, ఇప్పుడు అనాథరైజ్డ్‌గా నడుస్తున్నటువంటి వాహనాలను ఇవాళ డిపార్టుమెంట్ వారు రెయిడ్ చేసి పట్టుకోవడం జరిగింది, ఈ సందర్భంగా కమీషనర్ పూనం మాలకొండయ్యగారిని అభినందిస్తున్నాను. ఎందుచేతనంటే ఇది చాలా కాలంగా జరుగుతున్నటువంటిది. ప్రభుత్వానికి గానీ, ఆర్‌టిసి.,కి గానీ జరిగేటటువంటి నష్టాన్ని గుర్తించడం జరిగింది ఈ రోజు మీరందరూ కూడా. చాలా సంతోషం. దీని మీద, కమీషనర్ మీద కూడా ఈ బస్సు ఓనర్స్ వత్తిడి తీసుకువచ్చి, ఆవిడకు వార్నింగ్ ఇస్తున్నట్లుగా కూడా మీడియాలో రావడం జరుగుతుంది. అటువంటి వార్నింగ్ ఇచ్చిన వారి మీద తగినటువంటి చర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత ఆర్‌టిసికి ఎంతవరకు దీనివల్ల నష్టం వస్తుంది. మెయిన్ రూట్స్ మీద వీళ్లు మామూలుగానే నడిపించుకొని వెళుతున్నారు. ఆర్‌టిసి బస్సులు లాగానే వీళ్లు టిక్కెట్స్ కలెక్ట్ చేసుకొని వేళ్లే పరిస్థితి వస్తుంది. దీనిని అరికట్టడానికి, స్ట్రింజెంట్ యాక్షన్

తీసుకోడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు? తరువాత మెయిన్ రూట్స్ మీద అయితే వీళ్లు రెయిడ్స్ చేస్తున్నారు తప్ప మరలా రూట్ మార్చి పక్క రూట్స్ నుండి కూడా వస్తున్నటువంటి సంఘటనలు కూడా కనిపిస్తున్నాయి. అలా పక్క రూట్స్ నుండి రావడం వల్ల కొన్ని యాక్సిడెంట్స్ అవడం, దాని వల్ల ప్రాపర్టీస్ పాడవడం, ఎలక్ట్రిసిటీ వైర్లు తెగిపోవడం ఇలాంటివి కూడా జరుగుతున్నాయి. అందుచేత సైడ్ రూట్స్‌ను కూడా మీరు ఎగ్జామిన్ చేయవలసిన అవసరం వుంది. మొత్తం మీద ఆర్‌టిసికి ఎంత నష్టం జరుగుతుందనేది మీరు అంచనా వేస్తున్నారా అనేది తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. తరువాత ఇదే రూట్స్‌లో ఆర్‌టిసిని పార్లర్‌గా రన్ చేయడానికి మీరు ఎందుకు చర్యలు తీసుకోరు?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఇప్పుడు గుర్తించడమే కాదు, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ ఇల్లిసిట్ ఆపరేటర్స్ మీద నిరంతరం డ్రైవ్ స్టార్ట్ చేశాము. 2005, అక్టోబరులో సఫర్ ప్రోగ్రామ్ క్రింద దీనిని స్టార్ట్ చేసి కంటిన్యుయస్‌గా స్పెషల్ డ్రైవ్స్ 29.11.2005 నుండి 8.12.2005 వరకు ఆటో రిక్షాల మీద చేయడం జరిగింది. అలాగే రోడ్ యాక్సిడెంట్స్ మీద 14.11.2006 నుండి 24.12.2006 వరకూ డ్రైవ్ చేయడం జరిగింది. అలాగే స్పెషల్ డ్రైవ్ ఆన్ ఇల్లీగల్ ఆపరేషన్స్ మీద గౌరవ సభ్యులు దాడి వీరభద్రరావు గారు ఏదైతే చెప్పారో దాని మీద కూడా స్పెషల్ డ్రైవ్ కండక్ట్ చేసినప్పుడు వారు చెప్పారు. పత్రికలలో వచ్చాయి. లాబీ కమీషనర్‌ను బెదిరించారనేది పూర్తిగా అవాస్తవం. దానికైతే ఏవీ ఆధారాలు లేవు. డ్రైవ్ ఖచ్చితంగా చేశాము. ఆ పది రోజులూ డ్రిగ్ చేసి చూపించాము, దానికేమీ పూర్తిగా అవాస్తవం. తరువాత ఈ అనాథరైజ్‌డ్ ఆపరేషన్‌లను అరికట్టడానికి, చర్యలు తీసుకోడానికి ఎప్పుడూ లేని విధంగా ఆర్‌టిసికి మేము 49 అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్స్‌ను ఇచ్చాము, గత 25 సంవత్సరాలుగా ఆర్‌టిసికి ఒక డిమాండ్ వుంది ప్రభుత్వం దగ్గర. 49 ఆర్‌టిసి ఏయంవియస్‌లను మాకు రిక్రూట్ చేసి ఇస్తే, శాలరీస్ మేము పే చేసుకుంటాము, ఏవైతే ఇల్లిసిట్ ఆపరేషన్స్ కాంట్రాక్ట్ క్యారేజెస్ స్టేజ్ క్యారేజీల క్రింద మిస్‌యూజ్ అవుతూ బస్ స్టాండ్‌కి ఆపోజిట్‌గా పెట్టి పార్లల్‌గా నడుపుతున్నారు. వాటిని కంట్రోల్ చేయాలంటే మాకు సపరేట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ కావాలనేటటువంటి వాళ్ల డిమాండ్‌ను ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే కన్సిడర్ చేసి, జీవోను ఇస్యూ చేసింది. రిక్రూట్‌మెంట్ అండర్ ప్రాసెస్‌లో వుంది. కాబట్టి దీనివల్ల ఆర్‌టిసికి నష్టం వాటిల్లుతుందనేటటువంటిది ఏమీ లేదు. కాంట్రాక్ట్ క్యారేజెస్ అన్నీ కలిపి కూడా మన రాష్ట్రంలో 2,700 బస్సులు వున్నాయి. ఆర్‌టిసి దగ్గర, దగ్గరగా 19,700 బస్సులు నడుపుతున్నది. ప్రపంచములోనే మనది highest fleet in the world. గిన్నిస్ బుక్ ఆఫ్‌ది రికార్డ్స్‌లో ఎక్కిన highest fleet ఏమైనా వుందంటే మన ఆర్‌టిసి అని మన గౌరవసభ్యులకు తెలియజేస్తూ, ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఈ ఇల్లీగల్‌గా తిరిగే వారి మీద కంటిన్యూయస్‌గా నిరంతరం చర్యలు తీసుకుంటుంది కాకపోతే వున్నటువంటి స్టాఫ్ పాట్రన్‌తో. వున్నటువంటి పరిస్థితికి నిరంతరం ఈ డ్రైవ్స్ మీద పెట్టాలంటే స్టాఫ్ రెగ్యులర్ డ్యూటీస్‌కి ఎఫెక్ట్ అయ్యేటటువంటి పరిస్థితి వుంది. దానిని దృష్టిలో పెట్టుకొని, వున్న స్టాఫ్‌ను దృష్టిలో పెట్టుకొని ఒకప్పుడు 1ః 11,000 వెహికల్స్ వుండేవి. ఒక ఎంఏవి ః 11,000 వెహికల్స్ వుండేవి. ఈ రోజున ఒక ఎంఏవి ః 22,000 వెహికల్స్ రేషియో పెరిగిపోయింది అధ్యక్షా. ఈ వెహికల్స్ ట్రాఫిక్ పెరిగిపోయిన దృష్ట్యా, ఇప్పుడు జరుగుతున్నటువంటి ఇల్లిసిటీ ఆపరేషన్స్ జరుగుతున్న దృష్ట్యా వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎప్పుడూ విజిలెంట్‌గానే వుంది. ప్రభుత్వం చర్యలు తీసుకుంటూనే వుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : నోటిఫై చేశారు, ఎంట్రన్స్ కూడా అయిపోయాయి. ఆ రిజల్ట్స్‌ని ఎనౌన్స్ చేసి అపాయింట్‌మెంట్ చేయవలసిన అవసరం వుంది. దానిని కూడా పర్స్యూ చేసి ఎంత త్వరలో మీరు దానిని ఆ వేకెన్సీలను ఫిలప్ చేయగలరు? తరువాత ఈ సర్వీసెస్‌లలో కూడా స్లీపర్ కోచెస్ బాగా ఎట్రాక్ట్ అవుతున్నాయి.

ప్రయివేటు సర్వీసెస్ మీద ప్రజలు ఎట్రాక్ట్ అవడం వల్లే వాటి తాలూకా పరిస్థితి మెరుగ్గా వుంది. కాబట్టి దానిని ఎదుర్కోవడం కోసం ఆర్‌టిసిలో కూడా కొంచెం బెటర్‌గా, కంఫర్ట్‌బుల్‌గా బస్‌స్ వేయడానికి ప్రయత్నం చేస్తారా? స్లీపర్ కోచెస్ ఎక్కువగా పెట్టి, ఏ.సి. స్లీపర్ కోచెస్‌ను బాగా పెంచి మీరు కూడా కాంపిటీటివ్‌గా ఆర్‌టిసిని రన్ చేయవలసిన అవసరం వుంది. వున్నట్లయితే దాని తాలూకా నెస్సిసిటీ తగ్గుతుంది ప్రయివేటు ఆపరేటర్స్ తాలూకా. లేనట్లయితే మనం చెప్పినా,చెప్పకపోయినా ప్రజలు అటే వెళ్లే పరిస్థితి వస్తుంది. దానిని అరికట్టడం కోసం ఆర్‌టిసిని మెరుగు పరుస్తారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఇప్పుడు మనం డిపార్టుమెంట్ నుండి కార్పోరేషన్‌కి వెళ్లిపోతున్నాము. మరలా క్వొశ్చన్ డైవర్ట్ అయింది. డిపార్టుమెంట్ నుండి కార్పోరేషన్‌కి వెళుతుంది. ఇప్పుడు ఏదైతే గౌరవసభ్యులు అడిగారో ఇప్పుడు రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌లో వుంది. వుమెన్ రిజర్వేషన్‌కి సంబంధించి కోర్టులో వున్న ఇస్యూ ఈ మధ్యనే సెటిల్ అయింది. రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ టేకప్ చేసింది. రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ త్వరలోనే జరుగుతుంది. అది కూడా కాకుండా ప్రభుత్వం ఈ మధ్యనే డిపార్టుమెంట్‌కు దగ్గర,దగ్గరగా 367 పోస్టులు అదనంగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే శాంక్షన్ చేసింది. జీవో నెంబరు 41, తేది. 23.2.2007న 367 అదనపు పోస్టులు కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏదీ ఇప్పుడు జరుగుతున్న రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ కాకుండా ఆర్‌టిసికి 49 మంది ఏయంవియస్‌లను ఇచ్చింది కాకుండా, అదనంగా 367 మందికి ఈ ప్రభుత్వం అడిషనల్ పోస్టులు శాంక్షన్ చేయడం జరిగింది. అది కూడా రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ జరుగుతుంది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు రాష్ట్రంలో 2,713 కాంట్రాక్ట్ క్యారేజీలు వున్నాయని చెప్పారు. వీటిలో 1600లకు పైగా ప్రయివేటు బస్సులు ప్రభుత్వం నుండి కాంట్రాక్ట్ క్యారేజీకి పర్మిట్‌లు తీసుకొని స్టేజ్ క్యారేజీలుగా తిరుగుతున్న మాట వాస్తవం కాదా? దీనిని నివారించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుంది? రెండవది అధ్యక్షా. చాలా సంతోషం, బాగా చెప్పారు మంత్రిగారు. గత 2007-08వ సంవత్సరంలో 25,080 వెహికల్స్‌ని ఇల్లీగల్‌గా రవాణా చేస్తూ వుంటే పట్టుకున్నాము, 8.49 కోట్ల రూపాయలు ప్రత్యక్షంగానూ, 12.70 కోట్ల రూపాయలు పరోక్షంగానూ దాదాపు 20 కోట్ల రూపాయలు వసూలు చేశామని అన్నారు.
ఉ.10.10

2005-06 సంవత్సరంలో గవర్నమెంట్ ఏమి చేస్తుంది? 2005-06లో ఇల్లీగల్ ట్రాన్స్‌పోర్ట్‌ని ఎందుకు ఆపలేకపోయింది? ఈ కమీషన్ వచ్చిన తరువాత ఇది బిగిన్ అయ్యిందా? అంతకుముందు, ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించలేకపోయిందా? కొంత మంది బస్సు యజమానులు ఒకే నెంబరుతో రెండు, మూడు వాహనాలను నడుపుతున్న మాట వాస్తవమా కదా? ఇటువంటివి ఎన్ని గుర్తించారు? కొన్ని చోట్ల నలభై సీట్లు ఉంటే ముప్పై సీట్లకే ట్యాక్సులు కడుతున్నారు, మిగతా వాటికి ఎగ్గొడుతున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి న లభై కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్న మాట వాస్తవమా కాదా?

అధ్యక్షా, రోడ్డు ప్రమాదాలు చాలా జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిరోజూ ముప్పై మంది చనిపోతున్నారు. ట్రాఫిక్ జామ్స్ ఎక్కువగా అవుతున్నాయి. 550 మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్

పోస్టులున్నాయని మంత్రి గారు చెబుతున్నారు. అందులో 256 పోస్టులు ఖాళీ ఉన్న మాట వాస్తవమా కాదా? ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుంది?

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, పల్లె రఘునాథరెడ్డి గారికి ఇప్పుడే ప్రజా సౌకర్యాలు గుర్తుకొచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2006-07 సంవత్సరంలో మిస్ యూజ్ అఫ్ కాంట్రాక్ట్ క్యారెజ్ అఫ్ బసెస్ 519 కేసులు 2006-07 అక్టోబర్‌కి బుక్ చేసాము. అథర్ వెహికిల్స్ పై16,214 కేసులు బుక్ చెయ్యడం జరిగింది. మొత్తం 16,733 కేసులు బుక్ చేసాము. కాంపౌండింగ్ ఫీజ్ 4.67 కోట్ల రూపాయలు, టాక్స్ పెనాల్టి 6.72 కోట్ల రూపాయలు కలెక్ట్ చెయ్యడం జరిగింది. అలాగే 2007-08కి స్పెషల్ డ్రైవ్ వల్ల 21 కోట్ల రూపాయలు వచ్చింది.

అధ్యక్షా, వాళ్ల ప్రభుత్వం అధికారంలో ఉండగా ఇటువంటి డ్రైవ్ ఒక్కసారి కూడా చెయ్యలేదు. 2000 సంవత్సరంలో అసెంబ్లీలో పెద్ద ఎత్తున గొడవ జరిగితే నామ్ కే వాస్తే అప్పుడు మూడు మాసాలు డ్రైవ్ పెట్టారు. అప్పుడు ఎన్ని కేసులు పెట్టారంటే, 19.7.2000 నుండి 26.9.2000 వరకూ ....

(అంతరాయం)

MR.CHAIRMAN: Please take your seats. Side commentary is leading to unnecessary discussion. If the figures are wrong, you contradict. Why running commentary? Please sit down.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతే దీనికి లెక్కలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో మూడు మాసాలకు సంబంధించిన డ్రైవ్‌కి లెక్కలు ఉన్నాయా అని వెతకమంటే మా వాళ్ల దగ్గర లెక్కలు కనబడలేవు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ మాసంలో, ఏ జిల్లాలో ఎన్ని కేసులు బుక్ చేసామనే వివరాలు ఖచ్చితంగా ఇస్తాము. గత ప్రభుత్వంలో ఇవి కనబడలేవు. అప్పుడు మూడు మాసాలు డ్రైవ్ చేస్తే, 17,676 కేసులు బుక్ చేశారు. మూడు నెలలో 95 శాతం ఆటో రిక్షాలే. నేను తప్పుపట్టడం లేదు. ప్రతిపక్ష పార్టీని ప్రజా సౌకర్యాల కోసం, ప్రజా సంక్షేమం కోసం అడగమనండి. వాళ్లు, ఏమి చెయ్యకుండా ఈరోజు ఈ ప్రభుత్వం చేస్తుంటే, నువ్వు ఎందుకు చేస్తున్నావని మాట్లాడుతుంటే బాధ కలుగుతుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మీరు చెయ్యలేదు. మీరు గాలికి వదిలేశారు.

(అంతరాయం)

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, రాజశేఖర రెడ్డి గారు వచ్చిన తరువాత 2004 నుండి ఒక ప్రభుత్వ వ్యవస్థ అనేది వచ్చింది. అంతకు ముందు ఏ వ్యవస్థ ఆ ప్రభుత్వంలో లేదు. అది వాస్తవం. ఎన్ని ఉద్యోగాలు పెండింగ్ ఉన్నాయని అడిగారు. MVIs శాంక్షన్డ్ పోస్టులు 257 ఉంటే, పూర్తిగా 257 మంది ఉన్నారు. AMVIs 357 కు గాను 289 ఉన్నారు, 68 వేకెన్సీలు ఖాళీగా ఉన్నాయి. రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌లో ఉంది. రిక్రూట్‌మెంట్‌కి ప్రభుత్వం జీవో ఇచ్చింది.

(శ్రీ పల్లి రఘునాథరెడ్డిచే అంతరాయం)

MR. CHAIRMAN: Please sit down Raghunatha Reddy Garu. Your colleague is on his legs.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ, మా ప్రభుత్వంలో లెక్కలున్నాయి, పాత ప్రభుత్వంలో లెక్కలే కనబడడం లేదని అన్నారు. దానికి నా అభిప్రాయం ఏమిటంటే, Government is a continuous institution. మీ ప్రభుత్వం, మా ప్రభుత్వం అనేది కాదు. పాత ప్రభుత్వంలో లెక్కలే కనబడలేదంటే it is the failure of your Government that you cannot get information from your own officers. అందులో లెక్కలే లేవంటే, మీ ప్రభుత్వంలో లెక్కలు మీకు చూపించడం లేదన్న మాట. గవర్నమెంట్ అనేది continuous institution. గవర్నమెంట్ ఫెయిల్ అయ్యిందని చెప్పండి. దానికి మేము సమాధానం చెబుతాము. అంతేకాని, లెక్కలు లేవంటే అది మీ అసమర్థత చూపిస్తుంది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, లెక్కలే లేకుండా, ఫిగర్స్ లేకుండా ప్రభుత్వాన్ని నడిపిన సమర్థులు వారు. అసలు ఏమి లేకుండా వీరభద్రరావు గారు చెప్పినట్లు, అసలు లెక్కలు లేకుండా నడిపినటువంటి వారు సమర్థులైనట్లు చెబుతున్నారు. నేను చాలా క్యాటగారికల్‌గా అడిగాను. మూడు మాసాల డ్రైవ్‌లో 17,676 కేసులు బుక్ చేసామని చెబుతున్నారో, ఇందులో ఆటో రిక్షాల మీద ఎన్ని, మాక్సీ క్యాబ్ మీద ఎన్ని అని ప్రింటవుట్ ఫిగర్స్ ఇవ్వమన్నాము.

ఉ10-20

అధికారులతో సమావేశం జరిపి కేసుల వివరాలు ఇవ్వమని చెప్పగా అధికారులు ఏమి సమధానం చెప్పారంటే అప్పటి ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు వేగ్‌గా చూపించాము తప్ప దానికి సంబంధించిన లెక్కలు లేవని సమాధానం చెప్పారు. అంత గొప్పగా ప్రభుత్వాన్ని నడిపి ఇప్పుడు మమ్మల్ని లెక్కలు చెప్పమని వారు అడుగుతున్నారు.

## దోభీ ఘాట్ల నిర్మాణం

ప్రశ్న నెం.12(183)

శ్రీ బి.చెంగలరాయుడు - గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల సంస్థ దోభీ ఘాట్స్‌ను ఏర్పాటుచేస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, రాష్ట్రంలో ఎన్ని ప్రతిపాదనలు పెండింగులో ఉన్నాయి;

ఇ) సత్వరమే దోభీ ఘాట్స్‌ల నిర్మాణంకోసం ఏదైనా కార్యాచరణ ప్రణాళిక ఉన్నదా;

ఈ) అయితే వాటి వివరాలేమిటి?

**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ ఎం .ముఖేష్ గౌడ్):**

అ) హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రజకుల సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ దోభీ ఘాట్స్‌ను నిర్మిస్తుంది.

ఆ) రాష్ట్రంలో దోభీ ఘాట్స్ నిర్మాణంకోసం 332 ప్రతిపాదనలు పెండింగులో ఉన్నాయి.

ఇ) అవునండీ.

ఈ) దోభీ ఘాట్స్ నిర్మాణంకోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.50.00 లక్షలను విడుదల చేస్తుంది. జిల్లాలనుండి దోభీ ఘాట్స్ ఏర్పాటుచేసే ప్రతిపాదన మంజూరును సీనియారిటీ మరియు నిధుల లభ్యతను పరిశీలించడం జరుగుతుంది. సమాఖ్య మేనేజింగ్ కమిటీ సమావేశంలో ఈ మంజూరు విధానాన్ని నిర్ణయించడం జరుగుతుంది.

శ్రీ బి.చెంగల రాయుడుః అధ్యక్షా, నేను గ్రామీణ ప్రాంతానికి చెందిన వ్యక్తిని. గ్రామీణ వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అగత్యం ఉన్నది. రాష్ట్రంలో దోభీ ఘాట్ల నిర్మాణంకోసం 332 ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రిగారు సమాధానం చెప్పారు. వాటిని పూర్తి చేసేందుకు 5 కోట్ల రూపాయల అవసరముందని చెప్పారు. సంవత్సరానికి యాభై లక్షల రూపాయలు ఇస్తున్నామని చెప్పారు. పదిహేను సంవత్సరాలక్రితం నిర్మించిన వాటి నిర్వహణకు, మరమ్మత్తులకు జిల్లాకు రెండు లక్షల రూపాయల చొప్పున మాత్రమే ఇస్తున్నారు. ఆ మొత్తం ఏ మాత్రం సరిపోదు. వాటి నిర్వహణకు సంవత్సరానికి పది కోట్ల రూపాయలు కేటాయించమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. God makes man, but Dobhi makes gentleman. మనం శుభ్రంగా బట్టలు వేసుకొని వస్తాం. నేను బట్టలమీద టీ ఒలకబోసుకొని సభకు వద్దామనుకున్నాను. మీరేమైనా అంటారేమోననుకొని అలా చేయలేదు. మనం శుభ్రమైన బట్టలు వేసుకొని వస్తాం. ఆ బట్టలు శుభ్రం చేసేది రజకులే కావున వారిని మనం జాగ్రత్తంగా చూసుకోవాలి. కావున వారి సంక్షేమం అధిక మొత్తంలో నిధులు కేటాయించి, వారి సమస్యలు పరిష్కారం చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య(వరంగల్, ఖమ్మం, నల్గొండ)ః అధ్యక్షా.............

శ్రీ ఎం .ముఖేష్ గౌడ్ః అధ్యక్షా, ఈ 332 దోభీ ఘాట్లకోసం మూడు కోట్ల డెబ్బై ఐదులక్షల రూపాయల అవసరముంది. దానికోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి, అవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. గౌరవసభ్యులు చెంగల్ రాయుడుగారు చెప్పినట్లు తప్పకుండా నిధులు ఎక్కువ మంజూరు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం.

శ్రీ చుక్కా రామయ్యః అధ్యక్షా, ఈ కులవృత్తి ప్రతి గ్రామంలో ఉంటున్న విషయం ప్రభుత్వానికి తెలుసు కావున ఈ విషయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను. దోభీ ఘాట్లకు ఇస్తున్న విద్యుత్ పరిశ్రమల కేటగిరీకింద ఇస్తున్నారా, లేక వ్యవసాయ కేటగిరీకింద ఇస్తున్నారా అనేది కూడా తెలియజేయాలి. అలాగే వారికున్న ప్రధాన సమస్య నీటి సమస్య మరొకటి భూమి సమస్య. ఈ వృత్తిలో ఉన్నవారికి ఉన్న ప్రధానమైన సమస్యలను నివారించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం .ముఖేష్ గౌడ్ః అధ్యక్షా, దోభీ ఘాట్లకు నీటివసతి కోసం బోరుబావులు తవ్వించడం జరుగుతున్నది. ఇందుకోసం సంవత్సరానికి యాభై లక్షల రూపాయలు నిధులు కేటాయించడం జరుగుతుంది కానీ ఈ నిధులు సరిపోవడంలేదు. ప్రభుత్వానికి నిధులు పెంచాలని ప్రతిపాదనలు రావడంతో పరిశీలనలో ఉన్నాయి. కావున నిధులు ఎక్కువగా పెంచేందుకు, వారి న్యాయమైన కోర్కెలు తీర్చే ప్రయత్నం చేస్తున్నాం .

శ్రీ చుక్కా రామయ్య: ప్రతి గ్రామంలోని రజకులు వారి కులవృత్తికి అవసరమైన సౌకర్యాలు లేక చాలా అవస్థలు పడుతున్నారు. కావున ఆ సమస్యలు తీర్చడానికి ఇప్పుడైనా గానీ, తరువాత అయినా కానీ ప్రభుత్వం ఒక విధానం తీసుకొని పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ చెరుపల్లి సీతారాములు: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులను ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఇప్పటివరకు దోభీ ఘాట్లు ఎన్ని నిర్మాణం చేశారు. వాటిలో ప్రస్తుతం ఎన్ని పనిచేస్తున్నాయి. నాకున్న సమాచారం ప్రకారం దాదాపు అన్ని పనిచేయడం లేదని తెలిసింది. దోభీ ఘాట్లకు నీరులేక రజకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున నిరుపయోగంగా ఉన్న దోభీ ఘాట్లను ఉపయోగంలోకి తీసుకరావడానికి ఏమి జాగ్రత్తలు తీసుకుంటున్నారు? మరమ్మతులు అవసరమైనపుడు చేయించి ఉపయోగంలోకి తీసుకరావాలని కోరుతున్నాను. ఇంకొక విషయం దోభీ ఘాట్ల నిర్మాణంకోసం పది శాతం లబ్ధిదారుల కాంట్రిబ్యూషన్‌తో లక్ష రూపాయలు మాత్రమే కేటాయిస్తున్నారు. ఈ మొత్తం ఏ మూలకూ సరిపోదు. కావున ఈ మొత్తాన్ని సుమారు నాలుగైదు లక్షల రూపాయలకు పెంచితేగానీ ప్రయోజనం ఉండదు కావున అటువంటి ఆలోచన ఏమైనా ఉన్నదా? ఈ సమస్య పరిష్కారం కాకపోతే వారికి సరైన న్యాయం జరగదు కావున పరిశీలించమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం .ముఖేష్ గౌడ్: అధ్యక్షా, దోభీ ఘాట్ల నిర్మాణంకోసం మున్సిపాలిటీ ప్రాంతాల్లో లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు కేటాయించడం జరుగుతుంది. పది శాతం మొత్తం దోభీ సంఘాల నుంచి చెల్లించినచో మిగతా మొత్తం స్థానిక గ్రామ పంచాయితీ గానీ, మున్సిపాలిటీ నుంచి కేటాయించే నిర్మించే పథకం ఉన్నది. అంతే తప్ప దోభీ ఘాట్ల నిర్మాణంకోసం నిధులు ఎక్కువ చేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదు. నిధులు ఎక్కువ అవసరమైన పక్షంలో స్థానిక సంస్థల నుంచి తీసుకొని దోభీ ఘాట్లు నిర్మించే కార్యక్రమం చేస్తున్నాం.

శ్రీ చెరుపల్లి సీతారాములు: అధ్యక్షా, ప్రభుత్వం చెబుతున్న లెక్కలు చాలా అన్యాయంగా ఉన్నాయి.

## మునిసిపల్ ఉపాధ్యాయుల సర్వీసు నియమావళి

ప్రశ్న నెం.. 13(340)

సర్వశ్రీ కచ్చా జార్జి విక్టర్(తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి), దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు), విటపు బాలసుబ్రమణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు), యం .వి.ఎస్.శర్మ(శ్రీకాకుళం, విజయ నగరం, విశాపట్నం)– గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) మునిసిపలు ఉపాధ్యాయుల నియామకానికి ఏవేని సర్వీసు నిబంధనలు ఉన్నాయా;

ఆ) అయితే అట్టి ని బంధనల ప్రతిని సభా సమక్షంలో ఉంచండి;

ఇ) మునిసిపలు, మునిసపలు కార్పోరేషన్ ఉపాధ్యాయులకోసం వేర్వేరు సర్వీసు నిబంధనలను ఏర్పాటుచేసే ఏదేని ప్రతిపాదన ఉందా;

ఈ) ఉపాధ్యాయ పదవులను భర్తీ చేయకపోవడానికి గల కారణాలేమిటి;

ఉ) అనేక మునిసిపాలిటీలు, కార్పోరేషన్‌లు ఉపాధ్యాయులకోసం వేర్వేరు పి.ఎఫ్ ఖాతాలను నిర్వహించని విషయం వాస్తవమేనా; అయితే, అందుకు గల కారణాలేమిటి?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

అ) అవునండి

ఆ) నిబంధనల ప్రతిని సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) అవునండి.

ఈ) అన్ని మునిసిపాలిటీలలో ఉపాధ్యాయ పదవులను భర్తీ చేసే ప్రతిపాదనలు ప్రక్రియ ఖరారులో వున్నాయి

ఉ) లేదండి.

శ్రీ దాచూరి రామిరెడ్డి: మున్సిపల్ పాఠశాలల్లో అధ్యాపకుల నియామకాలకోసం రూల్స్ ఉన్నాయి. కానీ ఇంత స్పష్టంగా మున్సిపాలిటీలలో రిక్రూట్‌మెంట్ రూల్స్ ఉండి కూడా దాదాపు ఎనిమిది సంవత్సరాలనుంచి ఒక్క ఖాళీ కూడా భర్తీ చేయకపోవడానికి కారణమేమిటి? అర్బన్ ప్రాంతాల్లో ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాల పోటీ ఎక్కువ ఉన్న చోట మున్సిపల్ పాఠశాలల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయకపోవడంతో మునిసిపల్ పాఠశాలల్లో బోధన దెబ్బ తింటుంది. ఆ ఖాళీలను భర్తీ చేయడానికి నిర్దుష్టంగా ఫలానా సమయంలోపు నోటిఫికేషన్ చేస్తామని, భర్తీ చేస్తామని చెప్పలేదు. అలాగే 'ఇ' ప్రశ్నకు సమాధానం సరైనది కాదు. మునిసిపల్ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు 1953 నుంచి ఈరోజువరకు కూడా సర్వీస్ రూల్స్ లేవు. కొన్ని సంవత్సరాలు అడ్‌హాక్ రూల్స్, కొన్ని సంవత్సరాలు ప్రభుత్వ సర్వీస్ రూల్స్ పాటించారు కానీ ఇప్పటికీ పూర్తి సర్వీసు రూల్స్ లేవు. ఇప్పటికీ కూడా టీచర్ల ప్రమోషన్ గురించి సర్వీసు రూల్స్ లేవు. ఈ విషయంలో నేను మునిసిపల్ పరిపాలన శాఖ కమీషనర్‌కు కూడా చెప్పడం జరిగింది. కావున సర్వీసు రూల్స్ డ్రాఫ్ట్ ఎప్పటిలోగా తయారుచేస్తారని అడుగుతున్నాను. సర్వీసు రూల్స్ లేనందున టీచర్లకు ప్రమోషన్లు ఆగిపోయాయి. ఈ విషయంలో పాఠశాల విద్యా శాఖ సంచాలకులకు పంపితే వారు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరక్టర్‌కు పంపమని చెబుతున్నారు. అలాగే 'ఈ' ప్రశ్నకు చెప్పిన సమాధానం తప్పు. మున్సిపల్ స్కూళ్లలో పనిచేస్తున్న టీచర్లకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం లేదు. రిటైరైన టీచర్లకు ప్రావిడెంట్ ఫండ్ చెల్లించడంలేదు. కొందరు రిటైరైన టీచర్లు పి.ఎఫ్ అందకుండానే చనిపోయినవారున్నారు. ఈ విషయంలో అవసరమైతే సభా సంఘం వేయండి. లేదా మీరు ఎంక్వయిరీ వేయండి. ప్రస్తుతానికి మీ వద్ద సమాధానం అందుబాటులో లేకపోతే సమగ్రంగా సమాచారం తెప్పించుకొని చేయండి.

ఉ.10.30

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, మున్సిపల్ టీచర్ల పోస్టులు ఖాళీలు ఉన్న మాట వాస్తవమే. రిక్రూట్‌మెంట్ చేసుకోడానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి. లా ఉంది. వీటి అన్నిటిని దృష్టిలో ఉంచుకొని

రిక్రూట్ చేసుకోడానికి పర్మిషన్ యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. వారు కొంత ఇన్‌ఫర్‌మేషన్ అడిగారు. ఆ ఇన్ఫర్‌మేషన్ కూడా మేము వారికి ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించి ప్రభుత్వ జి.ఒ.ఎమ్.ఎస్. నెం.470, dt.14.11.1994 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపాలిటీలలో నేరుగా ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించి నియమ నిబంధనలు జారీ చేసింది. అందుచేత ఈ రూల్స్ కూడ జారీ చేయడం జరిగింది. ప్రభుత్వం నుండి అనుమతి రాగానే మిగతా పోస్టుల్లో రిక్రూట్‌మెంట్ చేయటం జరుగుతుంది. డి.ఎస్.సి. గురించి మరియు పి.ఎఫ్. విషయాల గురించి గౌరవ సభ్యులు అడిగారు. చాలా మున్సిపాల్టీల్లో పి.ఎఫ్. అకౌంట్స్ ఓపెన్ చేయడం జరిగింది. ఇంకా కొన్ని మున్సిపాల్టీల్లో అకౌంట్స్ ఓపెన్ చేయవలసిన అవసరం ఉంది. ఆ మున్సిపాల్టీల్లో పి.ఎఫ్. ఖాతా తెరిచే విషయంలో కూడా తప్పకుండా చర్యలు తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, సర్వీసు రూల్స్ గురించి మంత్రి గారు సమాధానంలో చెప్పలేదు. మంత్రి గారు చెప్పిన దాంట్లో పర్మిషన్ కి సంబంధించి ఎక్కడా ఎటువంటి ప్రస్తావన లేదు. అందులోను హైస్కూల్ హెడ్ మాస్టర్స్ పోస్టులు ఖాళీ అయ్యాయి, B.Ed. పోస్టులు కూడా ఖాళీలు చాలా ఉన్నాయి. మొత్తం మున్సిపల్ స్కూల్స్ లో గందరగోళం ఏర్పడి దాదాపు మూతపడే పరిస్థితి కి వచ్చాయి. కొన్ని పాఠశాలలను విద్యా వాలంటీర్లతో నడిపిస్తున్నారు. దయ ఉంచి మీరు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోండి. రెండవ విషయం పట్టణాల్లో జనాభా పెరిగిన తరువాత మురికి వాడలు, నగర, పట్టణ శివార్లు ఎక్కువ పెరిగిన తరువాత ముఖ్య ప్రదేశాల్లో, పట్టణ శివార్లలో స్కూళ్లు పెట్టక పోవడం వల్ల అక్కడేమో స్కూళ్లు లేవు, స్కూళ్లు ఉన్న చోట పిల్లలు లేరు. దీన్ని కొంచెం రేషనలైజ్ చేసి దయ ఉంచి స్కూళ్లను పట్టణ ముఖ్య ప్రాంతాల నుంచి శివార్లలోని కాలనీస్‌లోకి స్కూళ్లు వచ్చేట్టుగా చూడండి. అప్పుడు ఎక్కువ మంది స్కూలుకు వస్తారు.

ప్రావిడెంట్ ఫండ్ కు సంబంధించినంత వరకు మంత్రి శ్రీ ఆరం రామనారాయణ రెడ్డి గారు కూడా ఇక్కడ ఉన్నారు. వారు నెల్లూరు లో కొంతమేరకు సమస్యను పరిష్కరించారు. ఎక్కడ కూడా పి.ఎఫ్.కి అకౌంట్స్ లేక, ఒక వేళ ఉన్నా ఇప్పటికి ఒక అకౌంట్ మాత్రమే ఓపెన్ చేశారు. అంతకు పూర్వం ఉన్న మొత్తం డబ్బులు మున్సిపాలిటీల్లో డ్రైనేజీకి, ఇతర ఖర్చులకు వాడేసారు. రిటైర్ అయిన వారికి పేమెంట్ చేయాలంటే ఇప్పుడు పే చేస్తున్న వాళ్ల అకౌంట్స్ లో నుండి పే చేయవలసి వస్తూ ఉంది. వాళ్లు దానికి అభ్యంతరం చెబుతూ ఉన్నారు. దానివల్ల పి.ఎఫ్. కి సంబంధించినంత వరకు ప్రభుత్వం ఒక స్పష్టమైన ఏర్పాటు చేయక పోవడం వల్ల, చనిపోయిన తరువాత కూడా వారి సంబంధీకులకు రావడం లేదు. మొన్న నెల్లూరు లో పెద్ద వ్యవహారం దీని మీద నడిచింది కాబట్టి దయ ఉంచి దీన్ని పరిశీలించ వలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, సర్వీస్ రూల్స్ తయారు చేస్తున్నాము. తొందరలోనే అవి తయారు అవుతాయి. ఆ రూల్స్ తయారు చేసిన వెంటనే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ప్రమోషన్స్ ఇస్తాము. ఈ కార్యక్రమం అతి త్వరలోనే ఏర్పాటు చేస్తాము. తరువాత టీచర్స్ కి సంబంధించిన డబ్బులు డ్రైనేజీ మొదలైన కార్యక్రమాలకు ఖర్చు పెడుతున్నారన్న మాట వాస్తవం కాదు. టీచర్స్ కి రావలసినటువంటి జీతాలు టీచర్స్‌కి ఇస్తాము. వారికి సంబంధించిన డబ్బును వారి కోసమే ఖర్చు పెడతాము. అట్లాగే పి.ఎఫ్. అకౌంట్స్ డబ్బులు కూడా వారికే ఉంచుతున్నాము తప్ప వేరే కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోను ఖర్చు పెట్టటం జరుగదు. టీచర్సు రిటైరైన తరువాత, లేకపోతే వారి పి.ఎఫ్. అకౌంట్స్ మొత్తాలను వేరే విధంగా ఖర్చు పెట్టే ఆలోచన లేదని నేను

తమ ద్వారా మనవి చేస్తున్నాను.  అలా ఏమన్నా జరిగి ఉంటే స్పష్టంగా ప్రభుత్వం దృష్టికి తెస్తే తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి.మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్) :  మంచి మున్సిపాల్టీ ఒక్కటి చెప్పండి,  ఒక్క మంచి మున్సిపాల్టీ పేరు చెపితే మేము మాట వాపసు చేసుకుంటాము.  జనరల్ ఫండ్ లో నుంచి అన్నీ తినేస్తున్నారు.  పి.ఎఫ్. కి ప్రత్యేకంగా లేదు.  అన్ని మున్సిపాల్టీలు ఒక్కటిగానే ఉన్నాయి.  మినిష్టర్ గారు ఏమి చెపుతున్నారు, సర్వీస్ రూల్స్ తయారు చేస్తామని అంటున్నారు.  ఈ సర్వీస్ రూల్స్ ఎట్లా తయారు చేస్తారు ?  మాకు తెలియకుండా తయారు అవుతాయా?  అసలు సర్వీస్ రూల్స్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు లో తయారు అయితే గదా మున్సిపాల్టీల్లో తయారు అయ్యేది.  ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో ఏవైతే  సర్వీస్ రూల్స్ ఉంటాయో దాదాపు అవే సర్వీసు రూల్సు మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌లో కూడా ఉంటాయి.  ఇది ఏళ్ల తరబడి నడుస్తుంది.  సర్వీస్ రూల్సు లేకపోవడం వల్ల రిక్రూట్‌మెంట్ జరగడం లేదు, ప్రమోషన్సు ఇవ్వడం లేదు.  అన్నిటికీ కారణం సర్వీసు రూల్సే.  ప్రావిడెంట్ ఫండ్ లెక్కలు సరిగా లేవు.  ప్రావిడెంట్ ఫండ్ కరెక్ట్‌గా ఇస్తున్నాము అంటున్నారు కదా.  ప్రతి నెలా ఉపాధ్యాయులకు స్లిప్స్  ఇస్తున్నారా చెప్పమనండి.  అది చెబితే కరెక్ట్‌గా మెయింటెయిన్ అయినట్టుగా తెలుస్తుంది.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి(కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, పిఎఫ్‌కి సంబంధించి  అకౌంట్సు జనరల్ ఫండ్‌కి పోవడం వల్ల చాలా ఫ్రాడ్ జరుగుతుంది.   ఇతర డిపార్ట్‌మెంటులకు , ఇతర పనులకు ఆ మొత్తం ఉపయోగించారనే మాట వాస్తవం.   కడప  మున్సిపల్ కార్పోరేషన్‌లో కూడా పిఎఫ్ నిధులు డైవర్ట్ అయి ఉన్నాయి.   వివరాలు కావాలంటే  తెప్పించుకోవచ్చు.   సరైన రిక్రూట్‌మెంట్ చేయకపోవడం వల్ల పంచాయితీరాజ్ టీచర్సు అందరూ కూడా బదిలీల ద్వారా మున్సిపాలిటీలకు వస్తున్న విషయం న్యాయమేనా, సరైందేనా?  మునిసిపాలిటీల్లో ఇప్పటికీ ఖాళీలు భర్తీ చేయనందున  పంచాయితీరాజ్‌లో పని చేస్తున్న టీచర్లను బదిలీల మీద మున్సిపాలిటీలకి వేస్తున్నారు.   అది ఇప్పటికీ చేస్తున్నారు. ఇంతటితో ముగిస్తారా?  లేదా?

శ్రీ కోనేరు రంగారావు:  పిఎఫ్ అకౌంట్సు మీద గౌరవ సభ్యులు చెబుతున్నది అంత నిర్మాణాత్మకంగా లేదు.   కడప మున్సిపాల్టీల్లో చేస్తున్నారు అని చెప్పారు.  తప్పకుండా సమాచారం తెప్పించుకొని దాని పైన తగు చర్య తీసుకొంటాము.  చాలా మున్సిపాల్టీల్లో చేసారని  సుబ్బారెడ్డిగారు చెప్పారు.  వారు వివరంగా చెపితే తగు చర్యలు తీసుకొంటాము.  పిఎఫ్ అకౌంట్స్ నుంచి  నిధులు మళ్లించి మునిసిపాలిటీలలో ఏమి చేస్తున్నారనే విషయం మీరు చెప్పినట్లయితే ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకొంటుంది.  పిఎఫ్ అకౌంట్స్ డైవర్ట్ చేయకుండా అది ఏ ఉద్దేశం కోసం  ఏర్పాటు చేసారో దానికి మాత్రమే ఉపయోగించాలని ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని నేను మనవి చేస్తున్నాను. అయితే ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, మున్సిపల్ డిపార్టుమెంటు, పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు అన్నీ కలిసి సమన్వయంగా విషయాన్ని ఆలోచించి సర్వీస్ రూల్స్ తయారు చేయాలని ఆలోచిస్తున్నాము. సర్వీస్ రూల్స్ అతి త్వరలోనే తయారు చేసి, టీచర్లకు ప్రమోషన్స్  ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

ఉ. 10.40

ఈ ప్రమోషన్స్ విషయంలో గాని, లేకపోతే ఇంకొక విషయంలో గాని మేము వాటిని ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పి తమకు మనవి చేస్తున్నాను.

## ఎస్.హెచ్.-13ను జాతీయ రహదారి స్థాయికి పెంచుట

ప్రశ్న నెం. 14 (188)

శ్రీ రెడ్డిగారి వెంకట్ రామిరెడ్డి (నిజామాబాద్)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) సంగారెడ్డి – నాందేడ్ – అకోలె ఎస్.హెచ్. – 13 ను జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయడానికి లేదా దీనిని 4 వే రోడ్డుగా చేయడానికి ఏదైనా ప్రతిపాదన వున్నదా?

ఆ) అయితే, దీనిని ఎప్పటికి అప్‌గ్రేడ్ చేయడమవుతుంది?

**రోడ్లు, భవనాల శాఖా మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి ):**

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. అప్‌గ్రేడ్ చేయడానికి దీని అర్హతను పరిశీలించేందుకోసం, ఈ రోడ్డుపై నిర్ణయ ప్రమాణాల వివరాలను ఎన్‌హెచ్ చీఫ్ ఇంజనీరు నుండి సేకరిస్తున్నాం.

శ్రీ ఆర్. వెంకట్ రామరెడ్డి ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఈ ప్రమాణాల అప్‌గ్రేడేషన్‌ను పరిశీలించడానికి, ఈ రోడ్డుపై నిర్ణయ ప్రమాణ విధానాన్ని ఎన్‌హెచ్ చీఫ్ ఇంజనీరు ద్వారా సేకరిస్తున్నామని చెప్పారు. ఇంతవరకు జరిగిన రోడ్డు అప్‌గ్రేడేషన్స్ వెరిఫై చేసినట్లైతే మరి ఈ రోడ్డులో ట్రాఫిక్ గాని, ఇంతకు ముందు అప్‌గ్రేడ్ ఆయిన రోడ్ల ట్రాఫిక్‌కు ఏ మాత్రం బేధం వుంది? మరి మేము అడిగిన తరువాత కూడా ఇన్‌ఫర్మేషన్ ఎప్పుడు తెప్పిస్తారు? ఒక ఉదాహరణ చెబుతాను. నిజాం ప్రభుత్వంలో అతి ముఖ్యమైన రోడ్డు తెలంగాణ నుండి మహారాష్ట్రకు వుండినది. అప్పుడు ఆ రోడ్డు ట్రాఫిక్ నేషనల్ హైవే 7 మీద గాని, ఎన్.హెచ్. 9 మీద గాని సంగారెడ్డి నుండి అకోలే వరకు బిసి సాయిల్ ఎక్కడ కూడా లేదు. దీని వల్ల రోడ్డు ప్రమాణాలకు అనుగుణంగా లేదు. కల్వర్ట్సు నేరోగా వున్నాయి, కాబట్టి యాక్సిడెంట్స్ ఎక్కువగా అవుతున్నాయి. కాబట్టి గౌరవ మంత్రిగారిని నేను కోరేదేమంటే మీరు ఇన్‌ఫర్మేషన్ వెరిఫై చేయండి. ఉదాహరణకి ఎన్.హెచ్.16 అప్‌గ్రేడ్ చేయబడింది. దాని కంటే ఎస్.హెచ్ – 13లో రెండు రెట్లు ఎక్కువ ట్రాఫిక్ వుంటుంది. కాబట్టి దయచేసి నేను తమ ద్వారా మంత్రి గారిని కోరేదేమిటంటే దీనిని రికమెండ్ చేయాలని, సభ ముందు ప్రవేశ పెట్టాలని నేను కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యుల సూచన మేరకు, ఆలోచన మేరకు వాస్తవంగా రోడ్ల నాణ్యతకు, మరమ్మతులకు సంబంధించి ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రత్యేకించి ఈ రోడ్డును నేషనల్ హైవే రోడ్డుగా మార్చడానికి గౌరవ సభ్యులు సూచన చేయడం జరుగుతోంది. వాస్తవంగా ఇంతవరకు నేషనల్ హైవేగా మార్చడానికి ప్రతిపాదింపబడినటువంటి రోడ్లు కేంద్ర పరిశీలనలో వున్నాయి, ఇంకా ఇంతవరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దాని దృష్ట్యా కొత్తగా నేషనల్ హైవే రోడ్లు ప్రతిపాదించడానికి జాప్యం జరుగుతుంది. అయినప్పటికీ ఈ రోడ్డు నాణ్యతకు సంబందించి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రత్యేకించి ఈ రోడ్డును లాంగ్ టర్మ్ పెర్ఫార్మెన్స్ బేస్డ్ మెయిన్టెనెన్స్ క్రింద 5 సంవత్సరాల వరకు ఎన్.హెచ్. కు

అనుగుణంగా ఈ రోడ్డును మెయిన్‌టైన్ చేసే విధంగా స్టేట్ హైవే ప్రతిపాదనలోనే వున్నదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

SRI REDDYGARI VENKAT RAMA REDDY : I do agree with the Hon'ble Minister that they have been doing but it is not sufficient because they may travel on other roads. The roads are not good at all. అది ఏ మాత్రం బాగా లేదు. మరి వారు కూడా తిరిగి చూస్తే బాగుంటుంది. ప్రత్యేకంగా ఎందుకు చెబుతున్నానంటే ఈ రాష్ట్రంలో మనం ఎన్నో రోడ్లు తిరిగాము, కానీ ఈ రోడ్డు వాస్తవంగా దెబ్బతిన్నది. ఈ రోడ్లను మరమ్మతు చేయాల్సిన అవసరముంది, కావున వారు మరమ్మతులు చేస్తామని అన్నారు. దానితోబాటు ఈ రోడ్డును అప్‌గ్రేడ్ చేసే ఆలోచన కూడా చేస్తే బాగుంటుంది.

శ్రీ టి. జీవన్ రెడ్డి : గౌరవ సభ్యులు చేసిన సూచనలను తప్పకుండా దృష్టిలో వుంచుకుని, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎమ్. మానిక్ రావు : ఆర్ అండ్ బి మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే విజయవాడ ఎన్.హెచ్. - what is the share of the state government in the national high way roads? నేను మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే already lot of injustice is done to the southern states. What is the share of funds given to Andhra Pradesh and what is the quantum of funds provided to other states? వాళ్లంటారు ఆంధ్రకు వచ్చేటప్పటికి కింద మీద పడుతుంటాడు, కర్ణా టకకు వచ్చేటప్పటికి రూల్స్ పోతుంటాడు. I would like to know as to how many state high ways have been handed over to national high ways. Did they accept the same? What are the new plans? In respect of Maharashtra they got included lot of state high ways under national high ways. I would like to know as to why our Members of Parliament are not mounting pressure on the Government of India. The Union Minister for High Ways Sri T.R. Balu has been doing lot of justice to his home state viz., Tamilnadu and he is not doing any justice to our state at all. This matter may please be examined.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు రోడ్ల నాణ్యతకు సంబంధించి సూచనలు చేయడం జరిగింది. ఈ మధ్యనే గౌరవ పార్లమెంటు సభ్యులందరి సహకారంతో కేంద్ర ఉపరితల రవాణా శాఖా మంత్రి బాలు గారిని కూడా కలవడం జరిగింది. మన రాష్ట్రానికి సంబంధించి 1899 కి.మి. నిడివి గల రోడ్లను ప్రాధాన్యతా క్రమంగా వెనువెంటనే నేషనల్ హైవేగా తీసుకోవాలని విజ్ఞప్తి కూడా చేశాము. దానితోబాటుగా రాష్ట్ర పరిధిలో ఉన్నటువంటి స్టేట్ హైవే రోడ్లులు అన్నింటికీ కూడా ప్రయాణికులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు(శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : గ్రాంట్స్ ఎన్నో ఖర్చు పెట్టి ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన రోడ్లు క్రమంగా అందుబాటులోకి వచ్చాయి. అందులో డౌట్ లేదు. అధ్యక్షా, రోడ్లు తయారైన ఆనందం పూర్తిగా అనుభవించక ముందే మళ్లీ వాటర్ వర్క్స్ వాళ్లో , ఇతరులు ఎవరో ఒకరు వచ్చి రోడ్లు తవ్వి పైపులైన్లు వేసి వదిలి వేస్తున్నారు. అంటే శాఖల మధ్య సమన్వయం లేకపోవడంవల్ల గాని, రోడ్లు తవ్వే అధికారం అందరి పబ్లిక్ ప్రాపర్టీ అని భావించి గాని చేస్తున్నారు. దాన్ని నివారించకపోతే వేసిన రోడ్లు వేసినట్లుగా మరమ్మత్తులకు వస్తాయి. కాబట్టి దానిపై ఏదోవిధంగా గౌరవ మంత్రిగారు సూచనలిప్పించి అటువంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన సూచనలు వాస్తవం. ఒకవైపు వాటర్ వర్క్స్ వాళ్లు, ఈ మధ్య టెలికమ్యూనికేషన్స్ వాళ్లు కూడా వారికి కావలసినటువంటి లైన్స్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు అడగడంతో అసౌకర్యము ఏర్పడుతున్న మాట వాస్తవం. ఏది ఏమైనప్పటికీ కూడా దీన్నంతా కోఆర్డినేట్ చేసుకుని, ఉన్నటువంటి రోడ్లు నాణ్యత చెడిపోకుండా, దెబ్బ తినకుండా తప్పకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Mr. CHAIRMAN: Last supplementary by Sri Ch. Sitaramulu.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, హైదరాబాదు నుండి విజయవాడ 4 లేన్ల రోడ్డు గతంలో మంజూరై నల్గొండ జిల్లాలో ఆగిపోయింది. ఆగిపోవడానికి గల కారణాలు ఏమిటో మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను. ట్రాఫిక్ రద్దీ ఎక్కువై రోడ్డు వెడల్పు చేయడం ఆగిపోవడంతో విపరీతమైన ఆక్సిడెంట్స్ జరుగుతున్నాయి. వర్షాలు వచ్చి రోడ్లన్నీ డామేజ్ అయిపోయాయి. రాత్రి పూట విజయవాడ నుండి హైదరాబాదుకు వెళ్లే ప్రయాణికులు గంటల కొద్ది రోడ్డుపై ఆగిపోవలసిన దుస్థితి ఏర్పడుతుంది. ఇంత ముఖ్యమైనటువంటి రోడ్డును సకాలములో పూర్తి చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి? తక్షణం మరమ్మత్తులు చేయిస్తే , 4 లేన్ల రహదారిని పూర్తి చేయిస్తే ప్రమాదాలు ఆగిపోయే ఆవకాశం వుంది. గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

جناب حبیب عبدالرحمان: صاحب! ایک منٹ ہم لوگوں کو بھی بولنے دیجئے۔ آندھرا میں roads اور buses اچھے ہیں، لیکن ہمارے تلنگانہ میں roads اور buses خراب ہیں۔ پھر بسوں میں سفر کرنے والے کس طرح سے اچھے رہیں گے؟ تھوڑا اس پر بھی توجہ دیجئے۔ ہماری آپ سے اسی بات کی گذارش ہے۔

శ్రీ బి. రాధాకృష్ణయ్య: అధ్యక్షా, ముఖ్యంగా నెల్లూరు జిల్లాలోని మున్సిపాలిటీలలో పెన్నా నది నుండి ఇసుక లారీలు ప్రతి రోజు దాదాపు వంద వరకు బయటకు వెళుతున్నాయి. దీని వల్ల ఆర్ అండ్ బి రోడ్లన్నీ పాడయిపోయాయి. ఎన్ని సార్లు రిపేర్ చేసినా గుంటలు పడుతున్నాయి. అధ్యక్షా, ఈ ఇసుక లారీలు ట్రాన్స్‌పోర్టు కాకుండా, అక్రమంగా జిల్లాకు వెలుపలకు కూడా రవాణా కాకుండా, ఆర్ అండ్ బి రోడ్స్ డామేజ్ కాకుండా యాక్షన్ తీసుకోవడం అత్యంత అవసరమని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, రోడ్ల నాణ్యతకు సంబందించి ఆంధ్ర, తెలంగాణ అనే వ్యత్యాసం లేదు. ప్రత్యేకించి ఈ మధ్యకాలంలో అందరూ గమనించే వుంటారు. రోడ్ల నాణ్యతకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ప్రత్యేకంగా హైదరాబాదు విజయవాడ రోడ్డు గురించి మనవి చేశారు. దానిని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు 4 లేన్ల రోడ్డుగా రూపొందించడానికి ఫైనాన్స్ అనుమతి కూడా ఇవ్వడము జరిగింది. ఈ సంవత్సరం నవంబరు, డిసెంబరు లోనే టెండరు పనులు పూర్తి చేసుకొని జనవరి ప్రారంభంలో రోడ్డు నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. అంతవరకు చెడిపోయిన రోడ్ల మరమ్మత్తులకు సంబందించి ప్రత్యేకంగా నిధులు విడుదల చేసి మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుంది. నవంబరు చివరిలోగా

విజయవాడ రోడ్డుతో బాటుగా ప్రత్యేకంగా ఈ మధ్య పాడైన రోడ్లు అన్నింటికీ కూడా మరమ్మత్తులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేసింది. త్వరలో మరమ్మత్తులను కూడా చేపట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు ఇసుక లారీల గురించి విజ్ఞప్తి చేశారు, ఆ అంశాన్ని సంబంధిత మంత్రిగారు ఈ మధ్య రివ్యూ చేశారు. దానిని ఏవిధంగా అదుపు చేయాలని, రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా కఠినతరంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అధిక బరువుతో రవాణా చేస్తున్న లారీలను నిరోధించినట్లైతే రోడ్ల నాణ్యత చెడిపోకుండా వుండేందుకు అవకాశం వుంది. ఈ అంశాన్ని గౌరవ రవాణా శాఖా మంత్రిగారు ప్రత్యేకంగా సమీక్షిస్తారు.

ఉ.10.50

శ్రీ పి.సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ -మంథని, కరీంనగర్ గోదావరిఖని రోడ్ల పరిస్థితి వాహనములే కాదు రోడ్డు మీద నడిచిపోయే పరిస్థితి లేదు. గౌరవ మంత్రి వర్యులు, కరీంనగర్ జిల్లా వాస్తవ్యులు, ఆ రోడ్డును వీలైనంత త్వరగా ఎప్పుడు రిపేరు చేపిస్తారో చెప్పవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, మన అందరికి తెలుసు రోడ్లు ప్రగతికి చిహ్నాలనేటువంటి విషయం. ఇప్పుడే సహచర సభ్యులు కూడా చెప్పడం జరిగింది. ప్రత్యేకంగా దక్షిణాదిలో ఆంధ్ర రాష్ట్రానికి, ముఖ్యంగా నేషనల్ హైవేస్‌కి సంబంధించి అన్యాయం జరగడం వాస్తవం. ఏమైనప్పటికి ఇప్పటికైనా, మన రాష్ట్రానికి సంబంధించిన గౌరవ పార్లమెంటు సభ్యులందరు ఒక బృందంగా వెళ్లి. రాబోయే రోజుల్లోనైనా మన రాష్ట్రానికి అన్యాయం జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిమీద వుందనే విషయాన్ని గౌరవ మంత్రివర్యులకు చెపుతూ. వారు ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకువెళ్లి. ఈ విషయంలో తగు శ్రద్ధ వహించాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

SRI M. MANIK RAO: How much share we are receiving from the Government of India?

MR. CHAIRMAN: Please take your seat. Let the Minister give his reply.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, హైదరాబాద్-కరీంనగర్ రోడ్డుకు సంబంధించిన రాజీవ్ ర హదారి, గోదావరి ఖని, రామ గుండం, మంచిర్యాల లింకు చేసే రోడ్డును. అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పబ్లిక్, ప్రైవేట్ పార్టిసిపేషన్ క్రింద ఈ రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం జరిగింది. నవంబర్, డిసెంబర్ లోపు టెండర్ పార్టు పూర్తి చేసుకొని. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుంది. మంథని రోడ్డు గురించి గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవం. ఇప్పుడు గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఇసుక లారీలు ఓవర్ లోడ్‌తో పోవడం వలన ఆ రోడ్డు చెడిపోయిందని చెప్పారు. దాని మరమ్మత్తులు కూడా చేపట్టాము. బహుశా వారి నాయకుడు మొన్న అక్కడకు పోయి చూసే వుంటారు. మీ నాయకుడు వస్తున్నాడని ఇబ్బంది పడకుండా, రోడ్లను సక్రమంగా చేస్తాం బెంగపెట్టుకోవద్దు. ఈ రోడ్లన్నీ బాగు చేస్తామని మనివి చేస్తున్నాను. మాణిక్యరావుగారు స్టేట్ షేర్ గురించి విజ్ఞప్తి చేయడం జరిగింది. దాని గురించి పూర్తి వివరాలు తీసుకొని వారికి పంపించడం జరుగుతుంది.

బి. మోహన్ రెడ్డి: ప్రతి సంవత్సరం వర్షాలు పడిన తరువాత బడ్జెట్ కేటాయించి, రోడ్లను మరమ్మత్తులు చేయడం జరుగుతుంది. రాష్ట్రమంతటా రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయి, గనుక మరమ్మత్తులు చేపడితే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మెన్: దాని గురించి చెప్పారు కదా మోహన్ రెడ్డి గారు.

(అంతరాయం)

## మునిసిపల్ భూముల చుట్టూ కంచె వేయుట

ప్రశ్న నెం.15 (424)

సర్వశ్రీ బొమ్మి రెడ్డి రాఘవేంద్ర రెడ్డి(నెల్లూరు), దాడి వీరభద్ర రావు, ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు, పార్కులకు చెందిన భూములను, వాటికి ఫెన్సింగ్ వేయడం ద్వారా పరిరక్షించవలసిన హైకోర్టు, ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, ఫెన్సింగ్ వేసిన భూముల వివరాలతోపాటు, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి:

ఇ. అనకాపల్లి తదితర ప్రదేశాలలో, ఎంక్రోచర్లు భూములను అక్రమంగా ఆక్రమించుకొని, ఫెన్సింగ్ వేసిన విషయం కూడా వాస్తవమేనా;

ఈ. అయితే, కోర్టు ధిక్కారానికి పాల్పడినందుకు సంబంధిత అధికారులు, ఎంక్రోచర్ల పై తీసుకొంటున్న చర్య ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు (శ్రీ కోనేరు రంగారావు గారు)**

అ. అవునండి.

ఆ. పట్టణ స్థానిక సంస్థలలో లభ్యంగా వున్న బహిరంగ స్థలాల క్రింద 3116.517 ఎకరాల భూమి వుంది. దీనిలో ఇప్పటి వరకు 1408.517 ఎకరాల భూమికి ఫెన్సింగ్ వేయడం జరిగింది. మిగిలిన 1708.00 ఎకరాల భూమికి ఇంకా ఫెన్సింగ్ వేయాల్సి వుంది. దీనికి రూ.4002.967 లక్షల మంజూరు కోసం ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది.

ఇ. అవునండి. అనకాపల్లిలో 0.32 ఎకరాల భూమి ఎంక్రోచ్మెంటుకు గురయింది. ఇది ఆక్షేపణీయం. అంతేగాక, కమ్యూనిటీ హాళ్లు, దేవాలయాలు, ఇఎల్ఎస్ఆర్, మునిసిపల్ షాపులు నిర్మించిన నాలుగు బిట్లు వున్నాయి. ఇతర ప్రదేశాలు విషయమై, 126.899 ఎకరాల విస్తీర్ణంలో 4670 బిట్లు ఎంక్రోచ్ మెంట్‌లో వున్నాయి. వాటిలో 2.022 ఎకరాల విస్తీర్ణంలోని 66 ఎంక్రోచ్మెంట్లను తొలగించడం జరిగింది.

ఈ. దశాబ్దాలుగా ఎంక్రోచ్మెంట్లు వున్నాయి. ఎంక్రోచ్మెంట్లను తొలగించేందుకోసం ఇదివరకే చర్యను ప్రారంభించడం జరిగింది. ఆరు నెలలలోపల ఆక్షేపణకరమైన ఎంక్రోచ్మెంట్లన్నింటినీ తొలగించేందుకు ఇదివరకే ఆదేశాలు జారీచేయడమయింది.

శ్రీ బి.రాఘవేందర్ రెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు మునిసిపాలిటీలలోగాని, కార్పోరేషన్‌లలోగాని, స్థలాలు ఆక్రమిస్తున్న వార్తలు రోజు పేపర్‌లో మనం చూస్తూనే వున్నాము. ఆ స్థలాలన్నింటికి వెంటనే కాంపౌండ్ వాల్స్ నిర్మించి. వాటిని కాపడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. కాంపౌండ్ వాల్స్ వేయకుండా వుంటే, మునిసిపల్ స్థలాలు వేరే వాళ్లు ఆక్రమించుకోవడం జరుగుతుంది. దాని వల్ల ప్రభుత్వానికి చాలా కోట్ల రూపాయలు ఆస్తి నష్టం అవుతుంది. ఇప్పుడు ప్రైవేట్ లే-అవుట్స్, అప్రూడ్ లే-అవుట్స్ ఉన్నాయి. సాధారణంగా లేఔట్లలో పది శాతం మునిపల్ కార్పోరేషన్‌లకు రిజిష్టర్ చేయాల్సిన పరిస్థితి వుంది. పూర్వపు అప్రూడ్ లే-అవుట్స్‌లో చాలా మంది రియల్ ఎస్టేట్ వాళ్లు దానిని అమ్ముకోవడం, ప్లాట్స్ వేసుకోవడం జరిగింది. మళ్లీ మునిపాలిటికి హ్యాండ్ ఒవర్ చేయకుండా, గతములో కొన్ని వేల ఎకరాలు రియల్ ఎస్టేట్ వాళ్లు ఆక్యుపై చేసి ఉన్నారు. వాటినన్నింటిని రికవరీ చేసుకొనేందుకు ప్రభుత్వం వెంటనే తగు చర్య తీసుకోవాలి. దీని వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది. ఎందుకంటే నగరాల్లో, పట్టణాల్లో భూమి విలువ చాలా పెరిగినది. కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఫెన్సింగ్ వేసేటువంటి కార్యక్రమం మేము ప్రారంభించి, చేస్తున్నాం. ఇంకా కావలసిన నిధుల కోసం మున్సిపాలిటిస్ ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. అవి ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. ఆక్రమణలు చేసిన వారి పై తప్పకుండా చర్యలు తీసుకోవడానికి ఏ విధంగా కూడా వెనుకాడేది లేదు. తప్పకుండా చర్యలు తీసుకుంటాము. చర్యలు తీసుకోవడానికి కావలసిన కార్యక్రమాలు రూపొందిస్తామని, తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

ఉ.11.00

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పారు, హైకోర్టు వారు మొత్తం మున్సిపల్ స్థలాలు అన్నిటికి ఫెన్సింగ్ వేసి స్థలాలు కాపాడమని ఉత్తర్వులు జారీ చేసింది. ఆ జారీ చేసిన ఫలితంగా ప్రభుత్వాలు ఫెన్సింగ్‌కు కావలసినటువంటి ఖర్చు కూడా భరించడానికి మున్సిపాలిటీస్‌కు ఆర్థిక సహాయం చేయమని చెప్పడం కూడా జరిగింది. మీరు ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వ పరిశీలనలో వుందని చెప్పారు. ఇందులో మీకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ కొంత కరెక్టుగా లేదని నా అభిప్రాయం . మీరు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం కూడా 50 శాతం ఇంకా ఫెన్సింగ్ జరగలేదు. అసలు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ కూడా యాక్యురేట్‌గాలేదు. ఉదాహరణకు అనకాపల్లిలో ముందు హైకోర్టుకు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ 12 స్థలాలు ఆక్రమణకు గురి అయ్యాయని ఇచ్చారు. తరువాత 40 స్థలాలు ఆక్రమణకు గురి అయ్యాయని ఇచ్చారు. తరువాత 52 స్థలాలు ఆక్రమణకు గురి అయ్యాయని ఇచ్చారు. హైకోర్టుకు ఇచ్చింది ఓన్లీ 12 స్థలాలు గురి అయ్యాయని ఇవ్వడం జరిగింది. ఆ విధంగా అన్ని మున్సిపాలిటిస్‌లో కూడా యాక్యురేట్ సమాధానం ఇవ్వలేదు. దయచేసి మీరు గమనించారా? అందుచేత ఈ స్థలాలు అన్నిటిని బుక్ ఆఫ్ ప్రాపర్టీస్, మున్సిపల్ ప్రాపర్టీస్ అన్నిటిని కూడా ఒక బుక్ క్రింద తయారు చేయవలసిన అవసరం వున్నది. మున్సిపల్ ప్రాపర్టీస్‌ను ప్రయివేటు వ్యక్తులు సమ్ ఎక్స్ , సమ్ వైకి అమ్మేటటువంటి పరిస్థితులు వచ్చి ఇది మాది అనే పరిస్థితి వుంది. కాబట్టి పురపాలక సంఘాలలో స్థలాలకు పెరిగినటువంటి వాల్యు ని దృష్టిలో పెట్టుకుని వెంటనే వాటి అన్నిటికి రక్షణ కల్పించడానికి ఫెన్సింగ్ వేస్తారా? దానికి తగినటువంటి ఆర్థిక సహాయం మీరు వెంటనే చేస్తారా? మున్సిపాలిటీస్‌లో సరైనటువంటి యాక్యురేట్ ఇన్‌ఫర్మేషన్ మీరు తీసుకొని దాని మీద వాళ్లకు తగినటువంటి ఒక పుస్తకాన్ని కూడా మీరు ప్రింటుచేసి ఇవ్వాలి . అదే విధంగా అనకాపల్లిలో 32 సెంట్లు మాత్రమే ఆక్రమణకు గురైంది అన్నారు. తరువాత మళ్లీ 4600 బిట్లు

ఆక్రమణకు గురైంది అన్నారు. అవి మెట్లు ఇటువంటివి చిన్న, చిన్నవి కలుపుకొని చేశారు తప్పా మేజర్ ఎన్‌క్రోచ్‌మెంట్సు చాలా ఎక్కువగా ఉన్నాయి. దానిని రిమూవ్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? సర్వే నెంబరు 101లో మొత్తం 2 ఎకరాల స్థలాన్ని మున్సిపాలిటి ప్రభుత్వ ఆసుపత్రికి ఇచ్చివేయడం, కాని ఆ స్థలంలోనే ఆక్రమించుకొని కూర్చోవడం జరిగింది. హైకోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసిన తరువాత మున్సిపాలిటి వారు ఫెన్సింగ్ వేయకుండా వుంటే ఆక్రమణదారులు ఫెన్సింగ్ వేసుకున్నారు. అక్కడ 32 సెంట్లకు కూడా, దయచేసి ఆక్రమణలు అన్నిటికి కూడా వెంటనే తొలగిస్తారా? మున్సిపాలిటి స్థలాలు అన్నిటిని కూడా రాష్ట్ర వ్యాప్తంగా కాపాడడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, వీరభద్రరావుగారు చెప్పినట్టు 32 సెంట్లు ఆక్రమణలో ఉన్నాయి. కాని ఫెన్సింగ్ వేయడం అన్నది అక్కడ కొన్ని షాపులు, ఇతర పబ్లిక్ పర్పస్ కోసం కట్టినటువంటివి కొన్ని ఉన్నాయి. అందుచేత వాటికి వారు ఫెన్సింగ్ వేశారు. అయితే మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ కౌన్సిల్‌కే ఫెన్సింగ్ వేసే బాధ్యత వుంటుంది. వాళ్లే అక్కడ ఫెన్సింగ్ వేసుకోవాలి, వాటిని రక్షించుకోవాలి. వారికి ఉన్నటువంటి ఆస్థి అది. మాకు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్‌లో ఏదైనా పొరపాటు వుంటే తప్పకుండా మేము చర్యలు తీసుకుంటాము. ఈ సందర్భంగా ఎన్ని ఎన్‌క్రోచ్‌మెంట్సు ఉన్నది, ఏ ఏ ప్రదేశాలలో ఉన్నది, అది ఎవరు ఇన్‌క్రోచ్ చేశారు ఇన్‌ఫర్మేషన్ మాకు వున్నది . అంతా కావాలంటే కూడా మేము నేరుగా ఇస్తాము, అంతా చెప్పాలంటే చాలా టైమ్ పడుతుంది. ఆందుచేత ఈ ఆస్థులు రక్షించుకోవలసిన బాధ్యత వున్నది, రక్షించుకోవాలని ఆలోచన కూడా వున్నది. వారు చెప్పినట్టు చాలా ఖరీదు అయినటువంటి భూములు లేఅవుట్ చేసి ఆ లేఅవుట్‌లో 10 శాతం మాకు ఇవ్వవలసిన అవసరం వున్నది. ఇస్తున్నారు కాని తరువాత ఏమి జరుగుతుంది లోకల్‌గా ఉన్నటువంటి పరిస్థితులవల్ల ఎన్‌క్రోచ్‌మెంట్సు జరుగుతున్నాయి. కమీషనర్సు దాని మీద చర్యలు తీసుకుంటున్నారు. తీసుకోవాలనేది కూడా మేము చాలా స్ట్రిక్టుగా చెప్పడం జరిగింది. అందుచేత హైకోర్టు వారి డైరక్షన్ ప్రకారం అన్నిటి మీద చర్యలు తీసుకుంటున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య: అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో గత ప్రభుత్వాల హయాంలో రియల్ ఎస్టేట్సు వ్యాపారులు మున్సిపల్ స్థలాలను ప్లాట్లు వేసి అమ్మివేసి ఎంజాయి చేశారు. ప్రత్యేకంగా నెల్లూరు మున్సిపాలిటిలో గత 10, 13 సంవత్సరాల నుంచి మున్సిపల్ స్థలాలు ప్రొటక్టు చేయబడలేదు. అవి రిస్టోర్ చేయడానికి చర్యలు తీసుకుంటారా ? లేదా?

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో ఎన్‌క్రోచ్‌మెంట్సు ఏమైనా వుంటే తప్పకుండా ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకొని అవి స్వాధీనం చేసుకొనే ఏర్పాటు తప్పకుండా చేస్తామని చెప్పి తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

## వృత్తిపరమైన చదువుల కోసం విద్యార్థుల వలస

ప్రశ్న నెం .16 (252)

శ్రీ గిడుగు రుద్రరాజు(తూర్పు గోదావరి) – గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐ.టి.ఐ.ల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కళాశాల మేనేజిమెంట్లు అధిక ఫీజులు వసూలు చేస్తున్నందువల్ల తక్కువ స్థాయి విద్యా ప్రమాణాలు నెలకొన్నందువల్ల, రాష్ట్రంలోని విద్యార్థులు వృత్తి విద్యాపరమైన కోర్సులు చదువుకోవడానికి పొరుగు రాష్ట్రాలకు వలస వెళుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

**న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐ.టి.ఐల శాఖ మంత్రి (శ్రీ ఆర్.చెంగారెడ్డి):**

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గిడుగు రుద్రరాజు: అధ్యక్షా, ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారి ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చినటువంటి ఈ ప్రభుత్వం ఉన్నత విద్యాప్రమాణాలు మెరుగుపర్చే భాగంగా అనేక మైనటువంటి కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. ఐఐటి, ఐఐఎం, గొప్ప సంస్థలు ఈ ప్రభుత్వం రాష్ట్రంలో తీసుకొచ్చింది. అదే విధంగా మూడు రీజన్సుకు మెడికల్ కళాశాలలు ఇవ్వడం జరిగింది. అయితే ఉన్నటువంటి పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని కార్పొరేటు కళాశాలు అన్ని కూడా పెద్ద ఎత్తున లాబీగా ఏర్పడి ఫీజులకు సంబంధించి ఎన్ఆర్ఐ కోటా ప్రభుత్వ నిబంధనలు మేరుకు ఫీజులు వసూలు చేసుకోవాలి. ఎన్.ఆర్.ఐ. కోటాకు సంబంధించి ఇతర సీట్లకు సంబంధించి వాళ్లు ఏ మేరకు ఫీజులు వసూలు ఇవి అన్ని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి జాతీయ స్థాయిలో నేషనల్ ఎక్విడేషన్ ఏజన్సీ అనేటటువంటి సంస్థ వున్నది. అంటే మౌలిక సదుపాయలు మెరుగుపర్చడానికి ఆ విధంగా రాష్ట్రంలో కూడా ఏజన్సీని ఏర్పాటు చేసే అవకాశం వున్నదా? గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ.11.10

అదే విధంగా రిజర్వేషన్లకు సంబంధించి గాని, బిసి, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి వృత్తి విద్యా కోర్సుల్లో గాని రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నదా? ఇస్తే, ఏ మేరకు ఇస్తున్నారు? ఈ అంశాలకు మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన రీతిగా, ఈ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారి ఆలోచనలు, ఆశయాల ప్రకారం ఉన్నత విద్యా ప్రమాణాలు పెంచడానికి, నాణ్యమైన విద్యను ప్రసాదించడానికి ఈ ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నం చేస్తున్న విషయం మీకు కూడా తెలుసు అధ్యక్షా. ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు, ఆర్కిటెక్చర్, టౌన్ ప్లానింగ్ మరియు ఫార్మసీ కాలేజీలన్నింటిని కూడా ఒకటిగా చేర్చి అజమాయిషీ చేసేందుకు గాను 1996లో ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్థాపించబడింది. ఆ సంస్థ రాష్ట్రంలో కొత్త కాలేజీలకు అనుమతి ఇవ్వడం, వాటిల్లో ఇన్‌టేక్ శాంక్షన్ చేయడం జరుగుతోంది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకత మరియు మెరిట్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈ అడ్మిషన్ల ప్రక్రియను పర్యవేక్షిస్తోంది. గౌ.సభ్యులు అడిగినట్లుగా, ఎస్సీ, ఎస్టీ వంటి బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం తగిన రాయితీలు కల్పిస్తోంది. మీకందరికీ తెలుసు కూడా--ఈ రాష్ట్రంలో దగ్గర దగ్గర 328 ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయి. వీటిలో 1,26,780 సీట్లు ఇవ్వడం జరిగింది. మ్యాగ్జిమమ్ పది, పదిహేను

కాలేజీలు తప్ప, మిగతా అన్నిటిలోనూ అడ్మిషన్లు పూర్తయ్యాయి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజులు లేకుండా సీట్లు ఇవ్వడం జరుగుతోంది. కార్పొరేట్ కాలేజీలు ఎక్కువగా ఫీజులు వసూలు చేస్తున్నాయని చెప్పారు. కన్వీనర్ కోటాలో అ Category అయితే ఇంజనీరింగ్ సీటుకు రూ. 27,500 వసూలు చేస్తున్నాము. 20 శాతం మేనేజ్‌మెంట్ కోటా కింద రూ. 83,800 వసూలు చేయడం జరుగుతోంది. ఇతర రాష్ట్రాలతో కంపేర్ చేసుకుంటే మన రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసే ఫీజులు చాలా తక్కువగా ఉన్నాయి. అంతేకాకుండా, విద్యా ప్రమాణాలు కూడా బ్రహ్మాండంగా ఉన్నాయి. ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయానికి సంబంధించి, ఎస్సీ, ఎస్టీలకు నూటికి నూరు శాతం ఫీజు రీఇంబర్స్ చేస్తున్నాము, మిగతా వాళ్లకు in a limited కేసుల్లో ఇవ్వడం జరుగుతోంది. అధ్యక్షా, అదే విధంగా National Board of Accrediation లో క్వాలిటీ అస్యూరెన్స్ ఇవ్వడం జరుగుతోంది. There is no need to have a special Agency. ఎందుకంటే ఇప్పటికే ఆ ఏజెన్సీ ఉంది కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఈ కార్యక్రమాలన్నింటిని పర్యవేక్షిస్తోంది. అన్ని అధికారాలు ఆ కౌన్సిల్‌కు ఇవ్వడం జరుగుతోంది.

(కొంత మంది సభ్యులు తమకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరసాగారు)

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

ప్రశ్న నెం. 17 (388)

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ)– గౌ. గ్రామీణాభివృద్ధి, ఎన్ఆర్ఇజిఎస్, స్వయం సహాయక గ్రూపుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) రాష్ట్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క ప్రభావం ఏమిటి?

(ఆ) ఈ పథకం కింద ఎన్ని పని దినాలను కల్పించడమయింది, ఇప్పటి వరకు దీని కోసం ఖర్చు చేసిన మొత్తం ఎంత?

(ఇ) లబ్ధిదారులకు సక్రమంగా, సకాలంలో చెల్లింపులు చేయటానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

**గ్రామీణాభివృద్ధి, ఎన్ఆర్ఇజిఎస్, స్వయం సహాయక గ్రూపుల శాఖ మంత్రి (డా.జి. చిన్నారెడ్డి):**

(అ) రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా :

- ఇప్పటి వరకు 4,68,167 పనులను ప్రారంభించడమయింది. వీటిలో 1,65,299 పనులు పూర్తయ్యాయి.
- పథకం ప్రారంభమైనప్పటి నుండి, 38,19,218 కుటుంబాలకు వర్తించేలా 58,79,633 వ్యక్తులకు ఉపాధి వేతనాన్ని కల్పించడమయింది.
- ప్రారంభమైనప్పటి నుండి వేతనాల నిమిత్తం కార్మికులకు రూ. 1315 కోట్లు చెల్లించడమయింది.
- 16,14,74,498 పనిదినాలను కల్పించడమయింది.
- సక్రమమైన ఆస్తులను కల్పించడమయింది. అవి కార్మికులకు తదుపరి ఉపాధి, జీవనోపాధిని చేకూరుస్తాయి. బంజరు భూములను వినియోగంలోకి తీసుకురావడమయింది.

❖ ఈ పథకం అమలులో నీరు, భూసార సంరక్షణ పనులను కూడా ప్రమేయం కల్పించడమయింది. ఇందులో భూగర్భ జల రీఛార్జింగ్, సారవంతమైన నేలల సంరక్షణ పనులను చేపట్టడమయింది.

(ఆ) పథకం ప్రారంభమైనప్పటి నుండి 16,14,74,498 పనిదినాలు కల్పించడమయింది. వేతనాలు, సామగ్రి, కంటింజెన్సిలతో కలుపుకుని ఇప్పటి వరకు రూ. 1,541 కోట్లు ఖర్చు చేయడమయింది.

(ఇ) (1) మస్టర్ రోల్స్, కొలతల షీట్స్, పే ఆర్డర్స్ జారీలను ముగించటానికి చివరి గడువు నిర్ణయిస్తూ అన్ని జిల్లాలకు సవివరమైన సర్క్యులరును జారీ చేయడమయింది.

(2) పోస్టు ఆఫీసులకు చెక్కులు జారీ చేసిన తరువాత గ్రామ స్థాయిలో చెల్లింపులను పర్యవేక్షించవలసిందిగా అదనపు ప్రోగ్రాం ఆఫీసర్లను, ఎంపిడిఓలందరిని కోరడమయింది.

(3) మండల స్థాయిలో జరుగుతున్న ఆలస్యాన్ని విశ్లేషించి దిద్దుబాటు చర్యలను తీసుకోవడానికి రాష్ట్ర స్థాయిలో ఒక పర్యవేక్షణ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయడమయింది.

(4) వర్క్‌షాపులను నిర్వహించడం ద్వారా, వేతనాల చెల్లింపులు చేయడంలో ఆలస్యాలను తగ్గించడానికి గల మార్గాల గురించి, అదనపు ప్రోగ్రాం ఆఫీసర్లందరికీ అవగాహన కల్పించడమయింది.

(5) మెదక్ జిల్లా పుల్కల్ మండలంలో పైలట్ ప్రాతిపదికపై గ్రామ వ్యవస్థల ద్వారా కార్మికులకు వేతనాలను చెల్లించడమవుతున్నది. జాప్యాన్ని తగ్గిస్తూ కార్మికులకు సకాలంలో వేతనాలను చెల్లించడంలో ఈ పైలట్ విధానం సత్ఫలితాలను ఇచ్చింది. ఈ పైలట్ విధానం వల్ల అనుభవం ఆధారంగా ఈ విధానన్ని మరో 70 మండలాలకు విస్తరించడమయింది.

(ఈ) వరంగల్ జిల్లాలోని ఆరు మండలాలో, కరీంనగర్ జిల్లాలోని రెండు మండలాల్లో స్మార్ట్ కార్డుల ద్వారా వేతనాలను పంపిణీ చేయడానికి గ్రామీణాభివృద్ధి శాఖ ఒక పైలట్ ప్రాజక్టును చేపట్టింది.

ఉ.11.20

శ్రీ కె. దిలీప్ కుమార్ : సార్, మినిస్టరు గారిని మీ ద్వారా అడిగేది, జాతీయ ఉపాధి హామీ చట్టంలో డీటెయిల్డ్ రిప్లయి ఇచ్చారు. Thanks for the reply. మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. జాతీయ ఉపాధి హామీ చట్టంలో పేర్కొన్న విధంగా 100 రోజులు పని కల్పించకుండా నిరుద్యోగ భృతి ఇప్పటి వరకూ ఎంతమందికి ఇచ్చారు? ఎవరికైనా ఇచ్చారా? తర్వాత, ఉపాధి హామీ కింద చేపట్టిన పనులలో నాణ్యత లేదని ఫిర్యాదు లేమైనా మీకు వచ్చాయా? సోషల్ ఆడిట్ ఎక్కడెక్కడ నిర్వహిస్తున్నారు? దీనిని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తారా? స్పెసిఫిక్ నెల అంటూ డిసైడ్ చేస్తే మొత్తం స్టేట్‌లో సైమల్టేనియస్‌గా సోషల్ ఆడిట్ మొత్తం ఒక నెలలో కంప్లీట్ చేస్తే అవకతవకలు సరి చేసుకోడానికి అవకాశం ఉంటుంది. దానిని పరిశీలిస్తారా? ఇప్పటి వరకూ కేంద్రం నుంచి ఎన్ని నిధులు అందేయి?

ఫిర్యాదు అందిన 15 రోజుల లోపున చర్య తీసుకోవాలని నిబంధన చట్టంలో పొందుపరచారు. దానికి అనుగుణంగా కొన్ని నెలల తరబడి పేమెంట్సు రావడం లేదన్నది మీ దృష్టికి వచ్చిందా? నిజానికి 15 రోజులలో పేమెంటు చేయాలి. కాని 7, 8, 10 నెలలకు కూడా పేమెంట్సు రాని పరిస్థితి ఉంది. More particular, ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో డ్రింకింగ్ వాటర్ పర్చేజ్ చేయడానికి ప్రావిజన్ పెట్టకపోవడం వల్ల నీటి ప్రాబ్లెం చాలా వస్తోంది. దానికి ఏమైనా చేయగలుగుతారా? ఇంకొకటి, వాటర్ లాగింగ్ ఏరియాస్ ఫిలప్ చేయడం అనే

పేరు మీద దానికి ఉపయోగించే డబ్బును వేరే పనులకు, అనగా రోడ్లకు, సైడ్ డ్రెయిన్స్‌కు వాడుతున్నారని మీ దృష్టికి వచ్చిందా?

డా. జి. చిన్నారెడ్డి : ఈ రాష్ట్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులు చాలా గొప్పగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ పొగడటం జరుగుతోంది. మనం రాష్ట్రంలో అమలు చేస్తున్న పద్ధతినే మిగతా రాష్ట్రాలలో కూడా అమలు చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. ఈ మధ్యనే డెప్యూటీ ఛైర్మన్, ప్లానింగ్ కమిషన్ ఆఫ్ ఇండియా డా. ఎం. అహ్లువాలియా గారు ఈ రాష్ట్రంలో ఏవైతే కార్యక్రమాలు జరుగుతున్నాయో అవి చాలా బాగా జరుగుతున్నాయనీ, మరీ ముఖ్యంగా పారదర్శకంగా ఉన్నాయని, మొత్తం అన్నీ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో పెట్టడం జరిగిందని వారు చెప్పడం జరిగింది. ఈ పద్ధతినే మిగతా రాష్ట్రాల వారు కూడా అమలు చేస్తే బాగుంటుందని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

గౌరవ సభ్యులు అడిగిన మొదటి సప్లిమెంటరీ మీరు 15 రోజులు కూలీలకు పని కల్పించకపోతే అన్‌ఎంప్లాయ్‌మెంట్ ఎలెవెన్స్ నిబంధన చట్టంలో పొందుపరచారు కనుక అమలు చేస్తున్నారా అని అడిగేరు. వాస్తవంగా మన వద్ద కూలీలు అడిగిన వారికి పని చూపించడం జరుగుతోంది. అందుకని ఇలాంటి పరిస్థితి ఇప్పటివరకూ ఉత్పన్నం కాలేదు. ఇప్పటి వరకూ అన్‌ఎంప్లాయ్‌మెంటు ఎలవెన్సు ఇచ్చే పరిస్థితి ఈ రాష్ట్రంలో రాలేదని మనవి చేస్తున్నాను.

దాని తర్వాత, చట్టంలో ఆ కూలీ చేసుకునే ఆ వ్యక్తికి 15 రోజుల లోపున కూలీ ఇవ్వాలని నిబంధన ఉంది. ఆ నిబంధన ప్రకారం పేమెంట్సు చాలా పారదర్శకంగా ఉండాలని పోస్టాఫీసుల ద్వారా ఇవ్వడం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాలలో ఉండే పోస్టాఫీసుల్లో వాళ్ల సిబ్బంది కొరత వల్ల కొన్ని చోట్ల ఆలస్యం అవుతోంది. అది మా దృష్టికి కూడా వచ్చింది. కాని మా వద్ద ఉన్న లెక్కల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా కూలి చేసుకునే వాళ్లకు 57 శాతం మందికి 15 రోజుల లోపున కూలీ డబ్బులు ఇవ్వడం జరుగుతోంది. అదే మాదిరిగా ఇంకొక 20 శాతం మందికి 15, 30 రోజుల మధ్య ఇవ్వడం జరుగుతోంది. మిగిలిన 23 శాతం మందికి 30 రోజుల తర్వాత ఇవ్వడం జరుగుతోంది. కొన్ని చోట్ల గౌరవ సభ్యులు చెప్పినట్లు కొన్ని నెలల తరబడి పేమెంట్సు ఆగేయని మా దృష్టికి వచ్చింది. దానికి కారణం మస్టర్ రోల్సు లేకపోవడం, కొన్ని శాంక్షను కాని పనులను కూడా చేపట్టడం వల్ల ఆ పనులను మళ్లీ ప్రాసెస్‌లో శాంక్షను చేసుకుని డబ్బు ఇవ్వడానికి ఆలస్యం అవుతోంది తప్ప ఇంకొకటి కాదు.

ఈ రోజు వాటర్ లాగింగ్ ఏరియాస్, అన్‌యూజ్డ్ ఓపెన్ వెల్స్ క్లోజ్ చేయడానికి గ్రామ పంచాయతీల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ వస్తోంది. చాలామంది గౌరవ సర్పంచ్‌లు ఇలాంటివి గ్రామాలలో క్లోజ్ చేయగలిగితే అక్కడ పారిశుధ్యం కాపాడిన వాళ్లం అవుతామని, కొన్ని ఇంటర్నల్ రోడ్సులో అన్‌యూజ్డ్ ఓపెన్ వెల్స్ క్లోజ్ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆ ప్రకారం అవకాశం ఇవ్వడం జరిగింది. ఇక్కడ కూడా లేబర్‌ను రిప్లేస్ చేసే యంత్రాలతో కాకుండా లేబర్ ద్వారానే పనులు చేయించడం జరుగుతుంది. చాలా పారదర్శకంగా జరుగుతోంది కాబట్టి మమ్మల్ని కాంప్లిమెంట్ చేయాలి దిలీప్ గారూ. చాలా బాగా జరుగుతోంది ఈ రాష్ట్రంలో.

( శ్రీ కె. దిలీప్ కుమార్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని గట్టిగా అభ్యర్థించారు.)

SRI DADI VEERABHADRA RAO : Point of Submission Sir. ప్రెస్ వాళ్లు బయటకు వెళ్లిపోయారు. సరైన సదుపాయాలు లేవని ప్రెస్ వారు వాకవుట్ చేస్తున్నామని లేఖ పంపించారు.

MR. CHAIRMAN : Mr. Rosaiah garu will look into that. He is on the job. Kindly resume your seat. Now, next question.

## మహికో సీడ్సు కంపెనీ పై విజిలెన్సు దాడులు

**ప్రశ్న నెం.18 (205)**

శ్రీ కె.ఆర్. అమోస్, శ్రీ బి. కమలాకర్ రావు – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. మెదక్ జిల్లాలోని కల్లకల్ గ్రామంలో వున్న లైసెన్సు లేని మహికో విత్తన కంపెనీపై నిఘా విభాగం 2007, మార్చి నెలలో దాడులు నిర్వహించి, రూ.8.74 కోట్ల విలువ గల 1,22,230.016 కిలోల విత్తనాలను స్వాధీనం చేసుకుందనే విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, మహికో విత్తన కంపెనీపై తీసుకున్న చర్య ఏమిటి?

ఇ. ప్రయివేటు కంపెనీలు రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయడానికి తీసుకుంటున్న చర్య లేమిటి?

**వ్యవసాయ శాఖా మంత్రి (శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ) :**

అ. అవునండీ.

ఆ. 1. పైన పేర్కొన్న విత్తనాలను స్వాధీనం చేసుకోవడమయింది. సంస్థకు షోకాజు నోటీసులు కూడా జారీ చేయడమయింది.

2. సంస్థ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు 1955, నిత్యావసర వస్తువుల చట్టంలోని 6ఎ విభాగం క్రింద స్వాధీనం చేసుకున్న విత్తన నిల్వ పరిష్కారం కోసం మెదక్ జిల్లా కలెక్టరును ఆదేశించింది.

ఇ. రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయడానికి తీసుకున్న చర్యలు :

1. 480 మంది విత్తన ఉత్పత్తిదారుల, 10471 మంది డీలర్ల నెట్‌వర్కును 1983, విత్తనాల (నియంత్రణ) ఉత్తరువు పరిధి క్రిందకు తేవడమయింది.

2. అంతేగాక నగదు/ పరపతి రసీదును తగు విధంగా పొందడం ద్వారా లైసెన్సు పొందిన విత్తన డీలర్ల నుండి నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయడానికి ప్రతి జనావాసాలలో రైతు చైతన్య యాత్రలలో రైతులకు విస్తృత ప్రచారం చేయడమైనది.

3. విత్తన ఇన్‌స్పెక్టర్లకు సాంప్లింగ్ కిట్లను, బిటి ఎక్స్‌ప్రెస్ కిట్లను సరఫరా చేయడమయింది.

4. కల్తీ విత్తనాల నియంత్రణ కోసం కమిషనరేట్, అదే విధంగా జిల్లా స్థాయిలో ప్రత్యేక స్క్వాడ్ లను ఏర్పాటు చేయడమయింది.

5. డయాగ్నొస్టిక్ ప్రక్రియ కోసం రాష్ట్రంలో 19 విత్తన పరీక్ష ప్రయోగశాలలను ఏర్పాటు చేయడమయింది.

శ్రీ కె. ఆర్. అమోస్ : అధ్యక్షా, మీ ద్వారా కోరేది, మహికో కంపెనీ విత్తనాలు సీజ్ చేయబడ్డాయన్నారు. ఉట్టి ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చారన్నారు. దానిని హైకోర్టులో ఛాలెంజ్ చేసిందన్నారు. విత్తనాలు అమ్మడానికి కలెక్టరు గారికి నిర్దేశించడం జరిగిందని అన్నారు. యాక్చ్యువల్‌గా ఈ కంపెనీ అమెరికన్ కంపెనీ. అన్‌లైసెన్స్‌డ్ వ్యవస్థలో నడుస్తూ 14 జిల్లాలలో నాసి రకం విత్తనాలను సప్లయి చేస్తూ చాలా మంది రైతులకు నష్టం చేకూర్చే విధంగా వాళ్లు ప్రవర్తిస్తూ వుంటే విజిలెన్సు వారు ఇంతవరకూ ఊరుకుని ఏదో రెయిడ్ చేసినట్లు చేసి, మేము మాత్రమే సీజ్ చేశామని, అయినా హైకోర్టుకు పోయారని, ఆ సీజ్ చేసిన విత్తనాలను అమ్మడానికి పర్మిషన్ ఇస్తామనే పద్ధతులలో మాట్లాడితే, పభుత్వం చర్య తీసుకోవలసింది ఆ కంపెనీ పైన. వాటిని నడవకుండా చేయాల్సిన పరిస్థితి ఈ రోజు వుంది రాష్ట్రంలో. రైతులు నష్టపోతే నష్టపరిహారం చెల్లించడానికి ఇప్పుడున్న చట్టాలలో అవకాశం లేదు కాబట్టి రైతులకు నష్ట పరిహారం చెల్లించలేకపోతున్నారు. ఆ కంపెనీ కాకుండా ..

MR, CHAIRMAN: Now, what is your supplementary?

SRI KR AMOS : My first supplementary is, action should be taken against that particular company and its sales should be stopped immediately. That is my first supplementary. రెండవది, ఇటువంటి ప్రైవేట్ కంపెనీలు ఎన్ని ఉన్నాయి రాష్ట్రంలో? వాటి మీద ప్రభుత్వం ఎంత వరకూ నియంత్రణ చేయగలుగుతోంది?

ఉ.11.30

కన్‌జూమర్ ప్రొటెక్షన్ యాక్ట్ ద్వారా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించవలసిన అవసరం ఎంతైనా వుంటుంది. కాని డిపార్ట్‌మెంట్ ద్వారా వారికి సరియైన నష్ట పరిహారం అందలేదు. మరి అవగాహనా లోపమో, లేక రైతులకు తెలియజేయకపోవడమో, లేక తెలియకో, లేక నష్టపోయిన రైతులను వారి నష్టానికి వారే బాధ్యులని వదిలివేస్తున్నారో మనకు తెలియదు కాని, రైతులకు నష్ట పరిహారం చెల్లించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు వ్యక్తం చేసిన ఆందోళనతో ప్రభుత్వం ఏకీభవిస్తోంది. ఎందుకంటే, రైతులకు వ్యవసాయం చేసుకునేందుకు విత్తనం చాలా ముఖ్యమైనది. ఎక్కడా సబ్ స్టాండర్డ్ విత్తనాలను కాని, నకిలీ విత్తనాలను కాని సరఫరా చేయడానికి వీలు లేకుండా అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటోంది. 1, 2 విషయాలను మాత్రం మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అక్రమాలకు పాల్పడే వారి పట్ల మేము చాలా కఠినంగా వ్యవహరిస్తున్నాము. మేము తీసుకున్న 2, 3 చర్యలు చెప్పాల్సి వస్తే 1997 నుంచి 2004 వరకూ మధ్య గల 7, 8 సంవత్సరాలలో నకిలీ విత్తనాలను సరఫరా చేసిన వారిని ఏ ఒక్కరినీ అరెస్ట్ చేయకపోతే, 2005-06 లో 57 మందిని అరెస్ట్ చేసాము. 2006-07 లో 9 మందిని, 2007-08 లో ఇప్పటి వరకూ 11 మందినీ నకిలీ విత్తనాలను అమ్మేవారిని, వారిపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం జరిగింది.

2003-04 సంవత్సరంలో నకిలీ విత్తనాలు వేసి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారంగా ఆ రోజు రు.63 లక్షలు ఇప్పిస్తే, 2004-05 లో రు.4.95 కోట్లను రైతులకు ఈ కంపెనీల ద్వారా ఇప్పించడం జరిగింది.

2005-06 లో రు.3.56 కోట్లు, 2006-07 లో రు.4.27 కోట్లను నష్టపరిహారంగా ఇప్పించడం జరిగింది. 70 శాతం మంది రైతులు ఈ విధంగా విత్తనాలను కొనుగోలు చేస్తారు, మిగిలిన 30 శాతం మంది తమ సొంత విత్తనాలను ఏర్పాటు చేసుకొనే పరిస్థితి వుంది. విత్తనాలను కొని నష్టపోయిన రైతులకు బాసటగా వుండాలంటే వారు కొన్న వాటికి ఒక బిల్లు వుండాలి. అప్పట్లో రైతులకు బిల్లు తీసుకునే అలవాటు లేకుండా వుండేది. తరువాత ఈ మధ్య కాలంలో రైతులకు అవగాహన కల్పించడం వల్ల, వారిలో చైతన్యం తీసుకు రావడం వల్ల రైతులు ఇప్పుడు బిల్లు తీసుకుంటున్నారు. అమ్మేవారు ఒళ్లు దగ్గర పెట్టుకుని అమ్మే పరిస్థితి వుంది.

పెద్ద ఎత్తున రైతులకు శాంప్లింగ్స్ కూడా ఇవ్వడం జరుగుతోంది. మైకో వారి చేత వరంగల్లులో సుమారు రు.3 కోట్ల మేరకు ప్రత్తి విత్తనాలను ఇప్పించడం జరిగింది. ఇటీవలనే ఈ కాటన్ సీడ్‌కు సంబంధించి ఒక ప్రత్యేకమైన చట్టాన్ని కూడా తీసుకువచ్చాము. ఎస్సెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ కాని, సీడ్ యాక్ట్ కాని, ఇటువంటి చట్టాలు ఏవైతే వున్నాయో వాటి ద్వారా చాలా పగడ్బందీ చర్యలు తీసుకుంటున్నాము.

నేను ఒకటే హామీ ఇస్తున్నాను. ఈ ప్రభుత్వం తీసుకుంటున్న సమర్ధవంతమైన చర్యల వల్ల ఇప్పటికి మనకు నకిలీల బెడద బాగా తగ్గింది. రాబోయే రోజులలో దీనిని పూర్తిగా లేకుండా చేయడానికి అన్ని చర్యలనూ ఈ ప్రభుత్వం తీసుకుంటుంది, ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదు.

## కొబ్బరి కాయలకు కనీస మద్దతు ధర

ప్రశ్న నెం.19(370)

సర్వశ్రీ నిమ్మకాయల చినరాజప్ప(తూర్పు గోదావరి), మల్లుల లక్ష్మీనారాయణ(పశ్చిమ గోదావరి), శ్రీమతి మసాల పద్మజ, యలమంచిలి వెంకట బాబూ రాజేంద్ర ప్రసాద్ - గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవన శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(అ) కొబ్బరికాయ ధర పడిపోవడం వల్ల రైతులు బాగా నష్టపోతున్న విషయం వాస్తవమేనా ?

(ఆ) కొబ్బరికాయకు కనీస మద్దతు ధరను నిర్ణయించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి ?

**వ్యవసాయ, ఉద్యానవన శాఖా మంత్రి ( శ్రీ ఎస్. రఘువీరా రెడ్డి ):**

(అ) లేదండీ

(బి) కొబ్బరికి కనీస మద్దతు ధర వుంది

శ్రీ ఎన్. చిన రాజప్ప ః అధ్యక్షా, కొబ్బరి కనీస మద్దతు ధర రు.1800 వుండగా మార్కెట్ ధర రు.3350 వుండడం జరుగుతోంది. మరి రైతులకు గిట్టుబాటు ధర లభించక, ఉత్పత్తి వ్యయం పెరిగిపోవడం వల్ల వారి పరిస్థితి చాలా దయనీయంగా తయారైంది. అందువల్ల ప్రభుత్వం రు.5000 కనీస మద్దతు ధరను ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కొబ్బరిని నాఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతోంది. వారు ఇచ్చే రేటు కూడా సక్రమంగా లేదు. రైతులకు సరియైన ధర అందే పరిస్థితి లేదు. వారి పరిస్థితి చాలా దయనీయంగా వుంది.

అదే విధంగా కొబ్బరి అనుబంధ పరిశ్రమలను పెంచితే కాని కొబ్బరికి ధర వచ్చే పరిస్థితి లేదు. కాబట్టి అనుబంధ పరిశ్రమలను పెంచే విధంగా చర్యలను తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తమిళనాడులో టాక్స్ లేదు, మన దగ్గర టాక్స్ వుంది. కొబ్బరి ద్వారా రైతులు ప్రభుత్వానికి టాక్స్ చెల్లిస్తున్నారు. మరల ఆయిల్ ద్వారా టాక్స్ కట్టవలసిన పరిస్థితి వుంది. అంటే మొత్తం మీద మన కొబ్బరి రైతు రెండు సార్లు టాక్స్ కడుతున్నాడు. మరి తమిళనాడులో ఆ విధంగా లేదు. కాబట్టి మన దగ్గర కూడా రైతును ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, టాక్స్‌ను రద్దు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఇటీవలి కాలంలో కొబ్బరి ధర తగ్గిన మాట వాస్తవం. కాని మనం ఒకసారి చూసినట్లయితే కొబ్బరి బొండాల ధర బాగా తగ్గింది. కొబ్బరి కాయల ధర తగ్గినప్పటికీ అంత ఎక్కువగా తగ్గలేదు. వెయ్యి కొబ్బరి కాయలకు రు. 3500 నుంచి రు.2500 వరకూ తగ్గింది. టెండర్ కోకోనట్ అయితే బాగా తగ్గింది. 4 సంవత్సరాల క్రిందట కొబ్బరి ధర రు.3150 వుంటే, ~~ఈ~~ రోజు అది రు.2900 నుంచి రు.3000 వరకూ వుంది.

ఏది ఏమైనా ఈ ధరలు తగ్గినపుడు కనీస మద్దతు ధరతో కొనాలని గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన తరువాత నాఫెడ్ ద్వారా 7 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకూ 1,22,312 క్వింటాళ్లను కొనుగోలు చేయడం జరిగింది. ఇది కంటిన్యూ అవుతుంది. నాఫెడ్, ఆయిల్ ఫెడరేషన్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుంది. మనం కొబ్బరిని మాత్రమే కొనుగోలు చేసే పరిస్థితి వుంది. కొబ్బరి కాయలకు ఎం ఎస్ పి లేదు. ఇటీవలనే మన అధికారులు కూడా మన ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా అక్కడకు పోయి మాట్లాడడం జరిగింది, రిప్రజెంట్ చేయడం జరిగింది. మేము కూడా వారితో మాట్లాడడం జరిగింది. దాని పర్యవసానంగా నిన్ననే ఒక ఉత్తర్వు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి వచ్చింది. క్యాబినెట్ కమిటీ ఆన్ ఎకనామిక్ అఫైర్స్ వారు కొబ్బరి కాయలకు ఎం ఎస్ పి నిర్ణయించేందుకు ఇన్ ప్రిన్సిపుల్ ఒప్పుకున్నారు. దానికి సంబంధించి నాఫెడ్ కాని, స్టేట్ గవర్నమెంట్స్ అన్నీ కలిపి కొబ్బరి కాయకు వున్న రేటుకు అనుగుణంగా ఒక ధర నిర్ణయిస్తారని చెప్పారు. గతంలో యురోఫైడ్ మైట్ అనే దాని ద్వారా విస్తీర్ణం తగ్గి, యావరేజ్ ఈల్డ్ తగ్గిన పరిస్థితి వుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు యూరోఫైడ్ మైట్‌కు సంబంధించి చర్యలు తీసుకున్నాము. దానికి సంబంధించి కెమికల్స్‌ను సప్లయ్ చేసాము. ప్రొడక్టివిటీ కూడా పెరిగింది.

టాక్స్ గురించి చెప్పారు. టాక్స్ చెల్లింపుకు ఇతర రాష్ట్రాలలో మినహాయింపు ఇచ్చారని చెప్పారు. తప్పకుండా ఇతర రాష్ట్రాలలో ఏ విధంగా వుందనే విషయాన్ని పరిశీలించి, గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనను కూడా దృష్టిలో వుంచుకుంటామని తమ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

మ.11.40

## పటాన్‌చెరు, రామచంద్రాపురం ప్రాంతాలలో కాలుష్యం

ప్రశ్న నెం:20 (266)

సర్వశ్రీ వి. భూపాల్ రెడ్డి – గౌ.న అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) పటాన్‌చెరు, రామచంద్రాపురం ప్రాంతాలలోని గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, కాలుష్యానికి కారణమవుతున్న పరిశ్రమలను గుర్తించడమయిందా?

ఇ) వాటిపై తీసుకున్న చర్య ఏమిటి?

**అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ శత్రుచర్ల విజయరామరాజు):**

అ) అవునండి

ఆ) అవునండి

ఇ) పటాన్‌చెరు ప్రాంతం, దాని చుట్టు ప్రక్కల కాలుష్యాన్ని నియంత్రించడానికి రాష్ట్ర ప్రభుత్వం, ఏపిపిసిబిలు ఈ క్రింది చర్యలను తీసుకొంటున్నాయి.

1. 28.4.99 తేదీగల ఎం.ఎస్.నెం:62, 21.9.07 తేదీగల ఎంఎస్.నెం:62 జి.ఓల ద్వారా కొన్ని కాలుష్య పరిశ్రమల ఏర్పాటు/విస్తరణను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనను జారీ చేసింది.

2. 1994 సంవత్సరంలో రోజుకు 75,00,000 లీటర్ల వ్యర్థ పదార్థాలను శుద్ధి చేయడానికిగాను పటాన్‌చెరువవులో మెస్సర్ పటాన్‌చెరు ఎన్విరో టెక్ లిమిటెడ్‌అనే ఒక ఉమ్మడి వ్యర్థ పదార్థాల శుద్ధి చేసే ప్లాంట్ (సిఇటిపి)ను నెలకొల్పడం జరిగింది.

3. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి 2003 ఏప్రిల్ నుండి 2007 వరకు గల కాలంలో పటాన్‌చెరు, పాశమైలారం ప్రాంతాలలోని 18 పరిశ్రమలకు మూసివేత ఉత్తర్వులను జారీ చేసింది. అవసరమయిన కాలుష్య నియంత్రణ చర్యలను తీసుకొన్న మీదట 16 పరిశ్రమలకు మూసివేత ఉత్తర్వులు ఉపసంహరిస్తూ ఉత్తర్వులను జారీ చేయడమయింది మిగిలిన రెండు పరిశ్రమలు మూసివేసే ఉన్నాయి. మండలిపై పరిశ్రమలపై నిశిత దృష్టిని ఉంచింది.

4. వ్యర్థ పదార్థాల అక్రమ విడుదలను నియంత్రించడానికి ఏపిపిసిబి రాత్రి వేళల్లో పెట్రోలింగును చేపట్టింది.

5. ఐడిఏ, పటాన్‌చెరువులోను, చుట్టుప్రక్కల గల పరిశ్రమలను మండలి క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నది.

6. గౌరవ సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం, కె అండ్ ఎస్ (కూకట్‌పల్లి, సనత్‌నగర్)నుండి శుద్ధి చేసిన వ్యర్థాలను అంబర్‌పేటలో మెయిన్ సీవర్‌కు కలిపే 18 కి.మీల పైప్‌లైన్ ప్రాజెక్ట్‌ను హెచ్‌యండబ్లుఎస్ అండ్ ఎస్‌బి చేపట్టి 2006, డిసెంబరులో పూర్తిచేసింది.

7. గౌరవ సుప్రీంకోర్ట్, గౌరవ హైకోర్ట్ ఆదేశాల ప్రకారం హెచ్‌ఎండబ్లుఎస్ అండ్ ఎస్‌బి మెదక్ జిల్లాలోని 20 గ్రామాలకు త్రాగునీటిని సరఫరా చేస్తున్నది.

8. పటాన్‌చెరు, చుట్టుప్రక్కల ప్రాంతాలలో పర్యావరణ నాణ్యతను మరింత మెరుగుపరచడానికిగాను, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఒక సంయుక్త

కార్యాచరణ ప్రణాళికను గౌరవ సుప్రీంకోర్ట్‌కు సమర్పించాయి. గౌరవ సుప్రీం కోర్ట్ కార్యాచరణ ప్రణాళికను ఎండార్స్ చేసి, కార్యాచరణ ప్రణాళికను అమలుపరచవలసిందిగా మండలిని ఆదేశించింది.

9. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ సంయుక్త కార్యాచరణ ప్రణాళికను పాటించవలసిందిగా కామన్ ఎఫ్లుయింట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు, సభ్యత్వంగల పరిశ్రమలకు ఆదేశాలను జారీ చేసింది. మండలి కార్యాచరణ ప్రణాళిక అమలును సమీక్షిస్తున్నది

10. ప్రభుత్వం, మండలి చేపట్టినపై చర్యలవల్ల పటాన్‌చెరు, చుట్టుప్రక్కల ప్రాంతాలలో పర్యావరణ నాణ్యతలో గణనీయ మెరుగుదల ఉంది.

శ్రీ వి. భూపాల్ రెడ్డిః ఇది ముఖ్యమైన సమస్య. పటాన్‌చెఱువు మండలంలో సర్వ సభ్య సమావేశం అయి, అప్పుడేగ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వారందరూ చెప్పిన ఆవేదన, దాని మీద పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారితో చెప్పడం జరిగింది. రెండు నెలల క్రితమే మీటింగ్ జరిపాము. ప్రజల సమస్యల గురించి తెలుసుకున్నాము. ప్రభుత్వం వారు ఇండస్ట్రీ వారితో కలిసి సమస్య ఏ విధంగా పరిష్కరిస్తారని అంటే, దానికిగాను ఏ చర్యా తీసుకోలేదు. సుప్రీంకోర్ట్ డైరెక్షన్ మీద నీరు ఇచ్చిన మాట వాస్తవం. మళ్లీ మొన్న వాటర్‌బోర్డ్ డిపార్ట్‌మెంట్ వారు అన్ని గ్రామాలకు నోటీసులు ఇచ్చారు. రు.1.20 లక్షలు ఒక గ్రామం కట్టాలి, మరొక గ్రామం రు.1.20 లక్షలు కట్టాలి. ఈ విధంగా 10 గ్రామ పంచాయితీలకు నోటీసులు ఇవ్వడం జరిగింది. డబ్బు కట్టకపోతే కనెక్షన్ కట్ చేస్తామని చెప్పారు. కొద్ది రోజుల్లో పేమెంట్ చేస్తారని నేను వారిని రిక్వెస్ట్ చేశాను. ఆ పేమెంట్ సంగతి ఏమిటి? వారికి నీరు వచ్చే విధంగా చూడండి. పొల్యూషన్ ప్యాట్రోలింగ్ పనులు పరిశ్రమ చూడడం లేదు. దానివల్ల పొల్యూషన్ ఉంది. ఎయిర్ పొల్యూషన్, డస్ట్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్ ఉంది. నిజంగా పాశమైలారం, ఇస్నాపూర్ గ్రామాలు చూస్తే ఏడుస్తాము. తమరు ఒక్కసారి విజిట్ చేయండి. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఒక్కసారి అక్కడ విజిట్ చేయమంటున్నాను. ఈ మూడు, నాలుగు గ్రామాల మీద శ్రద్ధ తీసుకొని అధికారులకు ఏమైనా ఆదేశాలు ఇచ్చారా? లేదంటే, ఈ మంచినీరు, కాలుష్య వ్యవస్థకు సంబంధించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

( అంతరాయం )

శ్రీ చుక్కా రామయ్యః స్వీడన్ నుండి ముగ్గురు సైంటిస్టులు ఈ ప్రాంతాలను పర్యటించారు. నక్కవాగు, ఇసుకవాగు, మంజీర ఈ మూడు వారు పరిశీలించిన తరువాత జూలై6వ తేదీ రిపోర్ట్ సబ్మిట్ చేశారు. సదరు రిపోర్ట్ ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

శ్రీ ఆర్. సత్యనారాయణః గౌరవ మంత్రి గారు చెప్పిన సమాధానం అక్కడి వాస్తవాలకు విరుద్ధంగా ఉంది. అక్కడ సామూహిక విష ప్రయోగం జరుగుతోంది. అక్కడున్న జలవనరులంతా విషపూరితమయ్యాయి. భూగర్భజలాలు విషపూరితమయ్యాయి. చెడిపోయిన బోర్లకు ఎఫ్లుయంట్స్ ప్రవేశపెడుతున్నారు. పి.ఇ.డి.ఎల్.,లో ఎఫ్లుయంట్స్ ఫీడ్ జరగడం లేదు. అవన్నీకూడా నక్కవాగులో కలుస్తున్నాయి. నక్కవాగు మంజీరలో కలుస్తోంది. మంజీర నీరు, మెదక్‌లోనూ, నిజామాబాద్‌లోనూ కొన్ని గ్రామాల వారు త్రాగుతున్నారు. విషపూరితమైన నీరు. శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం, జల కాలుష్యం మొదలగువాటివల్ల లక్షలాదిమంది వారి ఆదాయాల్లో 25 శాతం వరకూ వైద్యం మీద ఖర్చు పెట్టే దుస్థితి ఉంది. ఇది సీరియస్ ప్రాబ్లమ్. ఒక రకమైన సామూహిక విష ప్రయోగం జరుగుతోంది. లక్షలాది మంది మీద

జరుగుతోంది. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఒక హౌజ్ కమిటిని ఈ అంశం మీద వేసి లక్షలాది మంది ప్రాణాలను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు: చాలా కూలంకషంగా, ఎలాబరేట్‌గా రిప్లయి ఇచ్చాము. జనరల్‌గా, ముఖ్యంగా కాలుష్యం మూడు రకాలు: 1. శబ్ధకాలుష్యం 2. వాయు కాలుష్యం 3. జల కాలుష్యం. నా దగ్గర పట్టిక ఉంది. డా. రాజశేఖరరెడ్డి, ముఖ్యమంత్రిగారు ఏరికోరి ఈ పోర్ట్‌ఫోలియోను నాకు అప్పచెప్పారు. వాయు కాలుష్యాన్ని మైక్రో గ్రాన్స్‌తో కొలుస్తాము. ఆర్.ఎస్.పి.ఎం 100 వరకూ ఉండవచ్చు. కానీ ఇప్పుడు 42 మాత్రమే ఉంది. టిఎస్‌పియం., 200 వరకూ ఉండవచ్చు, అది ఇప్పుడు 144 ఉంది. ఎస్.ఓ2 – 80 వరకూ ఉండవచ్చు. కానీ 17 వరకూ ఉంది. ఎస్.ఓ.ఎక్స్., 80 వరకూ ఉండవచ్చు. కానీ 20 వరకూ ఉంది. జల కాలుష్యం పి.హెచ్ అనేది 6.5 నుండి 8.5 వరకూ ఉండవచ్చు. 2004లో ఇది 7.4లో ఉంది.2005లో 7.3కి వచ్చింది. టి.డి.ఎస్., 2,000 వరకూ ఉండవచ్చు. 2004లో 1,850 ఉంది, 2007లో గణనీయంగా తగ్గింది. 545కి వచ్చింది. టోటల్ హార్డ్‌నెస్ 600 వరకూ ఉండవచ్చు.
ఉ.11.50

చాలా ఎక్కువగా ఉండేది. 2007లో 200లకు తగ్గించాము. ఫ్లోరైడ్‌ని వెయ్యి వరకు తగ్గించాము. 2004లో 728ఉంటే, ప్రస్తుతం అది 2007లో అది 105కి తగ్గింది. సల్ఫేట్ 400వరకు ఉండవచ్చు. అది 170 వరకు 2004 వరకు ఉండేది. 2007లో అది 84 వరకు తగ్గింది. ధ్వని కాలుష్యం డెసిబెల్స్‌లో ఉంటుంది. అది 75 వరకు ఉండవచ్చు. 2005లో 72 డెసిబెల్స్ ఉండగా అది 2007లో 69 డెసిబెల్స్‌కి తగ్గింది. బాగా తగ్గాయి. ఇప్పుడు కాలుష్యానికి గురైన గ్రామాలకు వాటర్ సప్లై ఆపారని చెప్పారు. కానీ ఆపలేదు. వాటర్ సప్లై కోసం ప్రతి నెల రూ.2.15 లక్షలు మునిసిపాలిటీలకు చెల్లించడం జరుగుతోంది. ఒకవేళ ఇటీవల చేసినట్లు తెలిస్తే I will certainly take action.

సభ్యులు చుక్కా రామయ్య గారు మాట్లాడుతూ, సుప్రీం కోర్టు సంయుక్త కార్యాచరణ కార్యక్రమం ప్రకారం నక్కవాగు, రాజుపల్లి, మంజీర వాటర్ షెడ్‌లను దృష్టిలో ఉంచుకొని అమలు చేయాలని ఆదేశించారు. ఆ ఆదేశాలను మేము అమలు చేస్తాము.

MR.CHAIRMAN: Now Question Hour is over.

శ్రీ ఆర్. సత్యనారాయణ: గౌరవ మంత్రిగారు ఒక పర్యాయం కాలుష్యం బారిన పడిన ప్రాంతాలను సందర్శించి, స్థానికంగా ఉన్న వారితో అన్ని విషయాలను మాట్లాడాలని కోరుతున్నాను. గౌరవ సభ్యులందర్నీ ఆ ప్రాంతానికి పిక్‌నిక్‌గా తీసుకువెళ్లాలని కోరుతున్నాను. గౌరవ సభ్యులందర్నీ తసుకువెళ్లి చూపిస్తే బాగుంటుంది. గౌరవ మంత్రి గారు వివరాలు చెపితే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు : తప్పకుండా వారు వస్తానంటే పిక్‌నిక్ ఏమిటి హనీమూన్ కూడా తీసుకు వెళదాము.

శ్రీ ఆర్. సత్యనారాయణ : గౌరవ ముఖ్యమంత్రి గార్ని హౌజ్ కమిటి వేయాల్సిందిగా కోరుతున్నాను.

## ప్రత్యేక ప్రస్థావన
## ఎస్‌సి., ఎస్‌టిలకు నోడల్ ఏజన్సీల ఏర్పాటు గురించి

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, రాష్ట్రంలో గత 60 సంవత్సరాలుగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పేద ప్రజలను అభివృద్ధి చేయాలనే కాంక్షతో రాజ్యాధికారంలోకి వచ్చిన అనేక రాజకీయ పార్టీలు, ముఖ్యంగా పేద వర్గాల్లో ఉన్న దళితులు, రాష్ట్రంలో ఉన్న రెండు కోట్ల మంది దళితులు 60 సంవత్సరాలుగా అన్ని ప్రభుత్వాల దగ్గర మొరపెట్టుకొంటున్నారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం ఈ రాష్ట్రంలోని దళితులను చీల్చింది. ఆనాడు ఉన్న ముఖ్యమంత్రి గారు దళితుల అభివృద్ధికి చేస్తున్నటువంటి ప్రణాళికలను తప్పు పట్టి, దళితులను నిట్టనిలువుగా చీల్చిన చరిత్ర ఈ రాష్ట్రంలో ఏర్పడింది.

(అంతరాయం)

MR.CHAIRMAN : Here me. You are not following as to what I said. I have permitted Special Mention today. What is the problem for you? He got permission from the Chair. Let him tell.

శ్రీ జూపూడి ప్రభాకరరావు: రాజకీయనాయకులకు వాస్తవాలను అంగీకరించడానికి ధైర్యం చాలా ఉండాలి. ఇది దేశం మొత్తం కోడై కూస్తున్న సబ్జక్టు. దళితలందరూ ఈ రాష్ట్రంలో గత 20 సంవత్సరాలుగా ఒక సబ్జక్టును అడుగుతున్నారు. మహారాష్ట్ర తరహా నోడల్‌ఏజన్సీ ఒకటి ఈ దేశంలో ఉంది. కేంద్రంలో ఉన్న అన్ని రాజ కీయపార్టీలు, అప్పట్లో ఉన్న ప్రధాన మంత్రులు, దళితులో ఉన్న ఒక సెక్షన్సని అనేక డిపార్ట్‌మెంట్స్‌గా వారికి ఇస్తున్న జనాభా ప్రకారం

ఒక నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయండి, స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ పెట్టండి, దళితులని అభివృద్ధి చేయడానికి ఆ ఎస్.సి.పి లోని డబ్బు వినియోగించండి ఆ విధంగా దళితులకోసం ప్రణాళికలను తయారుచేయండని అడిగిన ప్పుడు కేంద్రం ఒప్పుకొన్నది. ఈ దళితులకు ఒక ఆదర్శంగా, ఒక అద్దం లాగా కనిపిస్తున్న మహారాష్ట్ర దాన్ని యింప్లిమెంట్ చేయడం, ఆ క్రమంలో ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా ఈదళితు ఉద్యమాలు రావడం, దళిత ఉద్య మాలు ఈ అభ్యర్థులను గత పది పదిహేను సంవత్సరాల నుండి లేస్తూనే ఉన్నాయి. అయినప్పటికి ఎవరూ పట్టించుకోలేదు. లెఫ్ట్ మిత్రులు కూడా దళితుతో కలిసి ఈ స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ కావాలని అడగడం జరి గింది. మాల మహానాడు ముఖ్యంగా ఫిబ్రవరి 10వ తేదీన విజయవాడలో మూడు లక్షల మంది మాలలతో బహి రంగ సభ పెట్టి, పంచుతానన్నటువంటి 55 లక్షల ఎకరాల భూమిని నిరుపేదలైన దళితులకు ఇవ్వాలని, అదే విధంగా ఈ రాష్ట్రంలో వచ్చిన ఎస్.సి.పి. ఖచ్చితంగా ఇవ్వాలని ముఖ్యమంత్రి గార్ని ఆ బహిరంగ సభలో మేమంతా అభ్యర్థించడం జరిగింది. ఆ తరువాత, ఇటీవల కె.రాజు గార్ని ముఖ్యమంత్రి గారి వద్దకు, అడ్వైజర్ వారి దగ్గరకు, సెక్రెటరీల వద్దకు తీసుకువెళ్లి అనేక ప్రయత్నాలు ఈ స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ గురించి మేము చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. నిన్నటి రోజును ఈ రాష్ట్రంలో చాలా సుదినంగా మేము భావిస్తున్నా ము. దీన్ని మేము ఒక చారిత్రాత్మకమైన అంశంగా భావిస్తున్నాము. నోడల్ ఏజన్సీని జీ.ఓ.నెం. 117ని తీసుకు రావడం జరిగింది స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ తీసుకురావడం, ఒక స్పెషల్ అకౌంట్‌కి అక్కడ ఉన్న డబ్బుని దళితు ల అభివృద్ధికి ఉపయోగించమని కోరడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను. ప్రతి అంశాన్ని పాజిటివ్‌గా తీసుకొని చేస్తున్నాము. ఒక ధర్నా చేయలేని పనిని ఒక డైలాగ్ చేస్తుంది. మన కంటే వెనుక స్వతంత్ర్యం తెచ్చుకొన్న చైనా, జపాన్‌లు ఒక పాజిటివ్ ఆటిట్యూడ్‌తో ముందుకు వెళ్లి అభివృద్ధి చెందిన ఘటనలు ఉన్నాయి. ఆ క్రమంలో

మేము ముఖ్యమంత్రి గార్కి చెప్పడం జరిగింది. దీంట్లో రెండు మూడు అబ్జక్షన్స్‌ని మేము గమనిస్తున్నాము. మీరు జారీ చేసిన జీ.ఓ. ఒక చారిత్రాత్మక అంశం. దళితులు కానీ, లెఫ్టిస్టులు, ఇతర పార్టీల వారు దళితులపై ప్రేమ తో ఉన్న వారు అందరూ తప్పకుండా ప్రస్తావించాల్సిన అంశం ఇది. ఇచ్చిన జీ.ఓ.లోని పేరా నెం .5లో అన్ని శాఖలను చేర్చారు. బాగా ఉంది. కానీ అందులో ఫైనాన్స్ సెక్రెటరీ మాత్రం ఈ జి.ఓ. పరిధిలో కనిపించడం లేదు. రాష్ట్ర ఖజానా మొత్తం ఫైనాన్స్ సెక్రెటరీ దగ్గర ఉంటుంది కాబట్టి ఆయనను కాలమ్ 5లో ఉంచాలి. అలాగే చీఫ్ సెక్రెటరీ గార్ని కుడా ఈ కాలమ్‌లో ఉంచాలి. పేరా నెం. 6 the agencies will plan and review the monitoring అనేది ఉంది. ప్లాన్ అనేది మిస్ అయిపోయింది. ప్లాన్ అనేది చేర్చాలని, ఈ క్రమంలో ఈ మూడు అంశాలను దీంట్లో చేరుస్తూ, రాష్ట్రంలోని జిల్లాలు యూనిట్స్‌గా ఉన్నాయి కాబట్టి స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ అయిన, నోడల్ ఏజన్సీ అయినా, ఏదైనా నిర్వీర్యమైపోతోంది. జిల్లాకలక్టర్స్ దీన్ని పట్టించుకోక పోతే, అమల్లోకి వచ్చే విధానం లేదు. కాబట్టి జిల్లా యంత్రాంగాన్ని స్పెషల్ ఏజన్సీలో ఈ నోడల్ ఏజన్సీలోకి బాధ్యులుగా చేయాలని కోరుతున్నాను. ఈ నాలుగు అంశాలు దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా పెద్ద హృదయంతో దళితులు పడుతున్న ఆవేదనను చూశారు. అలాగే లెఫ్టిస్టులు చేస్తున్న ఉద్యమాలను చూశారు. ఏదేమైనా సరే ఈ రోజు దళితులకు చక్కని ప్రజంటేషన్ ఇచ్చేసి, వర్తించే విధానం చేయగల్గితే ముఖ్య మంత్రి గారు నో అనేది లేనట్లు కనిపిస్తున్నది. ఆ క్రమంలో వచ్చిన ఈ జీ.ఒ.గా దీన్ని భావిస్తూ, రెండు కోట్ల మంది దళితుల తరఫున ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గార్కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ నాలుగు పా యింట్లను దీంట్లో చేరిస్తే ఖచ్చితంగా దళితులకు ఈ 50వేల కోట్ల రూపాయలు నోడల్ ఏజన్సీ ద్వారా వచ్చే అవ కాశం ఉంటుంది. అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని ప్రభుత్వం ఈ నోడల్ ఏజన్సీ ద్వారా చేసుకోవచ్చు. ముఖ్య మంత్రిగార్ని మన్నించాల్సిందిగా కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ సరిగా అమలు కావాలి. ఎస్.సి. ఎస్.టి.లకు వారి జనాభా నిష్పత్తిలో 16.2 శాతం ఎస్.సి.లకు, ఆరు శాతం ఎస్.సి.లకు ప్రతి సంవత్సరం ప్లాన్‌లో, ప్రణాళిక ఖర్చులో ఈ దామాషా ప్రకారం, నిష్పత్తి ప్రకారం ఖర్చు చేయాలనే అంశం మొట్టమొదటి సారిగా శ్రీమతి ఇందిరాగాంధీ గారి ఆలోచన మేరకు రూపుదిద్దుకొంది. అప్పటి నుండి వివిధ ప్రభుత్వాలు ఇటు వంటి కార్యక్రమాలు చేసే దిశలో ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ రోజు ప్రత్యేకంగా రాష్ట్రానికి సంబంధించిన కొన్ని దళిత సంఘాలు, దళితులంటే ప్రత్యేకమైన ఆలోచన ఉన్న వివిధ నాయకులు, నాయకత్వం, వివిధ పార్టీల నాయ కత్వం కూడా మనం ఎన్ని అనుకొన్నా ఎక్కడో ఒక చోట మనం అనుకొన్న మేర ఖర్చు కావడంలేదని 789, 796 అనే రెండు హెడ్స్ ఆఫ్ అకౌంట్స్ ప్రత్యేకంగా ఉన్నా, ఆ అకౌంట్స్ మేరకు, దీంట్లో ఖర్చు చేయాల్సిన మొత్తం క్రోడీకరిస్తే, ప్రతి సంవత్సరం దళితులకు ఖర్చు పెట్టాల్సినంత ఖర్చు జరగడం లేదు. ఎంతో కొంత తగ్గుతోంది.
మ. 12.00

కాబట్టి ఒక నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేశాము. దాని ద్వారా ప్రతి రెండు మాసాలకు ఒక సారి బడ్జెటుకు సంబంధించిన , ప్రణాళికకు సంబంధించిన ఖర్చును మానిటర్ చేసి ఎక్కడెక్కడైతే డిపార్ట్‌మెంట్స్‌లో ఖర్చులు తగ్గుతున్నాయో వాళ్లకు, అలాగే బాగా ఖర్చు పెడుతునన్న డిపార్టుమెంట్సుకు అదనంగా ఖర్చు పెట్టడానికి అవకాశాలు ఇప్పించాలన్న ఒక ఆలోచన మేము చేశాము. సి.ఎమ్. లెవెల్‌లో ఒక ఎపెక్స్ బాడీని ఏర్పాటు చేసి ప్రతి 6 మాసాలకు ఒకసారి రివ్యూ చేస్తే సరిపోతుందని. ఆ విధంగా ఆలోచించి ఆ విధంగా ఒక ఎపెక్స్ బాడీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఎపెక్సు బాడీ 6 నెలలకు ఒకసారి మీట్ అయితే

తగు విధమైన ఫలితాలు రావని, కాబట్టి ఒక నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేయవలసిందిగా దళిత సంఘాలు, వివిధ పార్టీల వారు అడిగినప్పుడు మేము సరేనని అందుకు ఒప్పుకున్నాము.

అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం . దీనిని అంటే మా ప్రభుత్వాన్ని ఇందిరమ్మ రాజ్యం అని అందరూ అంటున్నారు. ఇందిరమ్మ పేరు చెబితేనే దళితులకు ఒక ప్రత్యేకమైన స్ఫూర్తి కలుగుతుంది. దళిత జనోద్ధరణ, అభ్యున్నతి ఇందిరమ్మ వారికి నేర్పిన విద్య. ఈ ప్రభుత్వం నూటికి 150 పాళ్లు 200 పాళ్లు దానికి కట్టుబడి ఉంది. కాబట్టి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాలు చేయవలసిన అవసరం ఉంది. అవన్నీ కూడా ఈ రోజు కేవలం మాటలలోనే గాక చేతలలో చూపించ వలసిన బాధ్యత మా మీద ఉంది. మేము ఈ కార్యక్రమాలను తప్పనిసరిగా చేయడం కోసం ఒక ఎథిక్స్ బాడీని వేయడమే కాకుండా , నోడల్ ఏజెన్సీ కావాలని చెప్పి సభ్యులు అడిగినప్పుడు షెడ్యూలు కులాలకు సంబంధించిన ఒక నోడల్ ఏజెన్సీని, షెడ్యూల్డు తెగలకు సంబంధించి మరొక నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేయడం జరిగింది. షెడ్యూల్డు కులాలకు సంబంధించిన ఏజెన్సీకి ఆ శాఖకు సంబంధించిన మంత్రి అధ్యక్షతన , షెడ్యూల్డు తెగలకు చెందిన నోడల్ ఏజెన్సీకి ఆ శాఖకు సంబంధించిన మంత్రి అధ్యక్షతన ఏజెన్సీని ఏర్పాటు చేసి జీవో నెం . 117 డేటెడ్ 05-11-2007 న సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఈ జీవో ప్రకారం such of those departments which are not in a position to incur expenditure proportionate to the allocation, the Nodal agency shall have the power to repatriate the amounts to every needy department which have schemes benefiting Scheduled Castes and Scheduled Tribes. ఏ డిపార్టుమెంట్ వారు ఖర్చు పెట్టలేకుండా ఉన్నారో ఆ డిపార్టమెంటుకు సంబంధించిన ఖర్చును కూడా ఏ డిపార్టుమెంట్ వారు బాగా ఎక్కువగా ఖర్చు పెడుతున్నారో వారికి ఇచ్చి మొత్తం మీద షెడ్యూల్డు కలాలకు, తరగతులకు సంబంధించిన 16 శాతం, 6 శాతం ఖర్చు దాటే విధంగా ఏర్పాటు చేస్తున్నాం. ఈ ప్రభుత్వం తప్పనిసరిగా వారి అభ్యున్నతికి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటుందని రుజువు చేస్తాము.

మహారాష్ట్రలో జీవోలు బాగానే ఇచ్చారు. కాని ఇంకా వాటిని ఇంప్లిమెంట్ చేయలేదు. ఆ విధంగా ఇంప్లిమెంట్ చేయడంలో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని వారు అంటున్నారు. కాబట్టి ఇక్కడ మన రాష్ట్రంలో అటువంటి ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా నోడల్ ఏజెన్సీలు మంత్రి గారి ఆధ్వర్యంలో ఇప్పటి నుంచి పని చేస్తాయి. ఇక నుండి సిఎమ్ ఆధ్వర్యంలో ఎథిక్స్ బాడీని ఏర్పాటు చేశాము. నా అధ్యక్షతన ప్రతి 6 మాసాలకు ఒకసారి రెవ్యూ ఏర్పాటు చేయడం జరుగుతుంది. We will take commitment. మళ్లీ మేము పునరంకితం అవుతాము. ఎంతటి వ్యయ ప్రయాసలకు అయినా ఓర్చి షెడ్యూల్డు కులాలు, తరగతుల అభ్యున్నతికి వారికి ఎలకేట్ చేయవలసిన నిధులు ప్లానింగ్ కమిషన్, కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు మరింత ముందుకు పోయేందుకు ప్రయత్నం చేస్తున్నాం . ముందుకు పోవడంలో ఎక్కడా కూడా ఏ మాత్రం మేం వెనుకకుపోయేది లేదని సవినయంగా మనవి చేస్తున్నాను.

వివిధ రకాల పనులు ఉన్నాయి. ఉదాహరణకు హౌసింగ్ ప్రోగ్రామ్‌ను తీసుకుందాం . అందులో సాచ్యురేషన్ అనే కాన్సెప్ట్ లో పేదవాడు అయిన ప్రతి ఒక్కడికీ ఇళ్లు కట్టించాలనే ప్రక్రియలో భాగంగా నిధులు ఇస్తున్నాం . జనరల్‌గా షెడ్యూల్డు కులాలకు సంబంధించి లెక్కలు చూసుకుంటే వివిధ జిల్లాలలో 30 నుంచి 35 శాతం షెడ్యూల్డు కులాలకు నిధులు ఇస్తున్నాం.

అధ్యక్షా, షెడ్యూల్డు కులాలకు సంబంధించిన భూములు 20 లేక 30 సంవత్సరాల క్రితం ఇచ్చిన భూములు కూడా ఇంకా ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోకపోతే స్థితిలోనే ఉన్నాయి. వాటిని అభివృద్ధి పరచే నిమిత్తం ఇప్పుడు రూ. 500 కోట్లతో ప్రత్యేకంగా ఇందిరా ప్రభ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికే దానిపై రూ. 220 కోట్లపై చిలుకు ఖర్చు పెట్టడం జరిగింది. మిగిలిన దానిని భూములను అభివృద్ధి చేయడానికి ఖర్చు చేయాలని మేము అనుకున్నాము. ఇంతలో సోనియా గాంధీ గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ పథకం ఇప్పుడు రాష్ట్రంలో 19 జిల్లాలలో అమలు జరుగుతోంది. మిగిలిన జిల్లాలలో ఏప్రిల్ మాసం నుంచి అమలు జరుగుతుంది.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతులతోబాటు మిగిలిన కులాలకు చెందిన బీద వారికి ఇచ్చిన భూములను అభివృద్ధి చేయడం కోసం ఇచ్చిన డబ్బు జాతీయ ఉపాధి హామీ పథకంలో వాడుకోవడానికి అవకాశం వచ్చినప్పటికీ మేము వాడుకోలేదు. ఇందిరా ప్రభకు సంబంధించిన ఈ రూ. 50 కోట్ల డబ్బు ఖర్చు పెట్టవలసిన అవసరం లేదని ఊరుకోనూలేదు. కానీ దానిని భూమి అభివృద్ధికోసం కాకపోయినా, అభివృద్ధి చెందిన భూమికి నీటివసతులు కల్పించడం కోసం అంటే బోర్ వెల్స్‌కూ, బోర్ వెల్స్‌కు ఎలక్ట్రిఫికేషన్ ఇప్పించడానికి , మోటర్సు, పంప్ సెట్స్‌ను పెంచే విషయంలో ప్రత్యేకంగా ఖర్చు పెట్టి , అభివృద్ధి చెందిన భూముల్లో వీలుంటే 2 పంటలు వేసుకోవడానికి షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతుల వారికి అవకాశం ఇవ్వడం జరుగుతోంది.

మేం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయింది. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 3 విడతలుగా నాలుగున్నర లక్షల ఎకరాల భూములు పేదలకు పంచే కార్యక్రమం చేశాం. ఈ నెల మరో లక్షన్నర ఎకరాల భూమిని పంచాలని నిర్ణయించుకున్నాం. కానీ పరిపాలనా పరమైన ఇబ్బందుల వల్ల, అసెంబ్లీ , కౌన్సిల్ ఈ నెల 19 వ తేదీ వరకూ జరుగుతాయి కాబట్టి ఆ తేదీని పోస్ట్‌పోన్ చేయవలసి వస్తున్నది. మరో 15 లేక 20 రోజులలో మళ్లీ ఒక తేదీని అనుకుని మూడు విడతలుగా ఇచ్చిన ఈ నాలుగున్నర లక్షల ఎకరాల భూమి కాకుండా 4 వ విడతగా మరో లక్షన్నర ఎకరాల భూమిని పేదలకు ఇచ్చే కార్యక్రమం చేయడం జరుగుతుంది. మొత్తం మీద ఈ 4 సంవత్సరాల కాలంలో 6 లక్షల ఎకరాల భూమిని పంచడం జరుగుతుంది.

అదీగాక కేంద్ర ప్రభుత్వం, షెడ్యూల్డు తరగతులకు సంబంధించిన ఫారెస్టు ఏరియా ఎక్కడెక్కడైతే ఉందో అక్కడ వారి అధీనంలో వున్న భూములు 10 ఎకరాలు ఉంటే వాటిని రెగ్యులరైజ్ చేసే విధంగా చట్టం పాసాన్ చేయడం జరిగింది. ఇంకా దానికి సంబంధించి రూల్సు రాలేదు. అయినా కూడా మేము ఊరుకోవడం లేదు. ఆ చట్టాన్ని బేస్ చేసుకుని , జనరల్‌గా చట్టం అమలు చేయడానికి అవసరమైన మేరకు పరిపాలనా పరమైన చర్యలు తీసుకోవడం, ప్రత్యేక అధికారులను అపాయింట్ చేసుకోవడం, అటువంటి భూములను సర్వే చేయించడం జరుగుతుంది. 2 లేక 3 నెలలో రూల్సు వస్తాయంటున్నారు. అవి రాగానే ఏ మాత్రం ఆలశ్యం లేకుండా షెడ్యూల్డు తెగలకు సంబంధించిన 4 లక్షల ఎకరాల అటవీ భూములను ఎక్కడ ఎవరి అధీనంలో ఉన్నాయో అక్కడ వారికే పంచే ప్రయత్నాలు చేస్తున్నాం.

ఎప్పుడూ జరగని విధంగా పేద వర్గాల వారికి , షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతుల వారికి పెద్ద ఎత్తున

భూములను ఈ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతోంది. ఇది కేవలం ఒక ఎకనమిక్ యాక్టీవిటీయే కాదు, అదనంగా ఆదాయం రావడం మాత్రమే కాదు. భూమి ఉండటం అన్నది ఉండటం గౌరవం, హక్కు. నేను ఒక భూస్వామిని అని అనిపించుకోవడం వల్ల ప్రతి ఒక్కరికీ ఒక ఆత్మ తృప్తి ఉంటుంది. నాకు ఉండటానికి భూమి ఉంది, పని చేసుకోవడానికి నాకు సొంత భూమి ఉంది అనే తృప్తి ఉంటుంది. ఒక గౌరవం ఉంటుంది. అది ఒక సోషల్ స్టేటస్ సింబల్. అటువంటి గౌరవాన్ని వారికి కల్పించడంలో మేము ఏ మాత్రం వెనుకకుపోము. ఈ ప్రభుత్వం ఎన్ని రకాలలుగా కష్టపడినా, ఎన్ని రకాల ఇబ్బందులు పడినా ఆ విధంగా వారికి ఒక గౌరవాన్ని కల్పిస్తామని తెలియజేస్తున్నాను. ప్రజల సంక్షేమం విషయంలో ఎక్కడా కూడా వెనుకకు పోయే సమస్యేలేదు. పేదల సంక్షేమ ప్రభుత్వం ఇది. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతుల వారికి 16 శాతం 6 శాతం ఉన్నా కూడా వారికి సంక్షేమం నిమిత్తం ఖర్చు పెట్టడంలో 30 శాతం, 35 శాతం, 40 శాతం చెందే విధంగా సాచ్యురేషన్ కాన్సెప్ట్‌లో తీసుకున్నాం.

ఇక ఇందిరమ్మ పథకాలు అంటే, ఇళ్లు నిర్మించడం ఒక్కటే కాదు పెన్షన్స్ విషయంలో కూడా మేము ప్రధాన అంశంగా తీసుకున్నాము. మేము అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రంలో 16 లక్షల పెన్షనర్సుకు పెన్షన్సు ఇచ్చేవారు. మేం అధికారంలోకి వచ్చిన మొదటి రెండు సవరత్సరాలలో మరొక 3 లక్షల మందికి పెన్షన్సు ఇచ్చాము. అంటే, ఇప్పుడు మొత్తం రాష్ట్రంలో 19 లక్షల మందికి పెన్షన్సు ఇస్తున్నాం. ఇందిరమ్మ మొదటి విడతలో 11 లక్షల మందికి పెన్షన్సు ఇచ్చే ఏర్పాటు చేయడం జరిగింది. రెండవ విడత మరో 15 లక్షలు ఇచ్చే ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపు 45 లక్షల మందికి ఈ రోజు పెన్షన్సు ఇస్తున్నాం.

మ.**12.10**

ఇందిరమ్మ మూడవ విడతలో వచ్చే సంవత్సరం మరో 15 లక్షల మందికి ఇవ్వబోతున్నాం. దానితో దాదాపు 60 లక్షల మందికి వచ్చే సంవత్సరం నుంచి పెన్షన్స్ ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం . ఆంధ్రప్రదేశ్‌లో తప్ప మొత్తం భారతదేశంలోనే ఎక్కడా ఇన్ని పెన్షన్స్ ఇవ్వడం లేదు. మేం అధికారంలోకి వచ్చేటప్పటికి పెన్షన్ క్రింద ఇచ్చే డబ్బు నెలకు రు. 50 మటుకే ఇచ్చేవారు. అది కూడా కొన్ని వర్గాల వారికి మాత్రమే ఇచ్చేవారు. విడోస్‌కురు. 50 మరియు వృద్ధులకురు. 75 చొప్పున మాత్రమే ఇచ్చేవారు. మేం అధికారంలోకి వచ్చాక రు. 50, రు. 75 కాకుండా వాటిని రు. 200లకు పెంచడం జరిగింది. ఇంతకుముందు ఏ మూడు మాసాలకో, ఆరు మాసాలకో లేక జన్మభూమి కార్యక్రమం జరిగినప్పుడు ప్రేక్షకులు లేకపోవడం వల్ల ఆ ప్రేక్షకుల కోసం ఇచ్చేవారు. అలా ఒక గ్రామంలో ఏ ముప్పై మందికో లేక నలభై మందికో మాత్రమే ఇ చ్చేవారు. ఆ గ్రామంలో వితంతువులు, వృద్ధులు, వికలాంగులు చాలా మంది ఇంకా పెన్షన్లు కావాలని ఎదురు చూసే వారికి ఆ 30, 40 మందిలో ఎవరైనా చనిపోతే ఆ ఖాళీలో ఇస్తామని అధికారులు చెప్పడం వల్ల పెన్షన్లు ఆశించేవారు ఆ 30, 40 మంది ఇళ్లకు వెళ్లి ఖాళీలు ఎప్పుడు ఏర్పడతాయా అని ఎదురు చూసే దౌర్భాకరమైన పరిస్థితులుండేవి. మేం అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామానికి సంబంధించి వితంతువులు, వృద్ధులు, వికలాంగులు మొదలైన వారందరికీ సాచురేషన్ కాన్‌సెప్ట్ ప్రాతిపదికన అర్హులైన వారు ఎంత మంది వుంటే అంతమందికి, వంద కాదు, రెండు వందలుకాదు, మూడు వందలు కాదు ఇలా ఎంతమంది అర్హులైన వారుంటే వారందరికీ ఇప్పించే ఏర్పాటు చేశాం. ఇది ఇంతకుముందు ఎప్పుడైనా జరిగిందా అని అడుగుతున్నాను. అధ్యక్షా, ఇది సంక్షేమ రాజ్యం. మరీ ముఖ్యంగా పేద వర్గాలు, బలహీన వర్గాల వారికి ఎక్కడ ఏ విధమైన మేలు చేసే అవకాశముంటే

ఆ అవకాశాన్ని వినియోగించుకునే ప్రయత్నం చేస్తున్నాం. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతులు మరియు వెనుకబడిన తరగతులకు చెందిన బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను పూర్తిగా ఫిలప్ చేసే ప్రయత్నం చేశాం. దాదాపు అన్నీ పూర్తి చేశాం. ఏ రెండువందలో లేక నాలుగువందలో మాత్రం బ్యాలన్స్ వుంటాయి. బ్యాక్‌లాగ్ వేకెన్సీలు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఐడెంటిఫై చేసి ఎప్పటికప్పుడు ఫిలప్ చేసే ఏర్పాటు చేస్తున్నాం. ఈ మధ్య కాలంలో షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి ప్రత్యేకమైన మేళ్లు ఇంకా చేయాలన్న ఉద్దేశంతో, ఎంత చేసినా ఇంకా కొంత చేయడానికి అవకాశం వుందేమోనన్న ఉద్దేశంతో పశుక్రాంతి కార్యక్రమాన్ని మొదలుపెట్టాం. చీఫ్ మినిస్టర్ ప్రత్యేక ప్యాకేజీ క్రింద లక్షల రూపాయలు ఖర్చు పెట్టి పశువులను ఇతర రాష్ట్రాల నుండి తీసుకొస్తున్నాం. మామూలుగా మన లోనింగ్ ప్రోగ్రామ్ క్రింద పశువులను పక్క జిల్లాల నుంచో లేక పక్క తాలూకాల నుంచో తెచ్చి ఇస్తుంటాం. కాని ఈ పశుక్రాంతిలో ఇతర రాష్ట్రాల నుంచి అంటే ఆవులనుకర్నాటక, తమిళనాడు నుంచి, గేదెలను హర్యానా, పంజాబ్ రాష్ట్రాల నుంచి తెచ్చే ఏర్పాటు చేసి మంచి సంకర జాతి పశువులను ఇప్పించే ఏర్పాటు చేస్తున్నాం. ఒక దురదృష్టకరమైన విషయమేమంటే మన రాష్ట్రంలో మంచి సంకర జాతి పశువుల సంఖ్య మనకు స్వాతంత్ర్యం వచ్చిన ఈ 50, 60 సంవత్సరాల కాలంలో కూడా కేవలం, 15,16 శాతం మటుకే వుంది. సంకర జాతి పశువు అయితే తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వస్తుందన్న వుద్దేశంతో ఒక్కో సంవత్సరం లక్ష పశువులను తీసుకొచ్చే విధంగా ఈ సంవత్సరం లక్ష పశువులు, వచ్చే సంవత్సరం మరో లక్ష పశువులు తీసుకొచ్చే ఏర్పాటు చేస్తున్నాం. ఈ పశుక్రాంతిలో 90 శాతం వరకు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతుల వారికే ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఈ సంకర జాతి పశువు ఒక్కొక్క దాని కోసం మూడు సంవత్సరాల ఇన్సూరెన్స్‌తో కలిపి రు. 35 వేలు ఖర్చయితే అందులో రు. 15 వేలు పూర్తిగా సబ్సిడీగాను, మిగిలిన రు.20 వేలు బ్యాంకులోన్ క్రింద టైయప్ చేసి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం. ఆ వ్యక్తికి అదివరకే పొలం వుంటే సరేసరి. లేకపోతే పావు ఎకరమో, అర ఎకరమో నీరిప్పించే ఏర్పాటు చేసి బోరు బావులు లేకపోతే బోరు ఇప్పించి గడ్డి పెంచుకునే విధంగా ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రెండు పశువుల ద్వారా ఆదాయం వచ్చే ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నాం. ఎన్నడూ లేని విధంగా మేం చేస్తున్నాం. నేనను ఒక్కటే మనవి చేసున్నాను.

ఈ ప్రభుత్వం పూర్తిగా పేద వర్గాలకు సంబంధించిన ప్రభుత్వం.......బలహీన వర్గాలకు సంబంధించిన ప్రభుత్వం.....దళితులకు సంబంధించిన ప్రభుత్వం.... వారికి సంబంధించి ప్రతి మేలు చేయడానికి ఎక్కడ వీలుంటే అక్కడ టార్చ్ వేసుకొని చూస్తున్నాం. భూతద్దం వేసుకొని చూస్తున్నాం. ఎక్కడెక్కడ ఏ మేలు చేయడానికి అవకాశముందో ప్రతి నిత్యం అటువంటి అవకాశాన్ని వాడుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాం.

ఈమధ్య ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని ప్రారంభించాం. చాలా చోట్ల పేద వర్గాల వారు గుండె, కిడ్నీ, క్యాన్సర్ మెదడు లాంటి ఆపరేషన్లు, ప్రమాద వశాత్తూ కాలిపోయిన సందర్భాలలో వాటికి చేయించుకోవలసిన ఆపరేషన్లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాని, టీచింగ్ ఆసుపత్రుల్లో కాని చేసే పరిస్థితులు లేనందువల్ల ప్రైవేటు ఆసుపత్రుల్లో లక్ష రూపాయలు, రెండు లక్షల రూపాయలు ఖర్చు చేసి చేయించుకోలేక.... అలా చేయించుకోవడానికి అప్పులు దొరకక...... దొరికినా జబ్బు నయమైన తరువాత ఆ అప్పులు తీర్చుకోలేక సతమతమై అప్పుల్లో మునిగిపోతున్న వారి సమస్యలను పరిష్కరించడంలో ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించకుండా అలాంటి వారి కోసం ఆరోగ్యశ్రీ అనే ఆరోగ్య బీమా పథకాన్ని ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి ముందుగా శ్రీకాకుళం, మహబూబ్ నగర్, అనంతపూర్ ఈ మూడు జిల్లాలో ప్రారంభించి దాదాపు ఏడు వేల

మందికి పైగా సహాయాన్ని అందించి ఆపరేషన్లు చేయడంతో వారు ఎంతో సంతోషంగా వున్నారు. అనారోగ్యకరమైన పరిస్థితులు తలెత్తినప్పుడు వారి కుటుంబసభ్యులు ఆపరేషన్లు చేయించుకోలేక వాళ్ల కళ్లముందే చావటానికి సిద్ధమవుతున్న ఇబ్బందికర పరిస్థితుల్లో వారిని వాళ్ల వూరి నుండి ఆసుపత్రి వరకు ప్రయాణ చార్జీలు, ఆసుపత్రుల్లో భోజనం, మందులు, వసతి మొదలైన వాటి ఖర్చులు చెల్లించడంతో పాటు వాళ్లు తిరిగి వెనక్కు వెళ్లేంత వరకు అయ్యే ఖర్చులలో వాళ్లు ఒక్క రూపాయి కూడా చెల్లించనవసరం లేకుండా తెల్ల రేషన్ కార్డు వున్నవాళ్లకు ఈ ఇన్సూరెన్స్ స్కీం క్రింద ప్రభుత్వమే పూర్తిగా చెల్లించే ఏర్పాటు చేశాం. ఆ విధంగా వైట్ కార్డ్ వాళ్లకు ఒక టికెట్‌గా ఉపయోగపడుతున్నది. ఆ విధంగా ప్రతి నిత్యం ఎక్కడెక్కడ ఏవిధమైన అవకాశాలున్నాయో అటువంటి ప్రతి అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకుంటున్నాం. ఇక రేషన్‌కార్డులు మేం అధికారంలోకి వచ్చే వరకు అర్హులైన వారందరికీ ఇవ్వడం జరగలా. అప్పటికి ఇంకా 20, 30 శాతం మందికి ఇవ్వాల్సి వుండేది. మేం వచ్చేనాటికి రాష్ట్రంలో ఒక కోటి 40 లక్షల మందికి మాత్రమే రేషన్ కార్డులివ్వడం జరిగింది. మేం అధికారంలోకి వచ్చాక మరో 40 లక్షల మందికి రేషన్‌కార్డులివ్వడం జరిగింది. ఇవ్వాళ మొత్తం ఒక కోటి 82 లక్షల మందికి రేషన్‌కార్డులివ్వడం వల్ల రాష్ట్రంలో మొత్తం 82.5 శాతం మందికి రేషన్ కార్డులివ్వడం జరిగింది. ఇంకా మన రాష్ట్రంలో రేషన్ కార్డులు లేని వారి సంఖ్య కేవలం 17.5 శాతం మాత్రమే వుంది. అంతకుముందు రేషన్‌కార్డుల మీద ఇచ్చే బియ్యం, కిరోసిన్ లను అదే పద్ధతిలో కొనసాగించేందుకు ఏర్పాటు చేస్తున్నాం. సంక్షేమంలో మా అంత గట్టిగా ఇదివరకెన్నడూ ఎవరూ చేయడం జరగలేదని చెప్పగలను. ప్రత్యేకంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతుల వారికి ప్రతి నిత్యం వారి యొక్క ఆర్థిక, సామాజిక, విద్యా అభ్యున్నతి లక్ష్యంగా కృషి చేస్తున్నాము. వారి యొక్క విద్యాపరమైన అభ్యున్నతి కోసం చేస్తున్న కృషిలో భాగంగా 600 రెసిడెన్షియల్ స్కూళ్లు వారి కొరకు మరొకఒక వంద జనరల్ రెసిడెన్షియల్‌స్కూళ్లు కలిపి మొత్తం 700 రెసిడెన్షియల్‌స్కూళ్లుండగా వాటిలో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. వాటి అభివృద్ధి కోసం రాబోయే మూడు సంవత్సరాల్లో రు. 1700 కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం. ఈ సంవత్సరం రు. 400 కోట్లు, రాబోయే రెండు సంవత్సరాల్లో మరో రు. 1300 కోట్లు ఖర్చు చేసి వాటిని కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నవోదయ విద్యాలయాల స్థాయిలో నిర్వహించడానికి మరియు అందులో ఆరవ తరగతి నుండి 12వ తరగతి వరకు అంటే జూనియర్ కాలేజీ స్థాయి వరకు పూర్తిగా ఇంగ్లీష్‌మీడియంలో క్లాసులు నిర్వహించేందుకు అవసరమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాం.

మరీ ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తరగతుల వారికి పూర్తిగా మేలు చేయడానికి ఇవ్వాల్టి రోజున ఈ జీవో ఇవ్వడం ద్వారా పునరంకితమవుతాం. ఎట్టి పరిస్థితుల్లోనూ వారికి అందించవలసిన ప్రతి రూపాయి, ప్రతి పైసా వారికి ఇప్పించే ఏర్పాటు చేసి మా ప్రయత్నాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తామని మనవి చేస్తూ సెలవు తీకుంటున్నాను.

మ.12.20

ఛైర్మన్ : చాలా సంతోషం ఈరోజు . Because, business of the House went on very well. అన్ని ప్రశ్నలకు ఫుల్‌గా ఆన్సర్ చేయడం జరిగింది. I thank all of you. House business సవ్యంగా జరిగింది, మీరందరూ కోఆపరేట్ చేశారు. I received four Adjournment Motions.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, సియం గారు మాట్లాడిన దానిపై ఒక క్లారిఫికేషన్ కావాలి.

CHAIRMAN: Veerabhadra rao garu, you are Leader of the Opposition. స్పెషల్ మెన్షన్స్‌కు క్లారిఫికేషన్స్ ఏమీ ఉండవు .

శ్రీ దాడి వీరభద్రరావు : సియంగారు స్టేటుమెంటు ఇచ్చారు. నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేస్తూ జారీ చేసిన జీఓ ను మాకు సర్క్యులేట్ చేసి వుంటే బాగుండేది. నోడల్ ఏజన్సీ ఏర్పాటుకు సంబంధించి కొన్ని క్లారిఫికేషన్స్ అడగదలుచుకున్నాం .

డాక్టర్ వై.యస్ . రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఫైనాన్స్ సెక్రటరీని నోడల్ ఏజన్సీలో పెట్టమని చెప్పాను, పెడుతున్నారు.

ఛైర్మన్ : నిన్న మనం డిసైడ్ చేశాం, వెల్ఫేర్ అంశం వచ్చినపుడు చర్చించవచ్చు .

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, సియంగారు చాలా విషయాలు చెప్పారు. కొన్ని క్లారిఫికేషన్స్ అడగవలసిన అవసరముంది. యస్‌సి, యస్‌టి లకు చెందిన అసైన్‌మెంట్ ల్యాండ్స్ గురించి వారు ఒక్క మాట కూడా చెప్పలేదు. చాలా కవర్ చేశారు, అదంతా బడ్జెటు సెషన్‌లో నే తయారుచేశారు. వారు సభలో వున్నపుడు అడిగితేనే ఏదైనా ఉపయోగకరంగా వుంటుందనే ఉద్దేశ్యంతో క్లారిఫికేషన్స్ అడగదలుచుకున్నాం .

CHAIRMAN : I will certainly allow when the matter comes before this House.

శ్రీ దాడి వీరభద్రరావు : సియం గారు ఎదురుగా వున్నపుడు అడిగితే కొంత ప్రయోజనం కలుగుతుందనే ఆశ సార్.

ఛైర్మన్ : బిజినెస్ ఉన్నప్పుడెల్లా సియంగారు హౌస్‌కు వస్తున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, గతంలో అన్ని ప్రభుత్వాలు యస్‌సి, యస్‌టి లకు అసైన్‌మెంట్ ల్యాండ్ ఇచ్చాయి. నిజంగా ఎంతమంది యస్‌సి, యస్‌టి లు ఆ భూములను ఎంజాయ్ చేస్తున్నారు, వారి తాలూకు భూములు ఎవరైనా అక్రమంగా లేదా అనధికారికంగా కొనుగోలు చేసిన వాళ్లున్నారా? ఆవిధంగా ఎంతమంది ఆ భూములను అనుభవిస్తున్నారు? దానికి సంబంధించిన చర్యలు ఏమైనా తీసుకుంటున్నారా? దానికేమైనా సర్వే చేశారా? ఈ ప్రభుత్వం వచ్చి మూడున్నర సంవత్సరాలు పూర్తి అయింది. ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమంలో యస్‌సి, యస్‌టి లకు న్యాయం చేస్తున్నామని చెప్పారు. యస్‌సి, యస్‌టి లకు హౌసింగ్ స్కీములో యాభై శాతం రిజర్వేషన్ ఉండేది. కానీ ఇప్పుడు

CHAIRMAN :Except Chairman, there will be no mikes.. The subject matter is before the House.

శ్రీ దాడి వీరభద్రరావు : ముఖ్యమంత్రిగారు మాకు ఏమీ సమాధానం చెప్పనరన్నమాట . యస్‌సి, యస్‌టి ల సంక్షేమం గురించి ఐఏయస్, ఐపియస్ అధికారులు అడిగితే ఆనాడు పట్టించుకోలేదు, ఈనాడు

పట్టించుకుంటున్నారు, సంతోషం, నోడల్ ఏజన్సీ పెట్టినందుకు అభినందిస్తున్నాను. అధ్యక్షా, యస్సి, యస్టి లకు గృహనిర్మాణ కార్యక్రమంపై ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పనీయండి. ఈరోజే వారికి యస్సి, యస్టి లు జ్ఞాపకం వచ్చారా? ఒక సంవత్సరంలో ఎన్నికలు వున్నాయనగా ఈవిధంగా చేస్తున్నారు వీళ్లు .

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

CHAIRMAN : 1) The adjournment Motion given notice of by : Sri Dadi Veerabhadra Rao garu and others regarding non-distribution of surplus land to the landless poor and alienation of lands worth crores of rupees in Banjara Hills, Hyderabad to private people is DISALLOWED...

2) Adjournment motion given notice of by Sri K. Dileep Kumar garu and others regarding the need to include Telangana valmiki boys in the list of scheduled tribes...is DISALLOWED..

3) Adjournment Motion given notice of by Sri Syed AltafHyder Razvi Garu regarding the attempts of the state Government to dispossess the wakf board of Manikonda wakf lands by moving court to declare the wakf notification illegal.....is DISALLOWED.

4) Adjournment Motion given notice of by Sri Cherupally Seetha Ramulu Garu regarding the need to solve the problems of physically handicapped persons...is DISALLOWED.

..

Now the House is adjourned for tea for 15 minutes.

(Then the House adjourned at 12.25 PM tea for 15 minutes )

టీ విరామానంతరం సభ తిరిగి మ. 12.49 గంటలకు సమావేశమైంది.
మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు: మాకు మైకు ఇవ్వండి. ముఖ్యమంత్రిగారిని రప్పించవలసిందిగా కోరుతున్నాము.

MR.CHAIRMAN: We will take up Short Discussion. నిన్న మీరే అన్నారు షార్ట్ డిస్కషన్ కావాలని.

శ్రీ దాడి వీరభద్రరావు: కాంగ్రెసు పార్టీ వారికేనా ముఖ్యమంత్రి? మిగతా వారికి ముఖ్యమంత్రి కాదా? నోడల్ ఏజన్సీ గురించి మాట్లాడాలి.

శ్రీ కె. రోశయ్య: ప్రధాన ప్రతిపక్షంగా నోడల్ ఏజన్సీ మీద మీరు తప్పకుండా మాట్లాడవలసింది అంతా మాట్లాడండి. మీరు తగిన సమయం తీసుకుని మాట్లాడవచ్చు. నోడల్ ఏజన్సీ మీద మేము ఇచ్చిన జిఒ గురించి హౌస్‌కు ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడం కోసం చెప్పిందే కాని దాని మీద చర్చకు అవకాశం లేదు. ఈ రోజు మనకు వ్యవసాయ ఉత్పత్తుల మీద చర్చ పెట్టుకున్నాము. అక్కడ కాలేదని ఇక్కడ లోకల్ బోర్డ్స్‌తో కొంచెంసేపు ఆలోచించాము. కాని కౌన్సిల్‌కు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా అక్కడ కాకపోతే కాకపోయింది.
మ 12.50

అయితే అక్కడ కాలేదు అని, ఇక్కడ లోకల్ బోర్డ్సా అని కొంచెంసేపు ఆలోచించాము. కాని కౌన్సిల్‌కి మనకు వున్నటువంటి ప్రాధాన్యత దృష్ట్యా మేము ఏమనుకున్నామంటే అక్కడ కాకపోతే కాకపోయింది, ఇన్-కంప్లీట్‌గా వున్నా కూడా ఇక్కడ కంప్లీట్ చేసుకొని let us establish. కౌన్సిల్ బిజినెస్ ఇట్లా వుంటుందని తెలియడం కోసం అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ మీద, యంయస్‌పి డిస్కషన్ పెట్టుకొని, దానికి రిప్లయ్ చెబుతారు. మనం we will be first for completion. అందువల్ల దయచేసి అందరమూ కోఆపరేట్ చేసి, లిమిటెడ్ టైం

వుంది కాబట్టి ఈ టైంను సద్వినియోగం చేసుకొని, మీ సలహాలు ఇవ్వండి. వారు రిప్లయ్ చెబుతారు. At the end, ఒక రిజల్యూషన్ కూడా మనకి యునానిమస్‌గా ఈ హౌస్ నుండి పంపిద్దాం.

MR. CHAIRMAN: Veerabhadra Rao Garu, on short discussion.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇవాళ ఎడ్జర్న్‌మెంట్ మోషన్ కూడా ఇచ్చాము. కొన్ని ల్యాండ్ స్కామ్స్ జరిగాయని పేపర్లో కూడా వచ్చింది. వాటి గురించి వివరణ ఇవ్వవలసిందిగా, చర్చ జరుపవలసిందిగా ఇచ్చాము గాని మేము పట్టుబట్టలేదు. క్వొశ్చన్ అవర్ అయిన తరువాత ఇస్తామని అన్నారు. కాని వాటి గురించి మేము పట్టుబట్టలేదు.

మిస్టర్ ఛైర్మన్ : మీరు 311 క్రింద, 71 క్రింద ...

( అంతరాయం )

శ్రీ దాడి వీరభద్రరావు : ఎందుకంటే మినిమం సపోర్టు ప్రైస్ గురించి చర్చ జరగాలనే ఉద్దేశ్యంతో దానికి కూడా మేము పట్టుబట్టకుండా చేశాము., కాని without any information సభ్యులకు మీరు తెలియపర్చకుండా, ముఖ్యమంత్రి గారు వచ్చారు ఈ రోజు. చాలా సంతోషం వారు రావడం, కాదని అనడం లేదు. తమరు అనుమతించారు. వారు మాట్లాడినప్పుడు మేమందరమూ కూడా అబ్జెక్ట్ చేయలేదు. వారు మాట్లాడారు. అది స్పెషల్ మెన్షన్ క్రింద ఒక సభ్యుడికి అవకాశం ఇచ్చారు. తరువాత ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. మాట్లాడిన దానిలో చాలా విషయాలు దొర్లించారు. అందులో యస్‌సి., యస్‌టి.,లకు సంబంధించినటువంటివి కొన్ని క్లారిఫికేషన్స్ ఇవ్వవలసిన అవసరం వుంది. ప్రధానంగా నోడల్ ఏజెన్సీ గురించి వారు మాట్లాడారు. మాట్లాడిన దానిలో యస్‌సి., యస్‌టి.,ల మీద జరుగుతున్న అన్యాయాల గురించి సవరించాలి. వారు సవరిస్తారేమోననే ఆశతో మేము మాట్లాడతాము. ఊరికే విమర్శించాలని మాట్లాడడం, వారి ప్రెజెన్స్‌లో మాట్లాడినట్లయితే ఆయన ఏవైనా రెమిడీస్ సూచిస్తారేమో, వారు ఏమైనా పరిష్కరిస్తారేమోననే ఆశతో మేము మాట్లాడతాము. కాని వారు దానికి అవకాశం ఇవ్వకుండా వారు వెళ్లిపోవడం జరిగింది. మేము డిమాండ్ చేస్తున్నాము, వారు సభకు రావలసిందిగా కోరుతున్నాము. నోడల్ ఏజెన్సీ గురించి వారు ఏదైతే చెప్పారో అందులో జరుగుతున్న విషయాల గురించి మేము మాట్లాడాలి. మాట్లాడనివ్వండి, వారిని చెప్పమనండి. ఐదు నిమిషాలు కేటాయించితే సరిపోతుంది, ఐదు నిమిషాలుకూడా కేటాయించకుండా వెళ్లిపోవడం అనేది లేదు.

MR. CHAIRMAN: That matter is coming before the House. You will get your chance. Certainly you will get time.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వీరభద్రరావు గారికి బహుశా గుర్తుండే వుంటుంది. ముఖ్యమంత్రి గారు, ఏ ముఖ్యమంత్రి ఒక్క రోజు సభ వున్న రోజులలో కూడా ఎన్ని గంటలు హాజరయ్యారు, ఎన్ని గంటలు ఎవరు హాజరయ్యారో ఒకసారి స్టాటిస్టిక్స్ తీసుకోండి. ఎన్ని గంటలు ఎవరు హాజరయ్యారో స్టాటిస్టిక్స్ తీసుకోండి. కనుక ముఖ్యమంత్రి గారు వారికి వున్న రైట్‌ను వుపయోగించి ఏ టైంలో అయినా గవర్నమెంట్ వైపు నుంచి ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వాలంటే ప్రొవిజన్ వుంది. With permission of the Chair, he can do it. వారు అది చేశారు. మీకు ఫర్‌దర్‌గా ఇంకా ఎలిసిట్ చేయవలసిన ఇన్‌ఫర్‌మేషన్ వుంటే రేపు వెల్‌ఫేర్ వుంది కదా, దాని

మీద మాట్లాడండి. లేదు, ముఖ్యమంత్రి గారు ఇక్కడ వున్నప్పుడే జవాబు చెప్పాలంటే take another opportunity. నేను ఏమంటానంటే ఇవాళ మనమందరమూ కూర్చొని చాలా సవ్యంగా బిఏసిలో మాట్లాడుకున్నాము, అది లిస్ట్ అవుట్ చేశాము. ఆ బిజినెస్‌కి స్టికాన్ అయ్యి వున్నాము. ముఖ్యమంత్రి గారే విని మీకు ఏదైనా డౌట్స్ వుంటే, జవాబు చెప్పవలసిన అవసరం వుంటే మరొక అకేషన్ తీసుకోండి. ఇప్పుడు ఆయనను రమ్మనమని అంటే అది బాగుండదు, మనకు హుందాగా వుండదు. కార్యక్రమాన్ని నడుపుకుందాము.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు గత సెషన్‌లో కూడా మాట్లాడారు. నేను మాట్లాడిన తరువాత మీ ప్రశ్నలకు సమాధానం చెబుతానని అన్నారు కూడా. రెండు గంటలు మాట్లాడిన తరువాత సమాధానం చెప్పకుండా వారు వెళ్లిపోయారు. వారు మాట్లాడిన తరువాత ఖచ్చితంగా సమాధానం ఇస్తారు, క్లారిఫికేషన్ ఇస్తారు అనే ఉద్దేశ్యంతో మేము కూడా వెయిట్ చేశాము. వారు ఎంతసేపు మాట్లాడినా మేమెవరమూ కూడా డిస్టర్బ్ చేయడానికి పూనుకోలేదు. తరువాత మాట్లాడతారని మేమంతా ఎక్స్‌పెక్ట్ చేశాము. ఎక్స్‌పెక్ట్ చేసిన దానికి వ్యతిరేకంగా సభ విడిచి వెళ్లిపోయారు. నాకు కూడా రెండు మాటలు మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు. ఇది కేవలం రాజకీయ వేదికగా మాట్లాడే పరిస్థితులు రాకూడదని పార్టీలు ముఖ్యమంత్రికి చెప్పాలి తప్ప...

( అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు Short duration discussion on MSP. దయచేసి సమయం చాలా విలువైనది. Please proceed with your discussion. Kindly initiate discussion. నిన్ననేమో అర్జెంట్‌గా డిస్కస్ చేయాలని అన్నారు.

( అంతరాయం )

శ్రీ దాడి వీరభద్రరావు: ముఖ్యమంత్రి గారు వున్నప్పుడు మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు. ముఖ్యమంత్రి గారు రావాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఇదే సాంప్రదాయమైన పరిస్థితి వస్తుంది. ఎప్పుడూ వారి ఉపన్యాసాలు మేము వినడమే మాకు సరిపోతుంది.

( అంతరాయం )

శ్రీ యన్. రఘువీరారెడ్డి : నా రిక్వెస్ట్ ఏమంటే గౌరవ సభ్యులు ఇక్కడ అర్థం చేసుకోవలసింది మీరు ఒక స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇచ్చారు. ఒక సభ్యుడికి మీరు పర్మిషన్ ఇచ్చిన తరువాత లేవనెత్తారు. ముఖ్యమంత్రి గారు సభలో వున్నారు కాబట్టి సభ్యులందరికీ ఆ ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చారు. That is not even a listed agenda. స్టేట్‌మెంట్ కూడా కాదు. ఒక ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చారు. స్టేట్‌మెంట్‌కి క్లారిఫికేషన్ అవకాశం లేదు రూల్ ప్రకారం.That was not even a statement. ఒక ఇన్‌ఫర్‌మేషన్‌ను ఎప్పుడైనా ముఖ్యమంత్రి గారు కానీ, మంత్రులు కానీ మీ పర్మిషన్‌తో సభకు ఒక ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వడం అనేటటువంటిది ఒక సాంప్రదాయంగా వుంది. అది మా బాధ్యత కూడా. హక్కు కూడా వుంది.

( అంతరాయం )

దాని మీదనే .........

( అంతరాయం )

Let me complete Sir.

( అంతరాయం )

దయచేసి కామ్రేడ్ విను. నా రిక్వెస్ట్ ఏమంటే దీని మీద సభ్యులకు ఏవైనా కూడా వారికి అనుమానాలు వున్నా, సజెషన్స్ ఇవ్వాలన్నా ఇంకా ఏడు రోజులు అసెంబ్లీ వుంది. మీకు ఏదైనా ఒక నోటీసు ఇవ్వచ్చు. కౌన్సిల్ ఏడు రోజులు నడుస్తుంది. మీరు ఏదైనా, ఏ ప్రొవిజన్ క్రింద అయినా అడ్మిట్ చేయవచ్చు. దాని మీద చర్చ జరపడానికి ప్రభుత్వం తయారుగా వుంది, అభ్యంతరము లేదు. మీ సూచనలు కూడా మేము తీసుకోడానికి తయారుగా వున్నాము. మీరు పట్టుదలకు పోవలసిన అవసరం లేదు. ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఇచ్చింది కేవలం ఇన్ఫర్మేషన్. దాని మీదనే చర్చ జరగాలి, క్లారిఫికేషన్ కావాలని కోరడం అనేది కరెక్ట్ కాదు సార్. అది సభా సాంప్రదాయాలకు విరుద్ధం సార్.

CHAIRMAN: Kindly initiate short discussion.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : ఎందుకంటే యంయస్పి.,ది. గౌరవ సభ్యుల దృష్టికి నేను ఇంకొకటి తీసుకురావాలి. ఆల్రెడీ నిన్న అసెంబ్లీలో డిస్కషన్ స్టార్ట్ అయింది. ఈ రోజు పెద్దలు రోశయ్య గారు ఏమన్నారంటే ఇక్కడ వీళ్లందరూ కూడా అంగీకరిస్తామని చెప్పారు. శివరామిరెడ్డి విప్ కూడా అందరితో మాట్లాడారు. ఒక సమయాన్ని పాటించి ఇది కంప్లీట్ కావాలి, రిప్లయ్ కూడా కంప్లీట్ కావాలి, కాకపోతే మరలా ఇబ్బంది. సోమవారం నాడు అసెంబ్లీలోనే రిప్లయ్ ఇవ్వవలసి వస్తుంది. అక్కడొక కాలు, ఇక్కడొక కాలు పెట్టలేం కాబట్టి నా రిక్వెస్ట్ ఏమంటే సమయం చాలా తక్కువగా వుంది. మీ ద్వారా మేము వాళ్లకు అప్పీల్ చేస్తున్నాము. యంయస్పి., చాలా ముఖ్యమైన అంశం. మిగిలిన అంశాలకు మీరు ఎప్పుడైనా అనుమతి ఇవ్వొచ్చు, దాని మీద చర్చ ప్రారంభించమని, నా రిప్లయ్ పూర్తయ్యే విధంగా మీరు అనుమతి ఇవ్వమని, ఆ విధంగా అయితేనే మీరు డిస్కషన్ చేపట్టమని కూడా మిమ్ములను అడుగుతున్నాను. ఎందుకంటే అసెంబ్లీ కంటే ముందు కౌన్సిల్లో ఒక తీర్మానం, ఏకగ్రీవంగా ఈ రోజు ధరలుపెంచాలి, యంయస్పి., పెంచాలని అన్ని పార్టీలు, అందరూ కూడా కోరుతున్నాము.

మ. 1.00

అటువంటి అవకాశం ఈ పెద్దల సభకు వచ్చింది. తీర్మానం కూడా రెడీ చేసుకున్నాము. With your permission అది మూవ్ చెయ్యడానికి నేను సిద్ధంగా ఉన్నాను. స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ప్రకారం .....

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: పట్టుదలకు పోవద్దు. సమయం వృధా కాకుండా ఉపయోగించుకుందాము. వీరభద్రరావు గారు షార్ట్ డిస్కషన్కు ఇనీషియేట్ చెయ్యండి.

శ్రీ దాడి వీరభద్రరావు: ఇవ్వాళ స్థానిక సంస్థల మీద చర్చ జరుగుతుందని అనుకున్నాము. పంచాయతీరాజ్ మినిస్టర్ గారు డిల్లీ వెళ్తున్నామని .............

MR.CHAIRMAN: You proceed with the subject. అగ్రికల్చర్ మినిస్టర్ గారు ఉన్నారు. నోట్స్ రాసుకుంటారు. అన్నీ చేస్తారు. సమయం చాలా విలువైనది.

శ్రీ దాడి వీరభద్రరావు: ముఖ్యమంత్రి గారున్నప్పుడు నాకు అయిదు నిమిషాలు మైక్ ఇచ్చుంటే బాగుండేది. మంత్రులకు మైక్ ఇస్తున్నారు, మంచిదే! మాకు కూడా ఇవ్వండి. ఒక సభ్యుడు స్పెషల్ మెన్షన్ రెయిజ్ చేశారు. రెయిజ్ చేసిన దాని మీద సమాధానం చెప్పారు. వారు ప్రిపేర్ అయి వచ్చారు. స్టేట్ మెంట్ ఇవ్వడం కోసం చీటీలు పట్టుకొని, చీటీలు చూసుకొని చెప్పారు. It is a prepared speech. దానికి కూడా మేము అభ్యంతరం పెట్టలేదు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: చాలా అన్‌ఛారిటబుల్ స్టేట్‌మెంట్.

మిస్టర్ ఛైర్మన్: ఈరోజు ఈ డిస్కషన్ కాకపోతే ఈ సబ్జెక్ట్ మళ్లీ రాదు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడిన దాని మీద క్లారిఫికేషన్స్‌కిఅవకాశం కావాలని వీరభద్రరావు గారు పదే పదే అడుగుతున్నారు. వీరభద్రరావు గారికి రూల్స్ థరోగా తెలుసు. ఆయన మంత్రిగా కూడా పనిచేశారు. గవర్నమెంట్ వైపు నుండి స్టేట్‌మెంట్ ఇవ్వాలనుకున్నప్పుడు with short notice ఇచ్చే అవకాశం ఉంది. కనుక చర్చ జరిగే అవకాశం లేదు. నేను పదే పదే మీకు అపీల్ చేస్తున్నాను. మరొక ఫార్మ్‌లో, ముఖ్యమంత్రి గారు ఉన్నప్పుడు మాట్లాడాలని అనుకున్నా మాకు అభ్యంతరం లేదు. లేదూ, ఇంకొక సబ్జెక్ట్‌పైన మాట్లాడతామంటే, అది నోట్ చేసుకొని ముఖ్యమంత్రి గారి చేత జవాబు చెప్పిస్తాము. అంతేకాని టైం వేస్ట్ చేసుకోవడం మంచిది కాదు. ఈ సభకు కూడా ఒక పద్ధతి లేకుండా నడిచిపోతుందనే అపవాదు వద్దని మనవిచేస్తున్నాను. హుందాగా సభను నడుపుకుందాము. ఈరోజు లోకల్ బోర్డ్స్ మీద చర్చిద్దామని అనుకున్నాము. రఘువీరా రెడ్డి గారు తయారై ఉన్నారు. లోకల్ బోర్డ్స్ అనగానే ఎక్కువగా పంచాయతీలు వస్తాయి. ఆయన లేరు. మున్సిపాలిటీలకు సంబంధించిన చర్చలు వస్తే ఆయన మాట్లాడగలుగుతాడు, ఇన్‌కంప్లేట్‌గా రిప్లై ఉంటుంది, మళ్లీ ఇంకొక రోజు పడుతుంది. అప్పుడు, ఆ రోజు ఫిక్స్ చేసిన బిజినెస్ మీద ప్రభావం చూపుతుంది. దయచేసి దీనిని పొడిగించకుండా, వారిని డిస్కషన్ స్టార్ట్ చెయ్యమనండి. మిగిలిన వారు కూడా మాట్లాడతారు. చివరకు రిప్లై అయిన తరువాత రిజల్యూషన్ పాస్ చేద్దాము. మన బాధలను అర్థం చేసుకొని పద్ధతిగా ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ వ్యవహరించిందనే ప్రజలు అనుకునే విధంగా చేద్దాము.

శ్రీ సిహెచ్. సీతారాములు: అధ్యక్షా, మేము నిన్న అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మళ్లీ అవకాశం వచ్చినప్పుడు మాట్లాడమని మీరు చెప్పారు.

మిస్టర్ ఛైర్మన్: రూల్ 71 క్రింద, రూల్ 311 క్రింద రమ్మని చెప్పాను. ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ గురించి ఈరోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. ఆ సబ్జెక్ట్ వెల్ఫేర్‌లో వస్తుంది. అయినప్పటికీ అవకాశం ఇస్తామని చెప్పాను.

శ్రీ సిహెచ్. సీతారాములు: నోడల్ ఏజెన్సీ మీద నిన్న ఇచ్చాము. చర్చించడానికి అవకాశం దొరుకుతుందని అనుకున్నాము. మా ఆవేదన ఏమిటంటే, పెద్దల సభ అని రోశయ్య గారు అంటున్నారు. నా అభ్యర్థన ఏమిటంటే, సభను గౌరవంగా నడపడానికి భాద్యత కలిగినటువంటి స్థానాలలో ఉన్నవారు భ్యాదత

తీసుకోవాలి. ప్రతిపక్షాలు అటూ ఇటూగా ఉంటే నిగ్రహంగా ఉండి ఈ సభను సజావుగా నడపాలి. ముఖ్యమంత్రి గారు మాట్లాడేటప్పుడు నోడల్ ఏజెన్సీ గురించి మాట్లాడారు. రైట్, చాలా మంచిది. అందులో అవకతవకలున్నాయని పత్రికలలో వచ్చింది. దాని మీద వివరణ కావాలని ..................

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారు ! దాని గురించి you come with a notice.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సాంఘిక సంక్షేమం గురించి ఒక ఉపాధ్యాయుడి వలే బ్రహ్మాండంగా చెప్పారు. ఇంక క్లారిఫికేషన్స్ అవసరం లేదు. బి.ఏ.సిలో ఏ విధంగా నిర్ణయం తీసుకున్నామో ఆ విధంగా కార్యక్రమాలు నడపండి.

ఛైర్మన్ : సీతా రాములు గారు ! అనవసరమైన విషయాన్ని ఇక్కడ తీసుకొచ్చి మాట్లాడారు అని అంటున్నారు. ఒక విషయ గుర్తుంచుకోండి. ఇంత పెద్ద విషయాన్ని లైట్‌గా తీసుకోవడం బాగా లేదు.

(అంతరాయం)

శ్రీ కె. దిలీప్‌కుమార్ : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు రావడం, అన్ని విషయాలు చెప్పడం చాలా సంతోషం. మీరు స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇచ్చారు. వారు వచ్చి చాలా క్లారిఫికేషన్స్ ఇచ్చారు. We are very happy. He has spoken about several other things apart from particular GO. మాకు కూడా వారున్నప్పుడు సందేహాలను వెలిబుచ్చడానికి అవకాశం ఇవ్వమని అడుగుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : రోశయ్య గారు, రఘువీరా రెడ్డి గారు ఆల్‌రెడి చెప్పారు. ఆ సమయం దొరుకుతుందని చెప్పారు. వీరభద్రరావు గారు you please initiate.

మ.1.10

శ్రీ కె.దిలీప్‌కుమార్ః అధ్యక్షా, నిరసన తెలపడానికి అవకాశమివ్వండి.

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్ల నుండి లేచి నిలబడ్డారు)

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ జి. తిప్పేస్వామి, శ్రీ బూదాటి రాధాకృష్ణయ్యఅ తమ సీట్ల నుంచి లేచి నిలబడ్డారు)

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా,

(తెలుగుదేశం సభ్యులు శ్రీ వై.వి.బాబూ రాజేంద్రప్రసాద్‌నుంచి అంతరాయం)

రాజేంద్ర ప్రసాద్‌గారూ, నేను మీకు నీతులు చెప్పడంలేదు. మీకు చెప్పేంత పరిజ్ఞానం నాకు లేదు. మీరు కొత్తగా సభకు వచ్చారు. నేను మాట్లాడుతున్న ప్రతి మాటా ఈ సభ మొత్తానికి సంబంధించింది. సభా గౌరవం కాపాడుకోవడం అందరికీ కావాలి. దయచేసి సహకరించండి. ప్రతిపక్ష నాయకునికి..................

(సభ్యులు శ్రీ వై.వి.బాబూ రాజేంద్రప్రసాద్ మరియు శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డినుంచి అంతరాయం)

మరలా ఎన్నికలు వచ్చిన తరువాత తప్పకుండా చూద్దాం. ఇప్పుడు ఆవేశం కొంచెం తగ్గించుకొని మాట్లాడుకుందాం. మీ అందరికీ కూడా అవకాశముంటుంది. ఈ విషయాన్ని నేను సభ మొత్తానికి మనవి చేస్తున్నాను. పరిమితంగా ఏ ఒక్క వర్గానికో కాదు. కనీస మద్ధత ధర కోసం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ చంద్రబాబు నాయుడుగారు, వారి పార్టీ ఇతర నాయకులు గత కొన్ని రోజులుగా విస్తృతంగా ప్రజల వద్దకు వెళ్లి, రైతులను కలిసి వ్యవసాయం ఎట్లా ఉందని చూసి, ఆ తరువాత తీవ్రమైన ఆందోళనతో సభలోకి ప్రవేశించి దానిమీద చర్చించాలని పట్టుబట్టారు. ఆ అంశాన్ని నిన్న సభ అజెండాలో చేర్చి చర్చకు చేపట్టారు. చంద్రబాబు నాయుడుగారే మొదటి వక్తగా చర్చను ప్రారంభించారు. వారు మాట్లాడిన తరువాత ఒక్కరు మాట్లాడారు. చర్చ అసంపూర్తిగా ఆగిపోయింది. నిన్న శాసనసభలో చర్చ అసంపూర్తిగా మిగిలిపోయినందున శాసనమండలిలో కూడా అలాగే నడవాలని కాకుండా మనమందరం అంగీకరించిన పద్ధతిలో సభ నడవాలి. ఈ సమస్య అందరికీ ఆమోదయోగ్యమైనది కావున వివాదాలకు తావు లేకుండా సకాలంలో చర్చ పూర్తి చేసుకొందాం.

దిలీప్‌కుమార్‌గారూ, వీరభద్రరావుగారూ, రాజేంద్రప్రసాద్‌గారూ, ఎవరైనా గానీ ముఖ్యమంత్రిగారిని నేరుగా ప్రశ్నించవలసిన సందర్భం వచ్చినపుడు, ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నప్పుడు తగు రీతిలో ఛైర్మన్‌గారి అనుమతితో మీరు ఏ ప్రశ్న అయినా వేయండి. మాకు అభ్యంతరం లేదు. కానీ ఎటువంటి నిబంధనలు లేకుండా మేం ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతామంటే అది న్యాయం కాదు. దయచేసి కోరుతున్నాను ఇప్పటికే ఈ చర్చతో అదీ, ఇదీ అనుకొంటూ దాదాపు అర గంట సమయం పూర్తయింది. వీరభద్రరావుగారూ, మీరు చర్చను ప్రారంభించండి. Let us not waste the time. Let us pass a unanimous resolution.

శ్రీ కె.దిలీప్ కుమార్ః అధ్యక్షా, వాల్మీకి కులస్తుల విషయంలో నేను సభ నుంచి వాకౌట్ చేస్తున్నాను.

(తెరాస సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, తమ అధ్యక్షతన నిన్న శాసన పరిషత్తు సభా వ్యవహారాల సమితి సమావేశంలో వరికి కనీస మద్ధతు ధర విషయంలో శాసనసభలో చర్చ కొనసాగుతుంటే శాసన పరిషత్తులో స్థానిక సంస్థల గురించి చర్చిద్దామని అందరి సమక్షంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే నిన్న భావించిన విధంగా శాసనసభలో చర్చ జరగలేదు కాబట్టి వ్యవసాయ శాఖామాత్యులు ఇక్కడికి రావడంతో కనీస మద్ధతు ధర గురించి చర్చిద్దామని అందరూ ఏకాభిప్రాయంతో ఉన్నారు. వరికి కనీస మద్ధతు ధర గురించి ప్రధానంగా రాష్ట్ర రైతాంగం అంతా ఎదురు చూస్తున్నది. దీని విషయమై అందరం చర్చించి ఏకగ్రీవంగా ఒక నిర్ణయం తీసుకొని తీర్మానం చేస్తే బాగుంటుంది అనుకొన్నాం. ఈ విషయాన్ని అందరూ ఒప్పుకున్నారు. దానిమీద చర్చ ప్రారంభించాలని అడగడం జరిగింది. ఇప్పటికే ముప్పై రెండు నిమిషాల సమయం వృథా అయింది. తమరి నిర్ణయం ప్రకారం నిన్న శాసన పరిషత్తు సభా వ్యవహారాల సమితిలో తీర్మానించిన విధంగా స్పెషల్ మెన్షన్ చేద్దామని నిర్ణయం తీసుకున్నారు. ఆ విధంగా ఒక పార్టీకి స్పెషల్ మెన్షన్ చేసే అవకాశమిచ్చారు. రేపు మరొక పార్టీకి అవకాశం ఇస్తారు. స్పెషల్ మెన్షన్ అయిన తరువాత దానికి సంబంధించిన మంత్రులు సమాధానం, సమాచారం పంపడం జరుగుతుంది. అయితే స్పెషల్ మెన్షన్ చేసిన తరుణంలో గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు కాబట్టి వారి దగ్గరున్న సమాచారాన్ని ఈ సభకు తెలియజేయడం జరిగింది. అంతేగాని, దీనిలో చర్చించడంగానీ, ప్రకటన రూపంలో చేయడం గానీ జరగలేదు. అందుబాటులో ఉన్న

సమాచారాన్ని సభకు తెలియజేశారు. దానిమీద చర్చించే నిబంధన మనకు లేదు. వారు ఆ విషయంలో ప్రొటెస్ట్ చేస్తామంటున్నారు, ఏ విషయంలో ప్రొటెస్ట్ చేస్తారో నాకు తెలియడంలేదు.

నోడల్ ఏజెన్సీని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత సంఘాల యొక్క ఆలోచనమేరకు ఆమోదయోగ్యంగా ముఖ్యమంత్రిగారు దళిత ఉద్ధరణ కోసం నిర్ణయం తీసుకొని, ప్రభుత్వ ఉత్తర్వు వెలువరిస్తే అందుకు నిరసన తెలుపుతారా? ఇదెంత అన్యాయం. నోడల్ ఏజెన్సీకి జీవో విడుదల చేస్తే దానిమీద నిరసన తెలియజేస్తామనడం సరైన పద్ధతి కాదు. సభా నిర్వహణలో అటువంటి రూల్స్ కూడా లేవు. కావున వరికి కనీస మద్ధతు ధర విషయంపై వెంటనే చర్చను ప్రారంభించమని చెప్పండి. ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ వీరభద్రరావుగారు మాట్లాడవలసిన అవసరం లేదనుకొంటే మరొక ప్రతిపక్ష నాయకునికి మాట్లాడే అవకాశమివ్వండని మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, నోడల్స్ ఏజెన్సీ విషయంలో మేం నిరసన తెలియజేస్తామనలేదు. మంత్రిగారు తప్పుగా అర్థం చేసుకున్నారు.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, I will only take two minutes. The issue which I am going to raise is of much significance and importance. It has come in all the newspapers that the Chief Secretary to Government has gone to the Hon'ble High Court saying that the land at Manikonda is a Government land.

MR. CHAIRMAN: You have mentioned about this yesterday. I have also disallowed you motion. But you can and meet me in my Chambers today. I will look into that. You can come in another form according to rules.

SRI SYED ALTAF HYDER RAZVI : Sir, if that is the case, I am walking out in protest of what the Government had did.

( SRI SYED ALTAF HYDER RAZVI, a Member of MIM Party then Walked Out in Protest)

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, సభలో పాటించవలసిన కొన్ని సాంప్రదాయాల గురించి సీనియర్ మంత్రివర్యులు శ్రీ రోశయ్యగారికి చెప్పాల్సినవారం కాదు. నేను కూడా శాసనసభ్యునిగా సభకు పలు దఫాలు ఎన్నికైనాను. ముఖ్యమంత్రిగారు మాట్లాడే సమయంలో......................

MR. CHAIRMAN: You should not talk like that again. మరలా అదే చర్చించాలంటే then I must ask the government to make a decision on this. We are going to the subject.
మ.1.20

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మరొక సారి మీ ద్వారా గౌరవ సభ్యులకు అప్పీల్ చేస్తున్నాను. ఇది చాలా ముఖ్యమైన అంశము. ఎటువంటి చర్చ జరుగుతున్నది, ఎటువంటి నిర్ణయం తీసుకుంటున్నారు, మా పట్ల ఏకాభిప్రాయం అన్ని రాజకీయ పార్టీలకు ఉందా లేదా అని ఈ రోజు కోటీ ఇరవై లక్షల రైతు కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. అందు కోసం ఏకాభిప్రాయంతో సభ్యులంతా ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. ఈ రోజు అసెంబ్లీ వాయిదా పడటం ద్వారా కనీస మద్దతు ధర పై చర్చించేందుకు కౌన్సిలుకు అవకాశం వచ్చింది. దయ చేసి వెంటనే కనీస మద్దతు ధర గురించి మాట్లాడమని నేను అప్పీలు చేస్తున్నాను,

అభ్యర్థిస్తున్నాను. ఒక వేళ తెలుగు దేశం పార్టీ సభ్యులు తయారుగా లేకపోతే మిగిలిన పార్టీల కన్నా అవకాశం ఇవ్వండి, వారు మాట్లాడతారు.

శ్రీ వై.వి.బాబూ రాజేంద్రప్రసాద్ : ఎం.ఎల్.సి. రూల్స్ కి వ్యతిరేకంగా చేస్తున్నారు. సభను అగౌరవపరుస్తున్నారు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : వ్యతిరేకం కాదు, అందరు సభ్యులు ఏకాభిప్రాయంతో, ఏకగ్రీవంగా ఉందామని చెబుతున్నాను. ప్రతిపక్ష నాయకుల్ని మీ ద్వారా నేను అభ్యర్థిస్తున్నాను. దయ చేసి సహకరించండి.

MR.CHAIRMAN : Mr.Paladugu Venkata Rao, please initiate the discussion.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

Everybody is requesting to initiate the discussion as per the schedule. మీరు పట్టుదలకు పోయి సభకు అంతరాయం కల్గిస్తున్నారు. 20 నిముషాలు మీరు మాట్లాడారు.

శ్రీ వై.వి.బాబూ రాజేంద్రప్రసాద్ : ఏమి మాట్లాడాము సార్?

(అంతరాయం)

సభకు చాలా సంప్రదాయాలు ఉన్నాయి, ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు క్లారిఫికేషన్సు ఇవ్వవలసిన అవసరం ఉంది. గతంలో ఇచ్చిన సంప్రదాయాలు ఉన్నాయి.

MR.CHAIRMAN : That is over, Mr.Paladugu Venkata Rao, please initiate the discussion.

(శ్రీ వై.వి.బాబూ రాజేంద్రప్రసాద్‌చే సభకు అంతరాయం)

మీరు 20 నిముషాలు ఈ పాయింటు మీదనే వాదిస్తున్నారు. కనీస మద్దతు ధర అంశం మీద మాట్లాడమని చెబుతున్నాను. మీరు ఏదో మాట్లాడుతున్నారు కానీ ఆ విషయానికి మాత్రం రావడం లేదు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఒక్క మాట, తెలుగుదేశం పార్టీ సభ్యులు ఈ అంశం మీద మాట్లాడడానికి తయారుగా లేరు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ సభ్యులకు వారి పార్టీ నుండి కనీస మద్దతు ధర మీద చర్చ జరపనీయవద్దని మెసేజ్ వచ్చింది అందుకనే చర్చ జరపనీయకుండా వారు అడ్డుకొంటున్నారు. పాలడుగు వెంకట్రావు గారికి మీరు చర్చించడానికి అవకాశం ఇస్తుంటే, తెలుగుదేశం పార్టీ సభ్యులు అడ్డుకొంటున్నారు. వీరికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు. సభ బయట కూడా రచ్చ చేస్తున్నారు, వీధి నాటకాలు ఆడుతున్నారు, ఇక్కడేమో చర్చ జరపనీయకుండా అడ్డుకొంటున్నారు. దీన్ని బట్టి స్పష్టంగా అర్థమవుతున్నదేమంటే తెలుగుదేశం పార్టీ సభ్యులు ఈ చర్చకు తయారుగా లేరు. చర్చ జరిగితే తెలుగుదేశం పార్టీ డొల్లతనం బయట పడుతుందనే భయంతో

వారు చర్చ జరగనీయడం లేదు.  కౌన్సిలు మనోభావాలకనుగుణంగా వారు చర్చలో పాల్గొనడం లేదు. బయట నుంచి వారికి వచ్చిన చిట్టీ ననుసరించి వారు చర్చ జరపనీయకుండా సభను అడ్డుకోవటం దురదృష్టకరం. అధ్యక్షా, దయచేసి మీరు ఒక రూలింగు ఇవ్వండి, సభను నడపమని నేను మిమ్మల్ని కోరుతున్నాను.

(శ్రీ వై.వి.బాబూ రాజేంద్రప్రసాద్ చే సభకు అంతరాయం)
(ఈ దశలో శ్రీ పొగాకు యాదగిరి ట్రెజరీ బెంచెసు వైపు వెళ్లడం జరిగింది)

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి :   నిన్న  ఛైర్మన్ ను దూషించారు, ఇప్పుడేమో నేరుగా మాదగ్గరకు వస్తున్నారు, జాగ్రత్త.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ హెచ్.ఎ.రెహమాన్, శ్రీ వై.వి.బాబూ రాజేంద్రప్రసాద్ మొదలైన సభ్యులు కూడా అక్కడకి చేరుకోవడం జరిగింది)

(శ్రీ వై.వి.రాజేంద్రప్రసాదు, శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి మధ్య వాగ్వాదం)

(శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి శ్రీ వై.వి.రాజేంద్రప్రసాదు ను దూషిస్తూ ముందుకు రావడం జరిగింది)

MR.CHAIRMAN  :  The main opposition is obstructing the proceedings and they are not cooperating.  The House is adjourned to meet  at 10.00 AM on Monday, the 12th November, 2007.

(Then the House adjourned at 1.26 PM to meet at 10 AM on Monday, the 12th November, 2007)